కరీంనగర్ వార్త
శనివారం 15, అక్టోబర్ 2022 16 పేజీలు

## ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందించాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ



2లో...

# కరీంనగర్ కార్పొరేటర్ల రూటే సెపరేటు



**కరీంనగర్ ప్రతినిధి, ప్రభాతవార్త :**
కరీంనగర్ నగర పాలక సంస్థ కార్పొరేటర్ల ఆగడాలు రోజురోజుకూ శృతి మించుతున్నాయి. కొత్తగా ఎవరైనా నగరపాలక సంస్థ పరిధిలో ఇళ్లు నిర్మించాలనుకునే వారిని కాసుల కోసం రాబంధుల్లా పీక్కుతుంటున్నారు. నిర్మాణాల కోసం మున్సిపల్ పర్మిషన్ ఒక్కటే ఉంటే సరిపోదు.. కార్పొరేటర్ల చేతులు సైతం తడిపితేనే ఇంటి నిర్మాణానికి ముగ్గు పోయాలి.. వారు చెప్పిందే శాసనం.. చేసేదే కరెక్ట్.. అన్నట్టుగా గత కొంతకాలంగా కార్పొరేటర్లు బహిరంగంగానే బరితెగిస్తున్న సంఘటనలు వెలుగు చూస్తున్నాయి. సామాన్య, మధ్య తరగతి కుటుంబాలు సొంతింటి నిర్మాణం నగరంలో కలగానే మిగిలిపోతోంది. నగర పాలక సంస్థ నుంచి పర్మిషన్లు తీసుకున్నప్పటికీ కార్పొరేటర్లకు ముడుపులు ముడితేనే నిర్మాణ పనులు చేపట్టే పరిస్థితులు దాపురించాయి. కాదు కూడదని ఎవరైనా నిర్మిస్తే వారిని ఇబ్బందుల పాలు చేస్తూ చివరికి నిర్మాణంలో ఉన్న ఇండ్లను సైతం కూల్చివేసేందుకు వెనకాడటం లేదు. నగర పాలక సంస్థ 21వ డివిజన్ సీతారాంపూర్‌లో బుధవారం అర్ధరాత్రి జరిగిన సంఘటన జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశం అయ్యింది.

ఇంటి నిర్మాణం కోసం పర్మిషన్ ఒక్కటే సరిపోదు..

మున్సిపల్ పర్మిషన్ ఉన్నా ముడుపులు ముట్టాల్సిందే..

లంచాలు ఇవ్వలేక సామాన్యుల తిప్పలు

శృతి మించిన కార్పొరేటర్ల ఆగడాలు

2 లో..

## సిసిటిఎన్ఎస్ నూతన వర్షన్ 2.0 ప్రారంభం

నూతన వర్షన్‌తో ఉపయోగం

క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ చేయడానికి సిసిటిఎన్ఎస్

ప్రారంభించిన రాష్ట్ర డిజిపి మహేందర్ రెడ్డి



2వ పేజీలో...

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :**
మారుతున్న టెక్నాలజికి అనుగుణంగా అధికారులు సిబ్బంది విధులు నిర్వహించాలని రాష్ట్ర డిజిపి మహేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం హైదరాబాద్‌లోని డిజిపి ఆఫీస్ నుండి పోలీస్ శాఖ నూతనంగా రూపొందించిన సిసిటిఎన్ఎస్ నూతన వర్షన్ 2.0 లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా డిజిపి మాట్లాడుతూ సిసిటిఎన్ఎస్ నూతనంగా ప్రారంభం చేసిన 2.0 అత్యాధునిక టెక్నాలజితో తయారుచేయడం జరిగిందని, సిసిటిఎన్ఎస్ నూతన వర్షన్ 2.0తో అధికారులు సిబ్బంది పనిభారం లేకుండా ఉత్సాహంగా విధులు నిర్వహించుకోవచ్చని తెలిపారు. సిసిటిఎన్ఎస్ 1.0తో పోలిస్తే సిసిటిఎన్ఎస్ నూతన వర్షన్ 2.0 మొబైల్ వర్షన్ అనేది వాడటం మనదే చాలా ఈజిగా ఉంటుందని దీనిని స్టేషన్‌లో ఉన్న ప్రతి ఒక్కరు నేర్చుకోవాలని సూచించారు.

## దేవంపల్లి గురుకుల ప్రిన్సిపాల్ పై జడ్జి ఆగ్రహం

- పిల్లల సమస్యలపట్ల ఇంత నిర్లక్ష్యమా..చర్యలు తప్పవు
- సీనియర్ సివిల్ జడ్జి బి.సుజయ్



**మానకొండూర్, ప్రభాతవార్త:**
మానకొండూర్ దేవంపల్లి గురుకుల పాఠశాలలోని విద్యార్థుల సమస్యలు బాధ్యతగల ప్రిన్సిపాల్‌గా మీకు తెలియకపోతే ఎలా....? మీరేం చేస్తున్నట్లు అని గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌రెడ్డిని పద్ధతి మార్చుకోవాలని సీనియర్ సివిల్ జడ్జి బి.సుజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

16 లో..

## గ్రూప్ I ప్రిలిమినరీ పరీక్షకు అభ్యర్థులు సహకరించాలి

ఉదయం 8.30 గంటల నుంచే పరీక్ష కేంద్రాలకు అనుమతి

10.15 గంటలకు గేట్లు మూసివేత... 10.30 గంటలకు పరీక్ష ప్రారంభం

రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి



2 లో..

**సిరిసిల్ల బ్యూరో, అక్టోబర్ 14, ప్రభాతవార్త:**
జిల్లాలో గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్ష సజావుగా నిర్వహించేందుకు అభ్యర్థులు సహకరించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి కోరారు. శుక్రవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 16న ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు జరిగే గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్ష కోసం హాల్ టిక్కెట్లు వెబ్‌సైట్ ద్వారా డౌన్ లోడ్ చేసుకోవాలన్నారు. అభ్యర్థులు హాల్ టిక్కెట్ ఉంటేనే పరీక్షా కేంద్రంలోకి అనుమతిస్తారని, హాల్ టిక్కెట్‌తో పాటు ఏ4 షీట్‌పైన ప్రింట్ తీసుకోవాలన్నారు. కలర్ ప్రింట్ అయితే మంచిదని, హాల్ టిక్కెట్ మీద ఫోటో, సంతకం స్పష్టంగా కనిపించేలా ఉండాలన్నారు. ఒకవేళ హాల్ టిక్కెట్‌పై ఫోటో, సంతకం స్పష్టంగా కనిపించకపోతే అభ్యర్థులు మూడు పాస్ పోర్టు ఫోటోలు వెంట తెచ్చుకోవాలని ఆ ఫోటోలను గెజిటెడ్ ఆఫీసర్‌తో అటెస్ట్ చేయించాల్సి ఉంటుందని కలెక్టర్ తెలిపారు.

# కరీంనగర్ కార్పొరేటర్ల రూటే సెపరేటు

మొదటి పేజీ తరువాయి...

ఇంటి నిర్మాణ పర్మిషన్ ఉన్నప్పటికీ స్థానిక కార్పొరేటర్‌కు ముడుపులు ఇవ్వలేదనే అక్కసులో ఏకంగా అర్ధరాత్రి జేసీబీలతో వెళ్లి నిర్మాణంలో ఉన్న మూడు ఇళ్లను నిర్ధాక్ష్యణంగా కూల్చివేశారు. గతంలో సీతారాంపూర్ గ్రామ పంచాయితీగా ఉన్నప్పుడు ఇదే కార్పొరేటర్ సర్పంచ్‌గా ఉన్నాడు. ఆ సమయంలో బాధితుడు ఇంటి నిర్మాణ పర్మిషన్ కోసం వెళ్తే పది లక్షలు డిమాండ్ చేయడంతో చేసేదేమీ లేక బాధితుడు ఇంటి నిర్మాణం చేపట్టలేదు. ప్రస్తుతం నగరపాలక సంస్థలో సీతారాంపూర్ విలీనం కావడంతో మున్సిపల్ పర్మిషన్ తీసుకొని ఇంటి నిర్మాణాన్ని కొట్టె సంతోష్ చేపట్టారు. గతంలో ఇదే కార్పొరేటర్ ఓ భూమిని కబ్జా చేశారంటూ సాక్షాత్తూ కలెక్టరేట్ ముందు బాధితులు ఫ్లెక్సీలతో నిరసన వ్యక్తం చేశారు. ఇంకో డివిజన్‌లో మరో కార్పొరేటర్ లక్షలాది రూపాయలు వెచ్చించి ప్రజాధనంతో నిర్మిస్తున్న రోడ్లను ధ్వంసం చేసిన సంఘటనలు ఉన్నాయి. నగరంలోని పలు డివిజన్ల కార్పొరేటర్లు ఇండ్ల నిర్మాణాలు చేపట్టే వారిని ఇబ్బందులకు గురి చేస్తూ వేధింపులకు పాల్పడుతున్నారు. ఓట్లేసి గెలిపించుకున్న ప్రజలకు అండగా నిలవాల్సిన నాయకులే ఇబ్బందులకు గురి చేస్తే తమ గోడు ఎవరితో చెప్పుకోవాలని ప్రజలు వాపోతున్నారు.





**లంచాలు ఇవ్వలేక ప్రజల తిప్పలు :** కరీంనగర్ నగర పాలక సంస్థ పరిధిలోని దాదాపు అన్ని డివిజన్లలోని కార్పొరేటర్లు ఇంటి నిర్మాణం చేపట్టాలనుకునే సామాన్య ప్రజలను డబ్బులు డిమాండ్ చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ప్రజల గోడు ఎవరితో చెప్పులో అర్థం కాక పర్మిషన్ ఉన్నప్పటికీ ఇండ్ల నిర్మాణాలను సైతం మధ్యలోనే నిలిపివేస్తున్నారు. ముగ్గు పోయాలంటే వారు అడిగినంత ఇవ్వాల్సిందే. లేదంటే అనుచరులు రంగంలోకి దిగి నిర్మాణాల వద్ద నానా భీభత్సం సృష్టిస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. రాజకీయనాయకుల అండదండలతోనే వీరంతా రెచ్చిపోతున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఓట్లు వేసి గెలిపించిన ప్రజలనే కాసుల కోసం రాబంధుల్లా పీక్కుతింటున్నారు. ఇప్పటికైనా ఈ విషయంపై దృష్టి సారించి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.



**పర్మిషన్ ఉన్నా.. ఇళ్లు కూల్చేశారు.. : కొట్టె సంతోష్**

నగరంలోని 21వ డివిజన్ సీతారాంపూర్‌లో 68 సర్వే నెంబర్‌లో నేను ఇంటి నిర్మాణం కోసం యేడాది 2021 మార్చి 4వ తేదీన కరీంనగర్ నగరపాలక సంస్థ నుండి పర్మిషన్ తీసుకొని నిర్మాణ పనులు ప్రారంభించాను. నాటి నుండి నేటి వరకు స్థానిక కార్పొరేటర్ జంగిలి సాగర్‌తో పాటు అతని అనుచరులు నిర్మాణ పనులకు అడ్డం వస్తూ పది లక్షల రూపాయలను డిమాండ్ చేశారు. వారికి డబ్బులు ఇవ్వడానికి నేను నిరాకరించడంతో ఇంటి నిర్మాణానికి అడ్డంకులు సృష్టిస్తూ నన్ను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఈ విషయంలో పలుమార్లు పోలీస్‌స్టేషన్‌లో సైతం ఫిర్యాదు చేశాను. అయినప్పటికీ వారి వేధింపులు ఇంకా ఎక్కువయ్యాయి. చివరికి బుధవారం అర్ధరాత్రి కార్పొరేటర్‌తో పాటు అతని అనుచరులు జెసిబి సాయంతో నిర్మాణంలో ఉన్న మూడు ఇళ్లను కూల్చివేశారు. సుమారు 50 లక్షల నష్టం కలిగింది. ఈ విషయంపై కొత్తపల్లి పోలీస్‌స్టేషన్‌లో గురువారం కార్పొరేటర్ జంగిలి సాగర్‌తో పాటు అతడి అనుచరులు జంగిలి వివేక్, జంగిలి అఖిల్, సిద్ధం శివ, కోల యాదయ్యలపై ఫిర్యాదు చేశాను. నిర్మాణాన్ని అక్రమంగా కూల్చివేసిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకొని నాకు తగిన న్యాయం చేయాలి. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రత్యేక చొరవచూపాలి.

# సిసిటిఎన్ఎస్ నూతన వర్షన్ 2.0 ప్రారంభం






మొదటి పేజీ తరువాయి...

సిసిటిఎన్ఎస్ నూతన వర్షన్ 2.0 మొబైల్ వర్షన్‌ను పైలెట్ ప్రాజెక్టుగా రాష్ట్ర వ్యాప్తంగా ఎంపిక చేసిన 180 పోలీస్ స్టేషన్‌లో అమలు చేయడం జరిగిందని పనితీరును, వారి నుండి ఫీడ్ బ్యాక్ తీసుకొని మరింత ఎఫెక్టివ్‌గా తయారు చేయడం జరిగిందని అన్నారు. ఇది మొబైల్ బేస్డ్ టెక్నాలజీ కాబట్టి అందరూ సులువుగా నేర్చుకోవచ్చని,ఇందులో కేసుకు సంబందించిన పూర్తి వివరాలను సూపీరియల్ ఆఫీసర్స్ మానిటర్ చేసేందుకు వీలుగా టెక్నాలజీతో తయారుచేయడం జరిగిందని ప్రతి ఇన్వెస్టిగేషన్ అధికారి ఈ యొక్క అప్లికేషన్ తప్పకుండా నేర్చుకోవాలని సూచించారు.ఈ కొత్త వర్షన్‌లో 8 డైనమిక్ యాక్షన్ ప్లాన్ బేసింగ్‌గా రూపొందించబడింది.ప్రస్తుతం పోలీసు శాఖలో సాంకేతిక వ్యవస్థ కీలక భాగంగా ఉందని,ఎప్పటికప్పుడు వివరాలు ఆన్లైన్‌లో సరైన విధంగా నమోదు చేస్తూ మరింత పటిష్టమైన వ్యవస్థ రూపొందించడంలో ప్రతి ఒక్కరు కృషి చేయాలి, వృత్తి నైపుణ్యంలో రోజువారి పురోగతి సాధించాలని అన్నారు. ఈ అప్లికేషన్ రూపకల్పనలో ప్రముఖ పాత్ర వహించిన అధికారులను, సిబ్బందిని డిజిపి ప్రత్యేకంగా అభినందించారు.అనంతరం సిసిటిఎన్ఎస్ నూతన వర్షన్ 2.0 పనితీరుకు సంబంధించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అందరికి వివరించారు. ఈ యొక్క వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా ఎస్పీ సింధూశర్మ, డిసిఆర్బీ డీఎస్పీ రమానుజన్, ఎస్బీ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, డిసిఆర్బి, ఐటీ కోర్ ఇన్స్పెక్టర్‌లు, మల్లయ్య, సరిలాల్, కృష్ణకుమార్, ఇటీకోర్, డిసిఆర్బీ సిబ్బంది పాల్గొన్నారు.

# పబ్లిక్ సర్వీస్ కమిషన్ మార్గదర్శకాలు పాటించాలి

**మహబూబాబాద్, అక్టోబర్ 14, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమీషన్ మార్గదర్శకాలు, నియమ నిబంధలను సమగ్ర అవగాహన చేసుకొని గ్రూపు 1 పరీక్షలు సజావుగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కె. శశాంక అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో గ్రూప్ 1 పరీక్షల నిర్వహణకు సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ టిఎస్పీఎస్సీ మార్గదర్శకాలకు సంబంధించిన చెక్‌లిస్టును పూర్తిగా అవగాహన చేసుకుని పరీక్షలు నిర్వహించాలన్నారు. అభ్యర్థులు ఉదయం 8:30 నుండి 10:15 లోపు పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని, ఆర్టీసీ సేవలను జిల్లాలోని వివిధ గ్రామాల నుండి రూట్ మ్యాప్‌ల వారిగా అధిక సంఖ్యలో బస్సులను నడపాలని డిపో మేనేజర్‌ను ఆదేశించారు. ప్రశ్నాపత్రాలు పరీక్షా కేంద్రాలకు తరలించే సమయంలో బందోబస్తు నిర్వహించాలని, పరీక్షా కేంద్రాల వద్ద మహిళా పోలీసులు తప్పనిసరిగా ఉండాలని, పరిసర ప్రాంతాలలో 144 సెక్షన్‌ను అమలు చేయాలని ట్రాఫిక్ సమస్య ఉండకుండా చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్



ఎం.డేవిడ్, అధికారులు విల్సన్, కొమురయ్య, రమేష్, అబ్దుల్ హై, రమేష్ రాథోడ్, జనార్ధన్ రెడ్డి, ప్రసన్న రాణి, నాగభవాని, పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందించాలి

మొదటి పేజీ తరువాయి...

- జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలల్లో కృత్యాధార బోధనకు పెద్దపీట వేసి గుణాత్మక విద్యను అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ అన్నారు. జిల్లా లకెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో సంచార విజ్ఞాన గణిత ప్రయోగ శాల వాహనంను జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి డి.మాధవి, జిల్లా సైన్స్ అధికారి బి.రవినందన్ రావు విషయ నిపుణులు పి.సురేందర్, ఎం.నరేష్, జి.అంజన్ కుమార్, కె.అనిల్ కుమార్, టి.శంకర్, కెమహిపాల్ రెడ్డి, డి.శంకరయ్య, పి.శ్రీధర్ తదితరులున్నారు. అనంతరం పెద్దపల్లి జడ్పిహెచ్ఎస్, ప్రభుత్వ ఉన్నత పాఠవాల పెద్దపల్లిలో రిసోర్స్ పర్సన్స్ పలు ప్రయోగాలను నిర్వహించి విద్యార్థుల సందేహాలను, అనుమానాలను నివృత్తి చేశారు.

## గ్రూప్ I ప్రిలిమినరీ పరీక్షకు
# అభ్యర్థులు సహకరించాలి

మొదటి పేజీ తరువాయి...



వీటితో పాటు అండర్ టేకింగ్‌ను సైతం ఇన్విజిలేటర్‌కు అందించాల్సి ఉంటుందని పెర్కొన్నారు. పరీక్ష ఉదయం 10.30 నిమిషాలకు ప్రారంభం అవుతుందని అభ్యర్థులు రెండు గంటల ముందునుంచే అంటే 8.30 గంటల నుంచే పరీక్ష కేంద్రాలకు అనుమతిస్తారని, గేట్ మూసేస్తే పరీక్ష ముగిసే వరకు తెరవని కలెక్టర్ అనురాగ్ జయంతి వివరించారు. క్యాలకులేటర్స్, మాథ్స్ టేబుల్స్, లాగ్‌బుక్స్, పేపర్స్, సెల్‌పోన్స్, ట్యాబ్లెట్స్, పెన్‌డ్రైవ్, బ్లూటూత్ పరికరాలు, వాచ్, లాగ్ టేబుల్స్, వాలెట్, హ్యాండ్ బ్యాగ్స్, రైటింగ్ ప్యాడ్స్ లాంటివి పరీక్ష కేంద్రంలోకి అనుమతించడం జరగదని కలెక్టర్ స్పష్టం చేశారు. బూట్లు వేసుకుని పరీక్షకు రావద్దని, కేవలం చెప్పుతో రావాలన్నారు. పరీక్ష కేంద్రం వద్ద వస్తువులను దాచడానికి ఎలాంటి ఏర్పాట్లు లేవని, పరీక్ష కేంద్రం వద్ద అభ్యర్థులు థంబ్ ప్రింట్ తీసుకుంటారని ఈ నేపథ్యంలో అభ్యర్థులు మెహందీ, ఇంక్, టాట్‌లు వేసుకోవద్దన్నారు. హాజరైన అభ్యర్థి హాల్ టికెట్‌పై ఉన్న పోటోతో వెంట తెచ్చిన ఐడెంటిటీ కార్డుపై ఉన్న పోటోను తనిఖీ చేస్తారని తప్పుగా తేలితే చర్యలు తీసుకుంటారని కలెక్టర్ హెచ్చరించారు. ఓఎంర్ షీట్‌పై హాల్ టికెట్ నంబర్, టెస్ట్ బుక్ లెట్ నంబర్, వెన్యూ కోడ్‌ను నమోదు చేయడానికి అభ్యర్థి బ్లూ, బ్లాక్ బాల్ పాయింట్ పెన్‌ను మాత్రమే వాడాల్సి ఉంటుందని ఇంక్‌పెన్‌ను వాడినా, సూచించినా ప్రదేశాల్లో కాకుండ ఇతర చోట పెన్‌తో ఏమైనా రాసినా ఓఎంఆర్ షీట్‌ను ఇన్వాలిడ్‌గా పరిగణిస్తారని తెలిపారు. ఓఎంర్ షీట్ లేదా టెస్ట్ బుక్ లెట్‌లో ఏమైనా తేడా అనిపిస్తే మార్చుమని ఇన్విజిలేటర్‌ను కోరవచ్చన్నారు. ఓఎంఆర్ షీట్‌పైన ఆన్సర్ చేయడానికి బ్లూ లేదా బ్లాక్ పాయింట్ పెన్‌ను మాత్రవమే వాడాల్సి ఉంటుందన్నారు. పెన్సిల్, ఇంక్‌పెన్, జెల్‌పెన్‌ను వాడితే ఆన్సర్ షీట్‌ను ఇన్వాలిడ్‌గా పరిగణిస్తారని తెలిపారు. వైట్నర్స్, చాక్ పౌడర్, బ్లేడ్, ఎరేజర్‌ను ఓఎంర్ షీట్‌పై వినియోగించిన ఓఎంఆర్ షీట్‌ను ఇన్వాలిడ్‌గా పరిగణిస్తారని తెలిపారు. పరీక్ష కేంద్రాలలో ఇతరులతో మాట్లాడడం, వస్తువులను పక్కవారి నుంచి అడగడం, స్లోగన్స్ చేయడం, ఇతరులకు ఇబ్బందులు కలిగిస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పరీక్ష సమయం ముగిసే వరకు అభ్యర్థులు భయటకు వేళ్లేందుకు అనమతించడం జరగదని కలెక్టర్ వివరించారు. అభ్యర్థులు నిర్ణీత సమయం కంటే ముందే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని కలెక్టర్ అనురాగ్ జయంతి కోరారు.

# పరీక్ష కేంద్రాలలో అన్ని ఏర్పాట్లు పూర్తి

## జగిత్యాల జిల్లా కలెక్టర్ జి.రవి

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష నిర్వహణకు సంబందించి జిల్లాలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జగిత్యాల జిల్లా కలెక్టర్ జి.రవి తెలిపారు.ఈ మేరకు శుక్రవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ ఒక ప్రకటన విడుదల చేశారు.మొత్తం 503 ఖాళీల భర్తీకి నిర్వహిస్తున్న ఈ పరీక్షకు రాష్ట్ర వ్యాప్తంగా 1,019 కేంద్రాల్లో 3.8 లక్షల మంది అభ్యర్థులు ప్రిలిమ్స్ పరీక్షలకు హాజరవుతున్నారని అన్నారు. తొలి సారిగా గ్రూప్-1 నిర్వహణలో పరీక్షా కేంద్రాల్లో సిసి కెమరాలను ఏర్పాట్లు చేస్తున్నామని తెలి పారు.ఈ సిసి కెమరాలను పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రదాన కార్యాలయనికి ఇంకా పోలీస్ కమాండ్ కంట్రోల్‌కు సైతం అను సందానం చేయనున్నట్లు తెలిపారు. బయోమెట్రిక్ విధానాన్ని సైతం తొలిసారిగా టిఎస్పిఎస్సీ తీసుకువచ్చిందని తెలిపారు.16న ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట దాకా జరిగే ప్రిలిమినరి టెస్ట్ కోసం హాల్ టికెట్లు సంబందిత వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు.



**గ్రూప్ పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు జిల్లా కలెక్టర్ సూచనలు ఇవే....**

అభ్యర్థులు హాల్‌టికెట్ ఉంటేనే పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించ బడుతారు. ఇంకా హాల్‌టికెట్‌తో పాటు పాస్‌పోర్ట్, పాన్‌కార్డ్, ఓటర్‌కార్డు, ఆధార్ కార్డ్, ప్రభుత్వ ఎంప్లాయ్ ఐడీ, డ్రైవింగ్ లైసెన్స్‌లో ఏదో ఒకటి గుర్తింపు కార్డుగా వెంట తీసుకురావాలసి ఉంటుంది. హాల్‌టికెట్ మీద ఫోటో,సిగ్నేచర్ స్పష్టంగా కనిపించేలా ఉండాలి.,ఇందుకోసం హాల్‌టికెట్‌ను ఎ4 షీట్ పైన ప్రింట్ తీసుకోవాలి.,లేజర్ ప్రింటర్ ద్వారా ప్రింట్ తీసుకోవాలని అధికారులు సూచించారు. పరీక్షా కేంద్రానికి 8:30 నుంచే ఎగ్జామ్ సెంటర్లలోకి అనుమతించనున్నారు.పరీక్షా కేంద్రం గేట్ 10:15 నిమిషాలకు మూయనున్నారు.అభ్యర్థులు ఒకరోజు ముందే పరీక్షా కేంద్రాన్ని సందర్శించాలని ఎగ్జామ్‌కు రావద్దు,కేవలం చెప్పులు మాత్రమే వేసుకొని రావాలని అధికారులు తెలిపారు. వెళ్లేందుకు అనుమతించరు.

# డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడ్డ వ్యక్తులకు జరిమానా

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక పోలీస్ స్టేషన్ పరిధీలో డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడ్డ వ్యక్తులను మెజిస్ట్రేట్ ముందు హాజరు పరచగా ఒక్కొక్కరికి 1000 రూపాయల చొప్పున పది మందికి 10వేల జరిమానా విధించడం జరిగిందని ఎస్ఐ శేఖర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.... ప్రతి ఒక్క వాహనదారుడు వాహనం నడిపేటప్పుడు వాహానానికి సంబంధించిన అన్ని పత్రాలు అందుబాటులో కలిగి ఉండాలని, మద్యం తాగి ఎవరు వాహనాలు నడపకూడదని తెలిపారు.

## అటవీభూముల అక్రమణకు

# ప్రయత్నిస్తే చర్యలు తప్పవు

### -మెట్‌పల్లి అటవీ క్షేత్రాధికారి షౌకత్ ఆలీ

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :



అటవీ శాఖకు చెందిన భూములు చదును చేస్తే చట్టపరంగా కేసులు పెట్టడం జరుగుతుందని అని మెట్‌పల్లి అటవీ క్షేత్రాధికారి షౌకత్ ఆలీ తెలిపారు. మండలంలోని ఆత్మకూర్ బీట్ శివారులో గల రంగరావుపేట బీట్ పరిధిలోని అటవీ భూములను కొందరు చదును చేస్తున్నారాని, భూముల అక్రమణకు గురవుతున్నాయని ఆత్మనగర్, రామలచ్చక్కపేట్ సర్పంచ్‌లు శ్రీనివాస్, నరేష్, ఆత్మకూర్ ఉపసర్పంచ్ శ్రీధర్‌లు అటవీశాఖ ఆధికారులకు ఫిర్యాదు చేయగా....శుక్రవారం మెట్‌పల్లి అటవీశాఖ క్షేత్రాధికారి షౌకత్ ఆలీ, ఉప క్షేత్రాధికారి హాఫీజుద్దిన్‌లు అటవీ భూములను సందర్శించారు. ఈ సందర్భంగా అటవీశాఖ క్షేత్రాధికారి మాట్లాడుతూ గిరిజనులు డిసెంబర్ 13, 2005 సం.కు ముందు నుండి అటవీ భూములను ఇప్పటి వరకు సాగు చేస్తున్న వారికే పోడు భూముల కేటాయింపు ఉంటుందని, ప్రస్తుతం అటవీ భూములను ఎవరైనా చదును చేయడం చట్టవ్యతిరేకమైన విషయమన్నారు.రంగరావుపేట అటవీబీట్ పరిధిలోని కంపార్ట్‌మెంట్ నెంబర్ 611/13లో సుమారు 30ఎకరాల చదును చేసినట్లు గుర్తించామని, బాధ్యులపై కోర్టు ద్వారా కేసులు నమోదు చేయడం జరుగుతుందని, చదును చేసిన భూమిని మా ఆధీనంలోకి తీసుకుని ప్లంటేషన్ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఆయన వెంట పలువురు ప్రజాప్రతినిధులు, అటవీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# సంతాన సాఫల్యత ఉచిత వైద్య శిబిరం

### - బ్రహ్మయ్య మోమోరియల్ పీపుల్స్ హాస్పిటల్‌లో..

ముస్తాబాద్, ప్రభాతవార్త :

బ్రహ్మయ్య మెమోరియల్ పీపుల్స్ హాస్పిటల్‌లో డాక్టర్ చింతోజు శంకర్ ఆధ్వర్యంలో ఈవా ఐవీఎఫ్ ఫెర్టిలిటీ కేర్ హైదరాబాద్, వరంగల్ వారు ఆదివారం రోజున 10.30 నుండి 3.30 వరకు నిర్వహించే సంతాన సాఫల్యత ఉచిత వైద్య శిబిరాన్ని సంతానం లేని దంపతులు వినియోగించుకోవాలని ఈవా ఐవీఫ్ సెంటర్ వారు కోరారు. ఉచిత రిజిస్ట్రేషన్ కోసం 8374849234, 9392944482 ఫోన్ నెంబర్లలో సంప్రదించ్చని, ఈ వైద్య శిబిరంలో డాక్టర్ చింతోజు శంకర్, యంబీబీఎస్, డిజివో డాక్టర్ ఐశ్వర్య నూపుర్ ఇన్ ఫెర్టిలిటి స్పెషలిస్టు వైద్యుల కన్సల్టేషన్‌తో పాటు అవసరమైన పరీక్షలలో సిమెన్ ఎనాలిసిస్, త్రీడీ స్కానింగ్, వైరల్ మార్క్స్, ఉచితంగా చేయబడునని నిర్వాహకులు తెలిపారు.

# ఫెర్టిలైజర్ షాపులలో ఆకస్మిక తనిఖీలు

ప్రభాతవార్త, ఇల్లందకుంట :



ఇల్లందకుంట మండల కేంద్రంలోని వివిధ గ్రామాలలో గల ఫెర్టిలైజర్ షాపులలో హుజురాబాద్ సహాయ వ్యవసాయ సంచాలకులు జి.సునిత ఆకస్మిక తనిఖీలను నిర్వహించారు. ఈ తనిఖీలలో భాగంగా రాచపల్లి మహేంద్ర పురుగుల మందుల దుకాణంలో ఫెర్టిలైజర్ స్టాక్ రిజిస్టర్, బిల్ బుక్స్ లను తనిఖీలు చేయగా స్టాక్ రిజిస్టర్‌ను అప్‌డేట్ చేయకపోవడం అలాగే స్టాక్ వివరాలను సరిగా పొందుపరచక పోవడం లాంటివి గమనించిన వ్యవసాయ అధికారులు రికార్డులను ఖచ్చితంగా సరిగా నిర్వహించవలసిందిగా హెచ్చరించారు. అనంతరం సీతంపేట, సిరిసేడు పురుగుమందుల షాపులలో కూడా తనిఖీలను నిర్వహించారు. ఈ తనిఖీలలో మండల వ్యవసాయ అధికారి గుర్రం రజిత, హుజురాబాద్ ఏవో సునిల్‌రెడ్డి, జమ్మికుంట ఏవో గోవర్ధన్‌రెడ్డిలు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన కార్మికుల జిల్లా కమిటీ ఎన్నిక

# జగిత్యాల జిల్లా అధ్యక్షురాలిగా శారద

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :





మధ్యాహ్న భోజన కార్మికుల సంఘం జిల్లా కమిటీని శుక్రవారం జగిత్యాలలో ఏకగ్రీవంగా ఎన్నికైంది. జగిత్యాల జిల్లా అధ్యక్షురాలుగా గుగ్గిళ్ల శారద, కార్య దర్శిగా ఇందూరి సులోచన, కోశాదికారిగా ముత్యాల గౌతమి, ఉపాధ్యాక్షులుగా వెంకటాచారి,లక్ష్మి,సహాయ కార్య దర్శులుగా పద్మ,సరిత,భాగ్యలు ఎన్నికయ్యారని కార్యదర్శి సులోచన తెలిపారు.

## నేరాలు-దారుణాలు

# పిడుగుపాటుతో మహిళ మృతి

వీర్నపల్లి, ప్రభాతవార్త:



పిడుగు పాటుకు మహిళ మృతి చెందిన ఘటన వీర్నపల్లి మండలం మద్ది మల్లతండాలో శుక్రవారం చోటు చేసుకుంది. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలపిన వివరాల ప్రకారం... గ్రామానికి చెందిన కడావత్ లలిల పశువులు మేపేందుకు అటవికి వెళ్లింది. తిరుగు ప్రయాణంలో పంట పొలం వద్ద చెట్టు కింద ఆగింది. పిడుగు పడడంతో అక్కడే కుప్పకూలింది. గమనించిన స్థానికులు హుటాహుటిన ఎల్లారెడ్డిపేటలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించడంతో అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. మృతురాలికి ముగ్గురు కుమార్తెలు, ఒక కుమారుడు, భర్త శంకర్‌లు ఉన్నారు. బాధిత కుటుంబీకులను తహసీల్దార్ తఫజుల్‌హుస్సేన్, డీటీ ప్రవీణ్‌కుమార్ పరామర్శించారు. ఎస్సై గూడ అపూర్వరెడ్డి పంచనామ నిర్వహించి కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. పోస్టుమార్టం నిమిత్తం సిరిసిల్ల జిల్లా ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.

# ఊరందరిపై కేసులు చేయాలి

### -కొనుగోలు కేంద్రం కోసమే పొదలు చదును చేశాం

వీర్నపల్లి, ప్రభాతవార్త:



ఊరిలో వడ్లు ఆరబోసుకునేందుకు స్థలం లేకపోవడంతోనే శ్మశానవాటిక వద్ద భూమిలో పొదలను తొలగించామని గ్రామస్తులు తెలిపారు. వీర్నపల్లి మండలం కంచర్లలో శుక్రవారం విలేఖరుల సమావేశాన్ని నిర్వహించారు. ఆరబోసుకుంనేందుకు స్థలం లేక పంట పొలాలు, రోడ్లపైనే ధాన్యన్ని రాశులుగా పోయాల్సిన దుస్తితి నెలకొందన్నారు. స్వప్రయోజనాల కోసం చెట్లను నరకలేదని చెప్పారు. ఇందులో సర్పంచి, ఆమె భర్త పాత్ర లేదని పేర్కొన్నారు. ఘటన స్థలంలో లేని వ్యక్తులపై కేసులు నమోదు చేసినట్లు ఆరోపించారు. 16 మందితో పాటు ఊరికి చెందిన అందరిపై కేసులు పెట్టాలని సూచించారు. వరిధాన్యం కొనుగోలు కేంద్రానికి భూమిని కేటాయించాలని కోరుతూ కలెక్టర్, మంత్రి కేటీఆర్‌ని కలుస్తామని తెలిపారు.

## గ్రూప్। పరీక్ష కేంద్రాన్ని

# పరిశీలించిన ఆర్‌డీఓ

రామగిరి, అక్టోబర్ 14, ప్రభాతవార్త



రేపు 16 ఆదివారం మంథని జేఎన్‌టీయూ కళాశాలలో నిర్వహించే గ్రూప్1 పరిక్ష కేంద్రాన్ని శుక్రవారం మంథని ఆర్‌డిఓ నర్సిహమూర్తి పరిశీలించారు. వివరాల్లోకి వేళ్ళితే రామగిరి మండలంలోని సెంటీనరికాలనీలో గల మంథని జేఎన్‌టీయూ కళాశాలలో 16న నిర్వహించే గ్రూప్1 పరిక్షా నిర్వహణకు చేస్తున్న ఏర్పాట్లను కళాశాల ప్రిన్స్‌పాల్ విష్ణువర్ధన్, ఎసై కటికే రవి ప్రసాద్‌తో కలిసి మంథని ఆర్‌డిఓ నర్సిహమూర్తితో పరిశీలించారు. ఈ సందర్బంగా కళాశాల యాజమాన్యం పరిక్షా నిర్వహణకు చేస్తున్న తదితర ఏర్పాట్లను, రాయడానికి వచ్చే విద్యార్థులు అకాడమిక్ బ్లాక్1లో 744, అకాడమిక్ బ్లాక్2లో 638 మంది విద్యార్థులకు కల్పించాల్సి వసతులను పరిశీలించిన ఆయన పలు సూచనలు చేశారు. ఆయన వేంట రామగిరి తాసీల్దార్ రాంమోన్, ఎంపిడిఓ (లైజన్ అధికారి) రమేష్, వైస్ ప్రిన్స్‌పాల్ చెరుకు శ్రీధర్ రెడ్డి, తదితరులున్నారు.

# సింగరేణిలో ట్రేడ్స్‌మేన్, సూపర్‌వైజర్లకు, జూనియర్ అసిస్టెంట్లకు అన్యాయం

<u>రామగిరి, అక్టోబర్ 14, ప్రభాతవార్త</u>

సింగరేణి సంస్థలో పని చేస్తున్న ట్రేడ్స్‌మేన్, సూపర్‌వైజర్లకు జూనియర్ అసిస్టెంట్లకు కల్పించాల్సిన పదోన్నతుల విషయంలో యాజమాన్యం అన్యాయం చేస్తుందని ఏఐటీయూసీ ఆర్జీ3 బ్రాంచ్ సెక్రటరీ జూపాక రామ్‌చందర్ ఆరోపించారు. వివరాల్లోకి వెళ్ళితే రామగిరి మండల ంలోని సెంటీనరీకాలనీలో గల ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ జూపాక రామ్‌చందర్ శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. సంస్థలో పని చేస్తున్న ట్రేడ్స్‌మేన్, సూపర్‌వైజర్లకు జూనియర్ అసిస్టెంట్లకు కల్పించాల్సిన పదోన్నతుల విషయంలో ఐదు సంవత్సరాల్లో 60మాస్టర్లు గైహాజరై ఉంటే పదోన్నతులకు అర్హులుకారని, వారికి పదోన్నతులు ఇవ్వడం జరుగదని నింబంధన పెట్టడం సరికాదని అన్నారు. సంస్థ ప్రతి కార్మికుడికి 15 సిక్, 11సిఎల్ లీవులు ఇవ్వడం జరుగు తుందని, వీటిని కార్మికుడు వినియోగించు కోకుడదా అని ఆయన ప్రశ్నించారు. అదే విధంగా ఈ సమస్యపై గతంలోనే ఏఐటీయూసీ పక్షాన యాజమాన్యంకు విన్న వించడం జరిగిందని, అదే విధంగా వారి శ్రమన గుర్తించి పదోన్నతులను కల్పించాలని విన్న వించామని అన్నారు. అయినప్పట్టికీ 60మాస్టర్లకు గైహాజరు ఉంటే పదోన్నతలకు అర్హులు కారని సర్క్యులర్ జారీ



చేయడం విడ్డూరంగా ఉన్నదని ఆయన మండ్డి పడ్డారు. ఈ విధంగా సింగరేణిలో ట్రేడ్స్‌మేన్, సూపర్ వైజర్లకు జూనియర్ అసిస్టెంట్లకు అన్యాయం జరుగుతున్న గుర్తింపు సంఘం సర్క్యులర్‌పై మాట్లడక పోవడం విడ్డూరంగా ఉన్నదని, వారి అసమర్థతకు ఆది నిదర్శ నమని ఆరోపించారు. ఇప్ప ట్టికైనా యజమాన్యం ఇచ్చిన సర్క్యు లర్‌ను రద్దు చేయాలని ప్రకటనలో ఏఐటీయూసీ ఆర్జీ3 బ్రాంచ్ సెక్రటరీ జూపాక రామ్‌చందర్ డిమాండ్ చేశారు.

## మోడల్ స్కూల్‌లో గ్లోబల్ హ్యాండ్ వాషింగ్

<u>రామడుగు ప్రభాతవార్త:</u>



గ్లోబల్ హండ్ వాషింగ్ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు చేతుల పరిశుభ్రతపై శుక్రవారం స్థానిక సర్పంచ్ పంజాలప్రమీల జగన్‌మోహన్‌రెడ్డి ఆద్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అథితిగా హజరైన ఎంపిడిఒ ఎన్ఆర్ మల్లోత్ర మాట్లాడుతూ విద్యార్థులు తరుచుగా సబ్బుతో చేతులను శుభ్రపరుచుకోవాలని తినేముందు, వాష్‌రూమ్ వెళ్లి వచ్చిన తర్వాత అవసరమైన అన్ని సమయాలలో చేతులను సబ్బుతో గాని లిక్విడ్‌తో గాని శుభ్రపరుచుకోవాలని సూచించారు. విద్యార్థులకు చేతుల శుభ్రతపై డ్రాయింగ్ వ్యాసరచన పోటీలు నిర్వహించి పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం ప్లాస్టిక్ నివారణలో భాగంగా ఒక్కసారి వాడిపడేసే ప్లాస్టిక్ మహమ్మరిని నిషేదించాలని అన్నారు. అనంతరం వారికి క్యారి బ్యాగులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిఒ సురేందర్, ఎంఇఒ శ్రీనివాస్, స్వచ్ఛభారత్ మిషన్ గ్రామీణ్ ప్రతినిధి వేణు ప్రసాద్, యునిసెఫ్ క్లస్టర్ ఫెసిలిటేటర్ తాళ్ల వెంకటేష్, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ జయప్రద, పంచాయితి కార్యదర్శి రేవంత్‌రెడ్డి, వార్డు సభ్యులు, అంగన్‌వాడి కార్యకర్తలు, హెల్త్ వర్కర్స్, సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## గీత కార్మికులకు గాయాలు

<u>కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :</u>



కాల్వశ్రీరాంపూర్ మండలంలోని కిష్టంపేట గ్రామానికి చెందిన వేముల రామచంద్రం(50) శుక్రవారం ఉదయం తాటిచెట్టు ఎక్కుతుండగా ప్రమాదవ శాత్తు కిందపడి గాయాల పాల య్యాడు. గమనించిన చుట్టుపక్కల వారు రామచంద్రంను చికిత్స నిమిత్తం కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని,మాజీ ఎంపీపీ గోపగాని సారయ్యగౌడ్ కోరారు.

## కోమటికొండాపూర్‌లో రైతు భీమా విచారణ

<u>ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :</u>



మండలం లోని కోమటి కొండాపూర్ గ్రామంలో అనారోగ్యంతో మృతిచెందిన ఇద్దరు కుటుంబ సభ్యులను రైతు భీమా కోసం విచారణ చేసినట్లు వ్యవసాయ విస్తీరణ అధికారి శ్యామ్ శుక్రవారం తెలిపారు. కాగా మృతికి చెందిన గ్రామానికి చెందిన గన్నా గంగారెడ్డి, గజ్జల గంగారాం ఇద్దరు రైతు భీమాలో నమోదు చేసుకుని ఉన్నందున విచారణ నిమిత్తం వారి ఇళ్లకు వెళ్ళి నామినిలు అయినా గన్న వనజ, గజ్జెల గంగుల సంతకాలు రైతు భీమా ఫారం నందు తీసుకున్నట్లు తెలిపారు. అలాగే 15రోజులలో నామినిదారుల బ్యాంక్ ఖాతాలలో ఆర్‌టిజిఎస్ ద్వారా రూ.5లక్షల నగదు జమ చేయబడునని వ్యవసాయ విస్తరణ ఆధికారి శ్యామ్‌కుమార్ తెలిపారు.

## రిలే నిరాహార దీక్ష విరమణ

<u>రామడుగు ప్రబాతవార్త:</u>



గోపాల్‌రావుపేట గ్రామాన్ని నూతన మండలంగా ఏర్పాటు చేసేందుకు గత ఐదు రోజులుగా నిరాహార దీక్ష చేస్తున్న ప్రజా ప్రతినిధులు కుల సంఘాల నాయకులు శుక్రవారం దీక్ష విరమణ చేశారు. దీక్ష సమయానికి ముందే ఎంపిటిసిలు ఎడవెల్లి కరుణశ్రీ పాపిరెడ్డి, ఎడవెల్లి నరేందర్ రెడ్డి గ్రామంలోని అన్ని కులాల అద్యక్షులతో మాట్లాడారు. అనంతరం వారు చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌ను కలిసి గోపాల్‌రావుపేట గ్రామాన్ని మండలంగా ప్రకటించాలని ఎన్నో ఏళ్లుగా మండలం ఏర్పాటు కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారని ప్రజా ప్రతినిధులు వివిధ కుల సంఘాల అద్యక్షులు ఎమ్మెల్యే సుంకె రవిశంకరుకు మొరపెట్టుకున్నారు. దీంతో ఆయన స్పందించి గోపాల్‌రావుపేట గ్రామాన్ని మండలంగా ఏర్పాటు చేసేందుకు తప్పకుండా సిఎం కెసిఆర్‌తో మాట్లాడి మండల కేంద్రంగా చేయిస్తానని హామీ ఇచ్చారు. వారు ఇచ్చిన హామీ మేరకు ఎంపిటిసి సభ్యులు ఎడవెల్లి నరేందర్‌రెడ్డి, ఎడవెల్లి కరుణశ్రీ పాపిరెడ్డి దీక్ష శిభిరానికి చేరుకుని దీక్షను విరమింపజేయాలని కోరారు. మండల ఏర్పాటు చేసేందుకు కొద్ది నెలల తర్వాత ప్రక్రియ ప్రారంభమవుతుందని అన్నారు. మండలం ఏర్పాటు ప్రకటించకపోతే ఎంపిటిసి పదవులకు రాజీనామా చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం వారికి నిమ్మరసం ఇచ్చి రిలే నిరాహార దీక్షనువిరమింపజేశారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కర్ర సత్యప్రసన్నరెడ్డి, ఉపసర్పంచ్‌మధుసుదన్ రెడ్డి, యువజన సంఘాల అవార్డు గ్రహిత అలువాల విష్ణు, వివిధ కుల సంఘాల అద్యక్షులు సభ్యులు వివిధ గ్రామాల గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ యార్డ్ కోసం రైతుల సమక్షంలో స్థల పరిశీలన

<u>కోరుట్ల, ప్రభాతవార్త</u>



పట్టణంలో నూతన మార్కెట్ యార్డ్ ఏర్పాటు చేయాలని ఇటీవల ఎమె ్మల్యే విద్యాసాగర్‌రావు వినతి చేసిన విషయం తెలిసిందే. కాగా ఎమె ్మల్యే విద్యాసాగర్‌రావు మున్సిపల్ చైర్మెన్ అన్న ం లావణ్యఅనీల్, ఆర్డీఓ వినోద్‌కుమార్, తహశీల్దార్ రాజేశంలకు స్థల పరిశీలన చేయాలని ఆదేశాల జారీ చేశారు. స్పందించిన అధికారులు రైతుల సమక్షంలో రైతులకు అనువైన స్థలాన్ని తహశీల్దార్ రైతుల పక్షాన నిలబడి సర్వేయర్ సహాయంతో 5ఎకరాల భూమిని చూపించడంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఇచ్చిన మాట మీద నిలబడ్డ ఎమె ్మల్యే విద్యాసాగర్‌రావుకు రైతులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు జాప లచ్చన్న, ఎలిశెట్టి గంగారెడ్డి, సుతారి రాకేష్, గోనెల విజయ్ తదితరులు పాల్గొన్నారు.

కోరుట్ల వార్త

## సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన

<u>సుల్తానాబాద్, ప్రభాతవార్త:</u>



సుల్తానాబాద్ మండలంలోని గట్టుపల్లి గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఎంపీపీ బాలాజీరావు శంకుస్థాపన చేశారు. మండల ప్రజాపరిషత్ నిధుల ద్వారా సీసీ నిర్మాణ పనులను ప్రారంభించారు. ప్రతి గ్రామంలో మౌళిక వసతుల కల్పనకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ శంకర్, ఉపసర్పంచ్ నిర్మల, ఎంపీడీవో శశికళ, పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

## కర్నాటక సహాకార సంఘాలను సందర్శించిన మంథని సొసైటీ

<u>మంథని - ప్రభాతవార్త</u>



కర్నాటక, కేరళ రాష్ట్రాల్లో సహాకార సంఘాల పనితీరు పరిశీలించటానికి వెళ్లిన మంథని సింగిల్‌విండో పాలకమండలి చైర్మన్, సభ్యులు శుక్రవారం కర్నాటక రాష్ట్రంలోని విజయపుర మెరటిగి తాలుకాలోని సిందగి గ్రామంలోని ప్రాథమిక కృషి వ విత్తన సహాకార సంఘంతో పాటు సహాకార బ్యాంకును సందర్శించారు. ఈ సందర్భంగా మంథని సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అక్కడ సహాకార సంఘాల పనితీరు సహాకార బ్యాంకు పనితీరును అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా మంథని సహాకార సంఘం కార్యకలాపాల గురించి వారికి వివరించారు. ఈ కార ్యక్రమంలో వైస్‌చైర్మన్ బెల్లంకొండ ప్రకాశ్‌రెడ్డితో పాటు డైరక్టర్లు పాల్గొన్నారు.

## లద్నాపూర్ ఆర్‌అండ్‌ఆర్ కాలనీని పరిశీలించిన ఆర్‌డిఓ

<u>రామగిరి, అక్టోబర్ 14, ప్రభాతవార్త</u>



సింగరేణి ప్రభావిత గ్రామం లద్నాపూర్‌కు కేటాయించిన పునరవాస కాలని ఇండ్ల స్థలాలను మంథని డివిజన్ అధికారి నర్సింహమూర్తి పరిశీలించారు. వివరాల్లోకి వేళ్ళితే రామగిరి మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3 ఏరియాలోని ఓసిపి2 విస్తరణలో భాగంగా లద్నాపూర్ గ్రామంలోని ఇండ్లను సేకరించి వారికి పునరావాస కాలని కేటాయింపులో భాగంగా వారికి కేటాయించిన ఇండ్ల స్థలాలను, అందులో సింగరేణి యాజమాన్యం కల్పింస్తు కనీస వసతులను రామగిరి తాసీల్దార్ చల్లా రాంమోన్‌తో కలిసి మంథని డివిజన్ అధికారి నర్సింహమూర్తి పరిశీలించి పలు సూచనలు చేశారు. ఆయన వేంట సింగరేణి హెస్టేట్ అధికారి హీర్యా, శ్రీనివాస్ రావు, ఆర్ఐ సతీష్, తదితరులు లద్నాపూర్ గ్రామస్తులున్నారు.

జగిత్యాల వార్త

# ప్రభుత్వం విద్య వ్యవస్థ పటిష్టతకు కృషి

**విద్యార్థులకు మెరుగైన విద్య అందించాలి**

**విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచాలి**

**జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత సురేష్**

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*



విద్య వ్యవస్థ పటిష్టతకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని జగిత్యాల జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంతసురేష్ అన్నారు. శుక్ర వారం జిల్లా ప్రజాపరిషత్ కార్యాలయంలో జిల్లా పరిషత్ ఆధ్వర్యంలో నడుపబడుతున్న (చింత కుంట, కొత్తపేట, ఒబులపూర్, నాచుపల్లి, గుడ్రాజ్‌పల్లి) పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం భోదన తరగతులను సంబంధించిన అండర్ టేకింగ్ సర్టిఫికేట్స్‌ను సంబందిత పాఠశాల ప్రధానో పాద్యాయులకు జడ్పి చైర్‌పర్సన్ అందజేశారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్‌పర్సన్ మాట్లాడుతూ విద్యార్థులకు మెరుగైన విద్యా బోధన కల్పించాలని, ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. జిల్లాలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు అన్ని మౌలిక సదు పాయాలు కల్పిస్తామని, తెలంగాణ ప్రభుత్వం మన ఊరు–మన బడి అనే గొప్ప కార్యక్ర మాన్ని చేపట్టిందని, బావితరాలకు బంగారు భవిష్యత్తును అందించేందుకు వారి ప్రయో జనాల పరిరక్షణకు ముఖ్యమంత్రి కెసిఆర్ దార్మనికతతో ముందుకు సాగు తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పరిపాలన సౌలభ్యం కొరకు నూతన జిల్లాలను ఏర్పాటు చేసి ప్రజలకు అన్ని సౌకర్యాలను అందు బాటులో ఉంచడం పట్ల ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పి సిఈఓ రామానుజన్ చార్యులు, ప్రదానో పాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## మునుగోడు ప్రచారంలో ఎంపీపీ, జడ్పీటీసీ

**- ఫ్లోరైడ్ నీటి ప్రాంతాల్లో మిషన్ భగీరథ నీరు అందించాం**

**- శరత్‌రావు**

*ముస్తాబాద్, ప్రభాతవార్త :*



మునుగోడు ఉప ఎన్నికలో ముస్తాబాద్ మండల ఎంపీపీ జనగామ శరత్‌రావు, జడ్పీటీసీ గుండం నర్సయ్య ప్రజలతో మమేకమై టిఆర్ఎస్ ప్రభుత్వం ఎనిమిదేళ్లుగా ప్రజలకు చేసిన సేవలను, సంక్షేమ పథకాలను ఫ్లోరైడ్ నీటి ప్రాంతాల్లో మిషన్ భగీరథ ద్వారా మంచినీటిని అందించామని, ప్రతీ ఓటరుకు వివరిసూ_ కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని గెలిపించాలని ముమ్మరంగా ప్రచారం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ ప్రచారంలో రాష్ట్ర రజక సంఘం నాయకులు అక్కరాజు శ్రీనివాస్, ముస్తాబాద్ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కలకొండ కిషన్‌రావు, చీకోడు గ్రామశాఖ అధ్యక్షుడు బనుక నాగరాజు యాదవ్, పడిగే ఆంజనేయులు, పట్టణ అధ్యక్షుడు ఎద్దండి నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వీఆర్ఏలకు స్పష్టమైన హామీలను ఇచ్చిన ప్రభుత్వం

*ప్రభాతవార్త, ఇల్లందకుంట :*



తెలంగాణ రాష్ట్ర ఐటి, పురపాలకశాఖా మంత్రి కల్వకుంట్ల తారకరామారావు శుక్రవారం వీఆర్ఏల ప్రతినిధులను ప్రగతి భవనానికి ఆహ్వానించి వారి సమస్యలను గతంలో కేసిఆర్ ఇచ్చిన హామీలను నెరవేరుస్తామని అలాగే సమ్మె కాలం జీతం ఇస్తూ సర్వీస్ కంటిన్యూ చేస్తామని అంతేకాకుండా సమ్మె కాలంలో మరణించిన వీఆర్ఏల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుందని మునుగోడు ఎన్నికల తరువాత అమలు పరుస్తామని స్పష్టమైన హామీ ఇచ్చారని మండల వీఆర్ఏ జేఏసి అధ్యక్షుడు భైరుమల్ల తిరుపతి తెలిపారు. మా కార్యక్రమాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళడంలో సఫలీకృతం చేసిన పత్రికా మిత్రులకు, మీడియా మిత్రులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జేఏసి కోచైర్మన్ పంజాల జనార్ధన్, ప్రధాన కార్యదర్శులు భైరుమల్ల సంపత్, ముద్రబోయిన రవికుమార్, కోశాధికారులు దర్గుల మధుకర్, కోడం పోచమ్మ, సమన్వయకర్తలు భోగం విష్ణువర్ధన్, చదువు విక్రమ్‌రెడ్డి, కనుమల్ల మల్లయ్య, ధార కౌసల్య, ఎమ్‌డి సర్వర్, మాదాసు రమ, గూడెపు కవిత, నేరెళ్ళ అనూష, పర్లపల్లి కనుకయ్య, గుత్తికొండ లింగయ్య, మైలగాని సారయ్య, గుత్తికొండ సంపత్, మీనుగు సదానందం, చింత కొమురయ్య, కర్నె రమేష్, చర్లపల్లి కవిత, పెనుకుల రాయమల్లు పాల్గొన్నారు.

## తెలంగాణ క్రీడా ప్రాంగణం పనులు వేగవంతం చేయాలి

**ఎంపీడిఓ గంగాధర్**

*జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :*

తెలంగాణ క్రీడా ప్రాంగణం పనులు వేగవంతం చేయాలని ఎంపీడిఓ గంగాధర్ అధికారులకు సూచించారు. మండలంలోని మోతే గ్రామంలో క్రీడా ప్రాంగణం నిర్మాణం గురించి సంబంధిత సర్పంచ్, పంచాయితీ కార్యదర్శితో ఎంపిడీవో చౌడారపు గంగాధర్ పరిశీలించారు. క్రీడా ప్రాంగణం తొందరలో పనులు ప్రారంభించి ఆర్చి గేటు వ్యాయామం పరికరాలు కబడ్డీ వాలీబాల్ పోల్స్ లాంగ్‌జంప్, కోకో పరికరాలతో పనులు ప్రారంభించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపివో దయాకర్ సర్పంచ్ సప్న రాజేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

## ముదిరాజుల ఆధ్వర్యంలో విగ్రహాల ఏర్పాటుకు భూమిపూజ

*ముస్తాబాద్, ప్రభాతవార్త :*



మండలంలోని కొండాపూర్ గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో సావిత్రిబాయి జ్యోతిరావుపూలే విగ్రహాల ఏరా ్పటుకు గ్రామ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు చిగురు వెంకన్న సమక్షంలో సర్పంచ్ యారటి లక్ష్మి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ జ్యోతిరావుపూలే దంపతుల ఆశయ సాధన కోసం ఇప్పుడున్న బడుగు బలహీన వర్గాల వారు చదువుకోవాలని అణగారిన వర్గాలను విద్యావంతులను చేయడానికి ఆ దంపతులు పడ్డ కష్టాలు అంతా ఇంతా కాదని అందుకే మహాత్మా అనే పిలుపుతో జ్యోతిరావు పూలేకు గౌరవం దక్కిందని వారు దాదాపు 150 సంవత్సరాల క్రితం చేసిన సేవలను గుర్తు చేసుకొని కొనియాడారు. బీటీఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మార్వాడి గంగరాజు మాట్లాడుతూ కొండాపూర్ గ్రామంలో మహనీయుల విగ్రహాలు ఎవరు నెలకొల్పినా వారికి తనవంతు అయిదువేల రూపాయలు ఆర్థికసాయం చేస్తానని గతంలో ప్రకటించినట్లుగానే ఈ విగ్రహాల భూమిపూజ సందర్భంగా అయిదు వేల రూపాయలు ముదిరాజ్ సంఘం నాయకులకు అందించారు. ఈ కార్యక్రమంలో చిగురు దేవేందర్ ముదిరాజ్, ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడు రాణవేని లక్ష్మణ్ ముదిరాజ్, మండల అధ్యక్షుడు పిట్ల రాంగోపాల్ ముదిరాజ్, గూడెం ఉపసర్పంచ్ శాడ శ్రీనివాస్, ముస్తాబాద్ ఎంపీటీసీ చర్లపల్లి శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఎంపీటీసీ గజ్జెల రాజు ముదిరాజ్, కొండాపూర్ గ్రామంలోని ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ కుల సంఘాల అధ్యక్షులు ముదిరాజ్ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ ఉద్యోగులకు 30 శాతం వేతనాలు హెచ్చింపు

**ఉత్తర్వులు జారీ చేసిన తెలంగాణ ప్రభుత్వం**

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*



తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన జివో ఎమ్ఎస్ నం.4 ప్రకారం మున్సిపాలిటీలలో పని చేస్తున్న కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల వేతనములను 30% హెచ్చింపు చేసి జూన్ 2021 నుండి చెల్లించుటకు ఉత్తర్వులు జారీ చేసినారు. ఇట్టి ఆదేశాల ప్రకారం మున్సిపల్ కౌన్సిల్ తీర్మాణంతో మున్సిపల్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు జూన్ 2021 నుండి జనవరి 2022 వరకు 30% హెచ్చింపు చేసిన వేతనముల చెక్‌ను టి.ఎల్.ఎఫ్ అధ్యక్షురాలికి అందజేసిన మున్సిపల్ చైర్‌పర్సన్ డా.భోగ శ్రావణిప్రవీణ్.

## బిజెపి బలోపేతానికి మన లక్ష్యం కావాలి

**మండల అధ్యక్షులు మేడవేణి శ్రీధర్**

*బుగ్గారం,ప్రభాతవార్త :*



జగిత్యాల జిల్లా బుగ్గారం మండల బిజెపి బలోపేతమే ప్రతి ఒక్కరి లక్ష్యం కావాలని గడప గడపకు కాషాయాన్ని పరిచయం చేయాలని బుగ్గారం మండల బిజెపి అధ్యక్షులు మేడవేణి శ్రీధర్ అన్నారు. శుక్రవారం బుగ్గారం మండల కేంద్రంలో శ్రీధర్ ఆధ్వర్యంలో బూత్ కమిటీలు, శక్తి కేంద్రాల ఆధ్యక్షులతో, ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో దర్మపురి నియోజకవర్గంలో బిజెపి అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కోరారు. బుగ్గారం మండలమే బిజెపి అసెంబ్లీ అభ్యర్థి గెలుపుకై పునాది కావాలని కోరారు. మండలంలోని బూత్ కమిటీల బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి అవసరమన్నారు. ఈ దిశగా ప్రతి ఒక్కరు కృషిచేసి బిజెపిని బలోపేతం చేయాలని మేడవేణి శ్రీధర్ కోరారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిలుగా రాష్ట్ర స్వచ్ఛ భారత్ కన్వీనర్ మంచే రాజేశ్ హాజరుకాగా ఇందులో మండల బిజెపి నాయకులు మందపల్లి శ్రీనివాస్, గొండ వెంకటేష్, పంచిత లక్ష్మణ్, నక్క పరమేష్, గోవిందుల ఐలయ్య, చిపిరి శెట్టి మధు, కందునూరి లచ్చయ్య, పెరమండ్ల తిరుపతి, బండారి సత్తయ్య, కప్పల అనిల్, పంచిత మల్లేష్, అరికెల దినేష్, నక్క తిరుపతి, మేకల పితాంబరు, పల్లెర్ల నరేష్, కొండ రంజిత్, వడకాపురం సతీస్, బంక రాము, వడ్లకొండ లక్ష్మణ్ సత్యం, ఠాకూర్ అమర్‌సింగ్, కొండ్ర లక్ష్మన్, బత్తిని తిరుపతి, గోలి లింగన్న, చక్కపల్లి గంగయ్య, గొలి మనోజ్, పోయిరెడ్డి వంశీ, సామల సాయికృష్ణ, కళ్యాణ తిరుపతి, మందపల్లి తిరుపతి, కళ్యాణం భూమేష్‌తో పాటు బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఫ్రీ స్పోకెన్ ఇంగ్లీష్ కోర్సును సద్వినియోగం చేసుకోవాలి

**బుగ్గారం మండల వైస్ ఎంపిపి సూచెందర్**

*బుగ్గారం,ప్రభాతవార్త :*

ఎల్ఎం కొప్పుల సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో మేధ ఇన్స్టిట్యూట్ చిరంజీవి హైదరాబాద్ వారి సహకారంతో ధర్మపురి నియోజకవర్గంలో మూడు నెలల పాటు ఉచితంగా ఫోన్ యాప్ ద్వారా అందించే స్పోకెన్ ఇంగ్లీష్ కార్యక్రమాన్ని బుగ్గారం మండలంలోని యువతీయువకులు, గృహిణీలు, వ్యాపారులు, ఆంగ్లభాషలో మాట్లాడాలనుకునే ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవల్సిందిగా వైస్ ఎంపిపి సూచెందర్ తెలిపారు. మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో శుక్రవారం స్పోకెన్ ఇంగ్లీష్ కరపత్రాన్ని వైస్ ఎంపిపి అధికారులు, నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రోజుల్లో ఇంగ్లీష్ భాషలో మాట్లాడటం ఒక అవసరంగా ఏర్పడిందని, ముఖ్యంగా ఉన్నత చదువులు చదవాలన్నా, వ్యాపారాల్లో రానించాలన్నా, పిల్లల చదువుల గురించి ప్రగతి తెలుసుకోవాలన్నా, ఆంగ్లభాష నేర్చుకోవడం తప్పనిసరి అయింది. ప్రజలు అధిక సంఖ్యలో పేర్లు నమోదు చేసుకొని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్‌పర్సన్ కొప్పుల స్నేహలత ఈశ్వర్‌లకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి తిరుపతి, సర్పంచులు మూల సుమలత, శ్రీనివాస్ గౌడ్, గాదె తిరుపతి, కో ఆప్షన్ సభ్యుడు రెహమాన్, ప్రదానోపాధ్యాయులు బాల గంగాధర్, సిఆర్‌పి పురుషోత్తం, నక్కరాజు, తదితరులు పాల్గొన్నారు.

మెటుపల్లి వార్త

## ముప్పై పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేయాలి

### - పీహెచ్‌సీలో వసతులు లేక సిరిసిల్లకు పంపిస్తున్నారు

### - కోల కృష్ణ

ముస్తాబాద్, ప్రభాతవార్త :



మండల కేంద్రంలో బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో ముప్పై పడకల ప్రభుత్వ ఆసుత్రి మండల కేంద్రంలో ఏర్పాటు చేయాలని ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఎనిమిదేళ్లుగా మండల ప్రజలను ముప్పై పడకల ఆసుపత్రి ఏర్పాటు విషయంలో అధికార పార్టీ నాయకులు మభ్య పెడుతూనే ఉన్నారని ఉన్న ఆసుపత్రిలో సరైన సౌకర్యాలు లేక వసతులు లేక పేషెంట్లను సిరిసిల్ల జిల్లా ఆసుపత్రికి తరలిస్తున్నారన్నారు. వివిధ రకాలుగా నిరసన తెలుపుతూ ఎన్నిసార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా ఆసుపత్రి ఏర్పాటు విషయంలో నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని గతంలో త్వరలోనే ఆసుపత్రి నిర్మాణం చేపడుతున్నామని చెపి ్ర అధికార పార్టీ నాయకులు స్వీట్లు కూడా పంచుకున్నారని ఇప్పటివరకు ఆసుపత్రి ఏర్పాటు విషయంలో ఎలాంటి ప్రగతి కనబడడం లేదని ఆరోపిస్తూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి ముప్పై పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేయకపోతే రానున్న రోజుల్లో నిరసనలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ మండల నాయకులు, జిల్లా నాయకులు, బీజేవైయం నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## టీచర్లకు త్వరలో పదోన్నతులు

### -పిఆర్‌టియుటిఎస్ జిల్లా అధ్యక్షుడు యల్ల అమర్నాథ్

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :

టీచర్లకు త్వరలో బదిలీలతో పాటు ప్రమోషన్లు కూడా ఉంటాయని



పిఆర్‌టియుటిఎస్ జిల్లా అధ్యక్షుడు యల్ల అమర్నాథ్ తెలిపారు. శుక్రవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం మండల కేంద్రంతో పాటు గోధూర్, కోజన్‌కొత్తూర్ గ్రామాలలో ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల నుండి సభ్యత్వ నమోదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం మండల కేం ద్రంలోని ప్రభుత్వ ఉద్యోగులందరికి హెచ్చింపు హెచ్‌ఆర్సీ 13శాతం ఇప్పించిన ఘనత పిఆర్‌టియుటిఎస్‌దేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బోయినపల్లి ఆనందరావు, మండల బాధ్యులు మద్దిరాల గణేష్ జంగిలి ఆశోక్, బొమ్మన చిన్నయ్య, గడ్డం శ్రీనివాస్‌రెడ్డి, పులిసి వెంకటేశ్వర్‌రావు, కడకండల్ల రమకాంత్, నేరేళ ్ళ జగన్మోహన్, సందీప్, లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల గది నిర్మాణానికి భూమి పూజ

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :

మండలంలోని కోమటి కొండాపూర్ గ్రామంలో మన ఊరు మన బడి అనే కార్యక్రమంలో భాగంగా పాఠశాల గది నిర్మాణానికి జడ్పిటిసి కంఠం భారతి రమేష్ శుక్రవారం భూమి పూజ చేశారు. మన ఊరు మన బడి ప్రత్యేకమైన నిధులతో ఇట్టి నిర్మాణం చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఇదిలా ఉంటే జడ్పి నిధులు రెండు లక్షలతో ఎస్సి కాలనీలో పైపులైన్ నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ కట్కం ప్రభు, ఉపసర్పంచ్ నల్లశ్రీను, ఎంపిటిసి జలేష్, ప్రధానోపాధ్యాయుడు గంగాధర్, సాగర్, మహదేవ్, పంచాయితీ కార్యదర్శి, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడా మైదానం స్థలంపై సర్వే చేసి హద్దులు నిర్ణయించాలి

### - కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోండి

### - ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

చొప్పదండి ప్రభాతవార్త:

చొప్పదండి పట్టణంలోని ఇప్పనపల్లి హరికిషన్ జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలక్రీడా మైదానంకు సంబందించిన నాలుగు ఎకరాల 34 గుంటల స్థలమును సర్వే చేయించి హద్దులు కేటాయించి స్థలంలో కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ మండల తహసీల్దార్ రజితకు అదేశాలు జారీ చేశారు. క్రీడా మైదానంలో మంజూరైన ఒపెన్ జిమ్ పనులు నడుస్తుండగా ఆ స్థలంలో మాకు కొంత భూమి వస్తుందని చొప్పదండి పట్టణ కర్ర ఇనుము సహాకార సంఘ సభ్యులు పనులు అడ్డుకోవడంతో మున్సిపల్ కమీషనర్ చైర్‌పర్సన్‌లు గురువారం వారితో మాట్లాడి పనులు అడ్డుకోవద్దని సహాకర సభ్యులకు సూచించారు. శుక్రవారం ఒపెన్ జిమ్ పనులకు వచ్చిన కూలీలను పారిశ్రామిక సహాకార సంఘం సభ్యులు తిరిగి పంపడంతో విషయం



తెల్సుకున్న ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ క్రీడా మైదానమును పరిశీలించి ఒపెన్ జిమ్ పనులకు ఎవరైనా ఆటంకం కలిగిస్తే వారిపై చర్యలుతీసుకోవాలని ఎస్సై ఉపేంద్రచారికి అదేశించారు. ఈ స్థలంలో కర్ర పారిశ్రామిక సంఘం సభ్యులకు ఏమైనా భూమి వస్తే నిర్మాణం చేసిన ఒపెన్ జిమ్‌ను ముందుకు జరిపిస్తామని వారికి హామీ ఇచ్చారు. పాఠశాలకు సంబందించినక్రీడా మైదానంకు నాలుగు ఎకరాల 34 గుంటల స్థలం ఉందని పాఠశాలప్రధానోపాధ్యాయురాలు కరుణశ్రీ ఎమ్మెల్యేకు వివరించారు. వెంటనే ఎమ్మెల్యే తహసీల్దార్ కు ఫోన్ చేసి క్రీడా మైదానంకు సంబందించిన నాలుగుఎకారల 34 గుంటల భూమిపై సర్వే చెపట్టి హద్దులు కేటాయించి కబ్జా చేసిన వారిపై చర్యలుతీసుకోవాలని అదే శించారు. ఓపెన్ జిమ్ పనులు యాదా విధిగా కొనసాగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ, వైస్‌చైర్‌పర్సన్ ఇప్పనపల్లి విజయలక్ష్మి కౌన్సిలర్ మాడూరి శ్రీనివాస్, మున్సిపల్ కమీషనర్ శాంతికుమార్, సింగిల్ విండో చైర్మెన్ తిరుపతిరావు, టిఆర్‌ఎస్ పార్టీ అద్యక్షులు వెల్మ శ్రీనివాస్ రెడ్డి, వాకర్స్ అసోసియేషన్ అద్యక్షులు సామల రాజు, ఉపాధ్యాక్షులు చీకట్ల కుమార్, మాజీ ఎంపిపి వల్లాల క్రిష్ణహరి, మాజీ జడ్పీటీసీ ఇప్పనపల్లి సాంబయ్య, రైతు సమన్వయ సమితి జిల్లా సభ్యులు గడ్డం చుక్కారెడ్డి, నాయకులు మాచర్లవినయ్‌కుమార్, నలుమాచు రామకృష్ణ, తాళ్లపల్లిశ్రీనివాస్ గౌడ్, ఏనుగు స్వామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న అయ్యప్ప స్వాముల పాదయాత్ర

సిరిసిల్ల బ్యూరో, అక్టోబర్ 14, ప్రభాతవార్త :



సిరిసిల్ల నుంచి భయలుదేరిన అయ్యప్ప స్వాముల పాదయాత్ర కొనసాగుతుంది. గత నెల 15న సిరిసిల్ల పట్టణంలోని శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప ఆలయం నుంచి గురుస్వామి రాచ విద్యాసాగర్ ఆద్వర్యంలో శబరిమలకు పాదయాత్రగా స్వాములు భయలుదేరి వెళ్ళారు. సుమారు రోజుకు 20 కిలోమీటర్ల చొప్పున పాదయాత్ర కొనసాగిస్తున్నారు. శుక్రవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అనంతపూర్ జిల్లాలోని ఉల్లికల్లు గ్రామానికి చేరుకుంది. ఇప్పటి వరకు 600 కిలోమీటర్ల దూరం నడుచుకుంటూ వెళ్ళారు. ఉల్లికల్లు గ్రామంలోని ఆలయంలో సిరిసిల్లకు చెందిన కూన సురేష్, రాజేందర్‌లు మాలలు దరించారు. మరో నెల రోజుల పాటు పాదయాత్ర కొనసాగించి శబరిమలకు చేరుకోనున్నారు. .

## నామినేషన్ కార్యక్రమానికి కోరుట్ల నియోజకవర్గ టిజెఎస్ నాయకులు

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :



మునుగోడు నియోజకవర్గం ఉప ఎన్నిక నామినేషన్ ప్రక్రియను కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జి కంతి మోహన్‌రెడ్డి నాయకత్వంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివెళ్ళారు. అభ్యర్థి పల్లె వినయ్‌కుమార్ పార్టీ అధ్యక్షుడు కోదండరాంతో కలిసి కార్యకర్తలతో భారీగా ర్యాలీగా వెళ్ళి నామినేషన్‌ను సమర్పించారు. జనసందోహాన్ని ఉద్దేశించి కోదండరామ్ మాట్లాడుతూ మార్పు కోసం ప్రజాస్వామ్య పరిరక్షణ, అమరుల ఆశయ సాధన కోసం జనసమితి పార్టీ అభ్యర్థి పలె ్ల వినయ్‌కుమార్ ఆధిక మెజార్టీతో గెలిపించాలని మునుగోడు ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జి కంతి మోహన్‌రెడ్డి, జిల్లా టిజెఎస్ పార్టీ అధ్యక్షుడు చుక్క గంగారెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎలుక కమలాకర్, జిల్లా కార్యదర్శి చింతకుంట శంకర్, రెబ్బటి మల్లయ్య యాదవ్, వన్నెల శశి, పార్టీ మీడియా రాష్ట్ర నాయకులు తరుణ్, గంగప్రసాద్‌లు, తదితరులు పాల్గొన్నారు.

## జ్యోతిబాపూలే పాఠశాలలను ప్రారంభించిన ఎమ్మెల్యే

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



మహాత్మా జ్యోతిబాపూలే పాఠశాలను మెట్‌పల్లిలో ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 33 పాఠశాల ఏర్పాటు చేయగా అందులో నియోజకవర్గానికి ఈ పాఠశాలను కేటాయించినందుకు సిఎం కెసిఆర్‌కి, బిసి శాఖ మంత్రికి, జిల్లా మంత్రికి ధన్యవాదాలు తెలిపారు. ఇట్టి పాఠశాల ఏర్పాటు చేయడం వల్ల నియోజకవర్గంలోని పేద విద్యార్థులందరికి చాలా ఉపయోగపడుతుందన్నారు. ఉపాధ్యాయులందరూ విద్యార్థులకు మెరుగైన విద్యను పిల్లలకు అందించాలని కోరారు. 5వ తరగతి నుండి 7వ తరగతి వరకు తరగతులు నిర్వహిస్తారాని వచ్చే సం. నుండి మళ్ళీ అప్డేట్ అవుతుందని ప్రస్తుతం 93 అడ్మిషన్‌లు జరిగాయన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర ్సన్ రాణవేని సుజాత సత్యనారాయణ, వైస్‌చైర్మెన్ బోయినపల్లి చంద్రశేఖర్‌రావు, కౌన్సిలర్లు, టిఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నాటుసారాయి తయారీ, అమ్మకాలపై ఎక్సైజ్ దాడులు

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :



మెట్‌పల్లి ఎక్సైజ్ సర్కిల్ పరిధిలోని మెట్‌పల్లి మండలం లోని పలు గ్రామాలలో నాటు సారాయి తయారీ, అమ్మకాలపై ఎఇఎస్ జగిత్యాల డి.చంద్ర భాను నాయక్ ఆధ్వర్యంలో మెట్‌పల్లి ఎక్సైజ్ స్టేషన్, డిటిఎఫ్ జగిత్యాల అధికారులు నిర్వహించిన సంయుక్త దాడులలో కెసిఆర్ తండా, ఎఎస్ఆర్ తండా, ఆత్మనగర్ గ్రామాలకు చెందిన ముగ్గురిపై నాటుసారాయి అమ్ముతున్నట్లు గుర్తించి, కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సిఐ ఎం.రాధ తెలిపారు. ఇట్టి దాడుల్లో సుమారు 14లీటర్ల నాటుసారాయి స్వాధీనం చేసుకుని, 100 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసినట్లు తెలిపారు. అలాగే ఎక్సైజ్ సిఐ ఎం.రాధ మాట్లాడుతూ ఎవరైనా నాటుసారాయి తయారీ, రవాణా, అమ్మకాలు జరుగుతున్నట్లు తెలిస్తే మాకు సమాచారం అందించి నాటుసారాయి అరికట్టేందుకు ప్రజలు సహకరించాలని కోరారు. ఇట్టి దాడుల్లో మెట్‌పల్లి స్టేషన్, డిటిఎఫ్ ఆధికారులు ఎస్.ఆశోక్‌కుమార్, ఎస్.సమ్మయ్య, ఎం.ఎ.మజిద్, సిబ్బంది, హెచ్‌సి జాన్సన్, కానిస్టేబుల్స్ రాంచందర్, రవి, ఆఫ్రోజ్, గట్టయ్య, చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ చట్టం ప్రకారమే పన్నులు

**- భూమి వ్యాల్యుయేషన్ ప్రకారం విధింపు**

**- కొలతల్లో వ్యత్యాసం ఉంటే సవరణకు అవకాశం**

**- మున్సిపల్ కమీషనర్ శాంతికుమార్**

చొప్పదండి ప్రభాతవార్త



ప్రభుత్వం రూపోందించిన మున్సిపల్ చట్టం ప్రకారమే మున్సిపల్ అధికారులు పన్నులు వసూలు చేస్తున్నారని మున్సిపల్ కమీషనర్ పి. శాంతికుమార్ అన్నారు. ఈ మేరకు మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. చొప్పదండి పట్టణంలో ఆరువేల ఆరువందల ఏడు నివాస గృహాలు ఉన్నాయని, వాటిలో 4,316 ఇండ్లు లాగిన్ అయ్యాయని తెలిపారు. 624 ఇండ్లు శిథిలావస్థలో ఉన్నాయని, 3,116 ఇండ్లకు పన్ను విధించాల్సి ఉందని తెలిపారు. శిథిలావస్థలో ఉన్న స్థలంలో మళ్లీ గృహాలు నిర్మించుకున్నట్లయితే నిబంధనల ప్రకారం కోలతలు వేసి పన్నులు వసూలు చేస్తామని అన్నారు. ప్రభుత్వం రూపోందించిన భువన యాప్ ప్రకారం ఆన్‌లైన్‌లో పన్నులు నమోదు అవుతాయని అన్నారు. నివాస వాణిజ్య సముదాయాలకు స్థలం వ్యాల్యుయేషన్ బట్టి పన్నులను విధిస్తామని అన్నారు. ఆర్‌సిసి గ్రౌండ్‌ఫ్లోర్‌కి ఒక ఎస్‌ఎఫ్‌టికి రూ.1016లు, మొదటి అంతస్తుకుం రూ.759లు, 2వ అంతస్తు ఆపైన వాటికి రూ.809లు, రేకులషెడ్డు లాంటి నిర్మాణాలకు 659 రూపాయలు, మట్టిగృహ నిర్మాణాలకు రూ.459లు ఉంటుందని తెలిపారు. తాము విధించే పన్నులలో లైబ్రరీ, డ్రైనేజి, విద్యుత్ తదితర వాటి పన్నులు ఉంటాయని అన్నారు. గత కొద్ది రోజుల నుండి పట్టణంలో పన్నులు ఎక్కువగా వసూలు చేస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయని తాము ప్రభుత్వ నిబంధనల మేరకే పన్నులు వసూలు చేస్తున్నామని అన్నారు. గృహ నిర్మాణం సమీపంలో ఉన్న ఖాళీ స్థలానికి కూడా వ్యాల్యుయేషన్‌ప్రకారం పన్ను చెల్లించాలని అన్నారు. ఇంటిపన్ను ఎక్కువగా వచ్చినట్లు అనుమానాలు ఉంటే తిరిగి కొలతలు వేయించేందుకు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందని తెలిపారు. మున్సిపల్ పన్నుల నుండి వచ్చే ఆదాయం నుండే సిబ్బందికి జీతాలు చెల్లించాలని అన్నారు. పట్టణంలో ప్లెక్సీలు కట్టడానికి మున్సిపల్ శాఖ నుండి తప్పకుండా అనుమతి తీసుకోవాలని అన్నారు. అనుమతి లేని ప్లెక్సీలను తమ సిబ్బంది తొలగిస్తారని అన్నారు. మున్సిపల్ మేనేజర్ డి.ప్రశాంత్ కుమార్, టౌన్‌ప్లానింగ్ సూపర్‌వైజర్ తిరుపతమ్మ, ఇంఛార్జ్ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ పి. రవీందర్, ఇంఛార్జ్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ అంజయ్య, పలువురు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# వాల్ పోస్టర్ అవిష్కరణ

పెగడపల్లి - ప్రభాతవార్త :



మండల కేంద్రంలో ఎల్‌ఎమ్ కొప్పుల స్వచ్ఛంద సంస్థ అధ్వర్యంలో నిర్వహిస్తున్న స్పోకెన్ ఇంగ్లీష్ ఉచిత శిక్షణ వాల్ పోస్టర్‌ను శుక్రవారం ట్రస్ట్ ప్రతినిధులు అవిష్కరించారు. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ గాజుల గంగాధర్, ట్రస్ట్ మండల కన్వీనర్ కుసుమ శంకర్ మాట్లాడుతూ ఎల్‌ఎమ్ కొప్పుల ట్రస్ట్ అధ్వర్యంలో ఉచిత స్టడి మెటీరియల్, స్పోకెన్ ఇంగ్లీష్ ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారస్తులు, గృహిణులు స్పోకెన్ ఇంగ్లీష్ నేర్చుకోవాలనే ఆసక్తి ఉన్న ధర్మపురి నియోజకవర్గ ప్రజలు సద్వియోగం చేసుకోవాలన్నారు. ఆసక్తి గల వారు ఈ నెల 20 లోపు ధరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మేరుగు శ్రీనివాస్, టిఆర్‌ఎస్ మండల యూత్ అధ్యక్షులు స్లోలేటి సంతోష్, మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ షకీల్, నాయకులు తోట మహేంధర్, దావుల దేవయ్య, మునీంధర్ తదితరులు ఉన్నారు.

# వైద్యానికి మెడిపల్లి సత్యం చేయూత

చొప్పదండి ప్రభాతవార్త



చొప్పదండి పట్టణానికి చెందిన సిఎస్ఐ చర్చి పాస్టర్ జున్ను ప్రసాద్, రోజ దంపతుల కుమారునికి ఆరోగ్యం బాగులేదని తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ చొప్పదండి నియోజక వర్గ ఇంఛార్జ్ మేడిపల్లి సత్యం చలించి ఆర్థిక చేయూతను అందించారు. ఈ మేరకు వారి కుమారుని వైద్యం కోసం పదివేల రూపాయల నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కొమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, పట్టణకాంగ్రెస్ అధ్యక్షులు ముద్దం తిరుపతిగౌడ్, కౌన్సిలర్లు కొట్టె అశోక్, పెరుమాండ్ల మానస గంగయ్య గౌడ్, నాయకులు పురం రాజేశం, గుర్రం రమేష్ గౌడ్, సంబోజి సునిల్, కునమల్ల రాజశేఖర్, బండారి అకిల్ గౌడ్, పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# వాటర్ ప్లాంట్లు ప్రారంభం

పెగడపల్లి - ప్రభాతవార్త



మండలంలోని నామాపూర్, దోమలకుంట గ్రామాలలో మానోస్ యూనిదాస్ సంస్థ వారి ఆర్థిక సహాయంతో ఫాతిమానగర్ అడోరేషన్ సొసైటి అధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్లను శుక్రవారం సర్పంచ్‌లు కరుణాకర్ రెడ్డి, బాలసాని నిహారిక శ్రీనివాస్‌లతో కలిసి సంస్థ ప్రతినిధులు ప్రారంభించారు. సంస్థ అధ్వర్యంలో నర్సింహునిపేటలో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్‌ను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. సంస్థ ప్రతినిధులను ఆయా గ్రామాల సర్పంచ్‌లు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నర్సింహునిపేట సర్పంచ్ నెరువట్ల బాబుస్వామి, సంస్థ ప్రతినిధులు మదర్ అనీస్, సిస్టర్ ప్రీతి, సిస్టర్ దీప్తి, మర్రి మల్లేశం, నరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఆరుణ, రమేష్, పద్మ, సరిత పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు పరామర్శ

పెగడపల్లి - ప్రభాతవార్త :



మండలంలోని సుద్దపల్లి, మద్దులపల్లి గ్రామాలలో ఇటీవల మృతి చెందిన కుటుంబాలను శుక్రవారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గజ్జెల స్వామి పరామర్శించారు. మద్దులపల్లి గ్రామంలో వారంరోజుల క్రితం మరణించగా, దీకొండ బక్కయ్య, అజ్మీరా అంజనేయులు నాయక్, సుద్దపల్లి గ్రామంలో అనవేని పోచయ్య, శ్రీరామ్ నర్సయ్య మరణించగా వారి కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సంజీవ్, బలరాంరెడ్డి, సత్తిరెడ్డి, బీరయ్య, స్వామి, ఆశయ్య, అంజన్న, జీవన్‌రెడ్డి, మల్లారెడ్డి, కొమురయ్య, సత్తయ్య పాల్గొన్నారు.

# వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



గ్లోబల్ హ్యాండ్ వాష్ డేను పురస్కరించుకొని సింగరేణి ఆర్జీ 2 పరిధిలోని సిఇఆర్ క్లబ్‌లో శుక్రవారం డాక్టర్ పద్మ సేవా మహిళలకు, కాలనీ మహిళలకు వ్యక్తిగత పరిశుభ్రతపై శుక్రవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆర్జీ 2 సేవా అధ్యక్షురాలు సవితా మనోహర్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ పద్మ అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి రాజేంద్ర ప్రసాద్, సీనియర్ పర్సనల్ అధికారి శ్రీనివాస్, సేవా మహిళలు, యైటింక్లయిన్‌కాలనీ, పోతనకాలనీ మహిళలున్నారు.

# ప్రజాభిప్రాయ సేకరణ ఏర్పాట్ల పరిశీలన

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



నవంబర్ 3న నిర్వహించనున్న జిడికె 7ఎల్ఇపి మైన్ ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం ఏర్పాట్లపై శుక్రవారం సింగరేణి ఆర్జీ 2 జిఎం ఎ.మనోహర్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఆయన వెంట ప్రాజెక్ట్ అధికారి శ్రీనివాస్ రెడ్డి, ఏరియా ఇంజనీర్ రాధాక్రిష్ణ రావు, డిజిఎం వర్క్‌షాప్ ఎర్రన్న, డిజిఎం సివిల్ ధనుంజయ, పర్యావరణాధికారి రాజారెడ్డి, గ్రూప్ ఇంజనీర్ చంద్రశేఖర్, సీనియర్ సెక్యూరిటీ అధికారి పివి.రమణ తదితరులున్నారు.

# ఎస్ఆర్ఎఫ్ ఫౌండేషన్ కరస్పాండెంట్లకు అవార్డులు

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని హైదరాబాద్ నాంపల్లిలోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయంలో రాష్ట్రంలోని పలువురు కరస్పాండెంట్లకు, ఉపాధ్యాయులకు శ్రీనివాస రామాంజనేయం ఫౌండేషన్ పెద్ద ఎత్తున సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా నుంచి పలువురితోపాటు యైటింక్లయిన్‌కాలనీ స్పందన మోడల్ స్కూల్ కరస్పాండెంట్ పాశం ఓదెలు యాదవ్ గురువారం రాత్రి హోం శాఖ మంత్రి మహమూద్ అలీ, తెలంగాణ రాష్ట్ర తొలి స్పీకర్, ఎమ్మెల్సీ మధుసూదన చారి చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. వీరికి అవార్డులు రావడం పట్ల రాష్ట్ర ట్రస్మా అ ధ్యక్షులు యాదగిరి శేఖర్ రావు, కరీంనగర్ ట్రస్మా అధ్యక్షులు సంజీవ రెడ్డి, లక్ష్మారెడ్డి వారి వారి పాఠశాలల ఉపాధ్యాయ బృందాలు అభినందనలు తెలిపారు.

# ఐఎంఎ రాష్ట్ర ఉపాధ్యక్షుడికి సన్మానం

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :

ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన పట్టణానికి చెందిన పిల్లల డాక్టర్ గంగాసాగర్‌ను వంజర సంఘం జిల్లా అధ్యక్షుడు బొమ్మెన శంకర్ స్వగ్రామానికి ఆహ్వానించి శుక్రవారం శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వంజరి సంఘం జిల్లా అధ్యక్షుడు బొమ్మెన శంకర్, లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు కట్కం రాకేష్, నర్సింగరావు, శ్రీనివాసరావు, మాటేరి రంజిత్‌కుమార్, మహిపాల్, దొంతుల పవన్, నారాయణ, అజిత్, వాజిద్, ఏర్నాథ్, పాల్గొన్నారు.

# మత్స్యకారులకు అండగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం

- తెలంగాణ సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం

- జమ్మికుంట నాయిని చెరువులో చేప పిల్లలను వదిలిన ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి

**జమ్మికుంట, ప్రభాత వార్త:** మత్స్యకారుల కుటుంబాలను ఆర్థికంగా బలోపేతం చేయడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. శుక్రవారం జమ్మికుంట పట్టణంలోని నాయిని చెరువులో రాష్ట్ర ప్రభుత్వం 100 శాతం సబ్సిడీతో ఇస్తున్న చేప పిల్లలను జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి జమ్మికుంట నాయిని చెరువులో వదిలిపెట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కరీంనగర్ జడ్పి చైర్పర్సన్ కనుమల్ల విజయ గణపతి, ఎస్సి కార్పొరేషన్ చైర్మన్ బండా శ్రీనివాస్, కరీంనగర్ కేడిసిసి బ్యాంక్ వైస్ చైర్మన్ పింగిళి రమేష్, జమ్మికుంట జడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యాం, జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ టంగుటూరి రాజ్‌కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని కులాలను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ప్రతి కులాన్ని పరిగణలోకి తీసుకుని వారి కుల వృత్తులను ప్రోత్సాహిస్తూ వస్తుందని అన్నారు. జమ్మికుంట నాయిని చెరువులో సుమారు లక్ష చేప పిల్లలను ఎమ్మెల్సీ చేతుల మీదుగా వదిలిపెట్టారు. తెలంగాణ సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం అన్నారు. జమ్మికుంట మార్కెట్ కమిటి ఆధ్వర్యంలో మండలంలోని వావిలాల గ్రామంలో నిర్మించిన మార్కెట్ యార్డ్ ప్రహరీ గోడను ప్రారంభించారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా సిఎం కేసీఆర్ పనిచేస్తున్నారని అన్నారు. మున్సిపల్





చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు మాట్లాడుతూ....మత్స్యకారుల జీవనోపాధి చేపల పెంపకం అని వాటిని పట్టుకుని జీవించడమే లక్ష్యంగా వారు ఉన్నారని, వారి ఆర్థిక అభివృద్ధి కొరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 100 శాతం సబ్సిడీతో చేప పిల్లలను మత్స్యకారులకు ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుని చేపల పెంపకం కార్యక్రమాన్ని చేపడుతుందని దీనిని మత్స్యకారులు సద్వినియోగం చేసుకుని జీవనోపాధి పొందాలని అన్నారు. అనంతరం కేడిసిసి బ్యాంక్ వైస్ చైర్మన్ పింగిళి రమేష్ ముదిరాజ్ మాట్లాడుతూ.... గ్రామాలలో ఐకెపి కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి వడ్లు ఎలా కొంటున్నామో, రానున్న రోజుల్లో ఫిషరీస్ కార్పొరేషన్ ద్వారా గ్రామ గ్రామాన చేపలు కొనే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకునే విధంగా ఏర్పాట్లు చేస్తున్నారని ఆయన అన్నారు. అలాగే మత్స్యకారులకు వాహనాలను కూడా ఏర్పాటు చేసి చేపలను మార్కెటింగ్ చేసేందుకు అనుకూలంగా ఉండే విధంగా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మున్సిపల్ కమీషనర్ సమ్మయ్య, తహశీల్దార్ బండి రాజేశ్వరి, ఫిషరీస్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ విజయ, కిరణ్, ఇంతియాజ్, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దేశిని కోటి, జమ్మికుంట మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ పొనగంటి మల్లయ్య, పిఏసిఎస్ చైర్మన్ పొనగంటి సంపత్, కొత్తపల్లి మాజీ సర్పంచ్ బొద్దుల రవీందర్, కౌన్సిలర్లు దయ్యాల శ్రీనివాస్, పాతకాల రమేష్, రావికంటి రాజ్‌కుమార్, జుగురు సదానందం, మేడిపల్లి రవీందర్, వావిలాల గ్రామ సర్పంచ్ జక్కన్న శ్రీలత సత్యం, ఎంపిటిసి మర్రి మల్లేశం పాల్గొన్నారు.

## రూ.399కే రూ.10 లక్షల ప్రమాద భీమా

- తపాలా శాఖ అసిస్టెంట్ పోస్టల్ - సూపరింటెండెంట్ జి.కిరణ్ రెడ్డి

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** తపాల శాఖలో రూ.399కే రూ.10 లక్షల ప్రమాదభీమా సౌకర్యం కల్పిస్తున్నట్లు జగిత్యాల పోస్టల్ అసిస్టెంట్ సూపరిండెంట్ జి.కిరణ్ రెడ్డి తెలిపారు.శుక్రవారం ఆయన జిల్లా కేంద్రంలోని తపాలా శాఖ ప్రధాన కార్యాలయంలో అవగాహన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ తపాలా శాఖ,పోస్ట్ పేమెంట్ బ్యాంకు ద్వారా నిర్వహిస్తున్న ఈ ప్రమాద బీమా పాలసీ ద్వారా తక్కువ ప్రీమియంతోనే ఎక్కువ బీమా సౌకర్యం కల్పిస్తున్నట్లు వెల్లడించారు.ప్రతి ఒక్కరూ అతి తక్కువ ప్రీమియానికే 10 లక్షల ప్రమాద భీమా సౌకర్యంపొంది తమ కుటుంబానికి రక్షణగా నిలవాలని అన్నారు.18 నుండి 65 సంవత్సరాల వరకు వయస్సు గలవారు ఈ పాలసీకి అర్హులన్నారు.ఈ పాలసీ ద్వారా ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.10 లక్షలు,ప్రమాదవశాత్తు పూర్తి శాశ్వత వైకల్యం సంభవిస్తే రూ.10 లక్షలు,ప్రమాదవశాత్తు అంగచ్ఛేదనం,పక్షవాతం కవరేజ్ రూ.10 లక్షలు భీమా వర్తించనున్నట్లు తెలిపారు. ప్రమాదాలను గురైనప్పుడు ఇన్ పేషెంట్ వైద్య ఖర్చులు రూ.60 వేలు లేదా వాస్తవ క్లైమ్ ఏది తక్కువ అయితే అది,ప్రమాదాలకు గురైనప్పుడు ఔట్ పేషంట్ వైద్య ఖర్చులు రూ.30 వేలు వరకు వాస్తవ క్లెయిమ్ ఏది తక్కువ అయితే అది లభించనుందన్నారు. విద్య ప్రయోజనం గరిష్టంగా అర్హత ఉన్న ఇద్దరు పిల్లలకు ఒక లక్ష రూపాయలు లేదా అసలు ఖర్చులు ఏది తక్కువ ఉంటే అది వర్తిస్తుందన్నారు.ఆసుపత్రిలో రోజువారి ఖర్చులకు 10 రోజుల వరకు రోజుకు రూ.1000,కుటుంబ రవాణా ఖర్చులకు 25 వేలు,అంత్యక్రియల కొరకు 5 వేలు లభిస్తాయని అన్నారు. ఈ సమావేశంలో వినియోగదారుల,తపాలా సిబ్బంది, ఎమ్ఓలు,ఎస్పీ శ్రీనివాస్, రాజు తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి

- విధులల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

- జగిత్యాల మున్సిపల్ చైర్‌పర్సన్ డా.భోగ శ్రావణిప్రవీణ్

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** విధుల్లో నిర్లక్ష్యం వహించిన అధికారులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని జగిత్యాల మున్సిపల్ చైర్‌పర్సన్ డా.భోగ శ్రావణిప్రవీణ్ పేర్కొన్నారు.శుక్రవారం పురపాలక సంఘ కార్యాలయంలో పురపాలక అధ్యక్షురాలు డా.భోగ శ్రావణిప్రవీణ్ అధ్యక్షతన కార్యాలయంలోని అన్ని విభాగముల అధికారులతో,సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఇట్టి సమీక్షా సమావేశం యందు కార్యాలయ విభాగ అధికారుల పనితీరుపై ఆగ్రహం వ్యక్తం చేసిన మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రావణి,కమిషనర్ గోపు గంగాధర్.విధులలో నిర్లక్ష్యం వహిస్తే సహించబోమని,కార్యాలయ పనివేళల్లో అన్ని విభాగాలలో అధికారులు ,సిబ్బంది అందరు అందుబాటులో ఉంటూ పట్టణ ప్రజలకు ఆటంకం కలగకుండా చూడాలన్నారు.వారికి మర్యాద పూర్వకంగా సమాధానాలు తెలుపుతూ వారి యొక్క సమస్యలను పరిష్కారం చేసే దిశగా కృషి





చేయాలని దిశ నిర్దేశం చేశారు.ఒకవేళ అధికారులు,సిబ్బంది ప్రవర్తనలో మార్పు రానియెడల వారిని సహించబోమని అన్నారు.ముఖ్యంగా అత్యవసర సేవలు అయిన పారిశుద్ధ్యం ఇంటింటా తడి,పొడి చెత్త సేకరణ,పట్టణ ప్రజలు డెంగ్యూ భారీన పడుతున్నందున అన్ని వార్డులల్లో నీటి నిలువలు లేకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేయిస్తూ ఆయిల్ బాల్స్,మాలాథియన్ స్ప్రేయింగ్,ఫారింగ్ చేయించడం,మురికి కాలువలు శుభ్రం చేయిస్తూ బ్లీచింగ్ పౌడర్ చల్లించడం,నీటి సరఫరా,వీధీ దీపముల నిర్వహణలో ఎలాంటి అంతరాయాలు లేకుండా ప్రణాళికతో చేపట్టుటకు ఆదేశించారు.రెవిన్యూ కలెక్షన్ సిబ్బంది అందరూ ఆస్తి పన్ను,పాత బకాయిలు ఉన్నవారితో (ఓటిఎస్) పూర్తిగా మార్చి 2022 వరకు 90% వడ్డీ మాఫీతో తేది 31-10-2022 లోగ 100% బకాయిల వసూలు చేయుటకు ఆదేశించారు.ఇట్టి సమావేశంలో డిప్యూటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జె.రాజేశ్వర్,టిపిఓ ప్రవీణ్,టిపిఎస్ బి.శ్యామ్‌సుందర్,మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్లు జి.శరణ్‌తేజ,ఏ.అనిల్,సానిటరీ ఇన్స్పెక్టర్ బాల ఎల్లం,మెప్మా ఎఓ శ్రీనివాస్‌గౌడ్,బిల్ కలెక్టర్లు,ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా 53వ వార్షిక రక్షణ పక్షోత్సవాలు



**గోదావరిఖని, ప్రభాతవార్త:** సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని జిడికె 1, 3వ గనిలో 53వ వార్షిక రక్షణ పక్షోత్సవాలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా జిఎం క్వాలిటీ రామగుండం రీజియన్, కన్వీనర్ కె.వెంకటేశ్వర్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా రక్షణ జెండాను ఆవిష్కరించారు. ఉద్యోగులచే రక్షణ ప్రతిజ్ఞ చేయించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్షణ వారోత్సవాలు సింగరేణి వ్యాప్తంగా ఈ నెల 14 నుంచి 28 వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. తదనంతరం రక్షణ కమిటీ సభ్యులు గనిలోకి దిగి అక్కడరక్షణకు సంబంధించి ఏ విధమైన జాగ్రత్త చర్యలను చేపట్టారో పరిశీలించారు. రక్షణపై ఎంత అవగాహన ఉందో ఈ సందర్భంగా కార్మికులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఏరియా ఇన్‌ఛార్జి జిఎం బానోతు సైదులు, టిబిజికెఎస్ ఉపాధ్యక్షులు గంగ్ర దామోదర్ రావు, గ్రూప్ ఇంజనీర్ ఓదెలు, మెనేజర్ రమేష్‌బాబు, ఫిట్ సెక్రటరీ సుంకరి నారాయణ, సంక్షేమాధికారి హనుమంత రావు, రక్షణ కమిటీ మెంబర్స్ వి.శ్రీనివాస్, మురళీక్రిష్ణ, శ్రీనివాసులు, ఓం ప్రకాష్, అమర్నాథ్ రెడ్డి, సత్యనారాయణ, శ్రీనివాస్, అధిక సంఖ్యలో ఉద్యోగులున్నారు.

## పట్టణ ప్రగతి ద్వారా రాష్ట్ర స్థాయిలో రెండవ స్థానం

- సిరిసిల్ల మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళా చక్రపాణి

**సిరిసిల్ల బ్యూరో, అక్టోబర్ 14, ప్రభాతవార్త :** మంత్రి కెటిఆర్ పట్టణ ప్రగతి కార్యక్రమం ద్వారా మున్సిపాలిటీకి ప్రత్యేక నిధులు కేటాయించడంతో పారిశుద్య నిర్వహణలో స్వచ్ఛ సర్వేక్షన్ 2022లో జాతీయస్థాయిలో, రాష్ట్ర స్థాయిలో రెండవ స్థానంలో నిలవడం జరిగిందని మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళా చక్రపాణి అన్నారు. శుక్రవారం పట్టణంలోని సినారె కళా మందిరంలో చైర్‌పర్సన్ కళా ఆద్యతక్షన స్వచ్ఛ సర్వేక్షన్ 2023లో బాగంగా స్వచ్ఛత నియమాలు, చెత్తను వేరు చేయడంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ మాట్లాడుతూ పట్టణ, పల్లె ప్రగతి కార్యక్రమాలతోనే జాతీయ స్థాయిలో స్వచ్ఛత విషయంలో తెలంగాణ అగ్రస్థానంలో నిలిచిందన్నారు. పట్టణంలోని ప్రతి వార్డులో స్వచ్ఛతకు అధిక ప్రాదాన్యతనిచ్చి పాలకవర్గ సభ్యులు, కమిషనర్‌లు ప్రజలకు అవగాహన కల్పించేందుకు అనేక కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు. స్వచ్ఛత కార్యక్రమాలు విజయవంతం అయ్యేలా పనిచేసిన మున్సిపల్ అధికారులకు, సిబ్బందికి ప్రధానంగా పారిశుద్య కార్మికులకు కృతజ్ఞతలు తెలిపారు. మున్సిపాలిటీకి వచ్చిన అవార్డులతో మరింత బాద్యత పెరిగిందని మన పట్టణంలో చెత్తను తడి చెత్త, పొడి చెత్త, హానికరమైన చెత్తగా వేరువేరుగా పారిశుద్య కార్మికుల ద్వారా సేకరించడం జగుతుందన్నారు. మంత్రి కెటిఆర్ సిరిసిల్ల పట్టణానినన అన్ని వసతులతో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళుతున్నారని తెలిపారు. స్వచ్ఛ సర్వేక్షన్ 2023లో సిరిసిల్ల మున్సిపాలిటీని మొదటి స్థానంలో నిలపడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిందం కళా పిలుపునిచ్చారు. దుకాణ సముదాయాల ముందు, బహిరంగ ప్రదేశాలలో ఎవరైనా చెతనత పడేస్తే, స్వచ్ఛత నియమాలు పాటించకపోయినా అధికారులు జరిమానాలు విదిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా పారిశుద్య కార్మికులను సన్మానించారు. తడి చెత్తను, పొడి చెత్తను హానికరమైన చెత్తను వేరు చేయాల్సిన అవశ్యకతను తెలియజేస్తూ పోస్టర్‌లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ మంచె శ్రీనివాస్, కౌన్సిలర్‌లు, కో ఆప్షన్ సభ్యులు, అధికారులు , సిబ్బంది, మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# అమ్మను మరిపిస్తున్న అంగన్‌వాడీ కేంద్రాలు

**- అంగన్‌వాడీ సెంటర్లపై ప్రజాప్రతినిధులు దృష్టిసారించాలి - మంథని సిడిపివో పద్మశ్రీ**

**మంథని - ప్రభాతవార్త:** యాంత్రిక జీవనంలో తల్లిదం డ్రులు తమ పిల్లల పట్ల ఎక్కువ సమయం కాని ప్రేమను కాని పంచే పరిస్థితిల్లో లేని తరుణంలో గ్రామాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిరా వ్రహణలో నడుస్తున్న అంగన్‌వాడీ కే ంద్రాలు చిన్నారులకు అమ్మ ప్రేమను మరిపించే విధంగా వారికి అన్నివిధాలుగా అండగా ఉంటూ విద్యాబుద్దులు నేర్పిస్తున్న అంగన్‌వాడీ కేంద్రాల పట్ల రోజు రోజుకు ప్రజల్లో ఆదరణ పెరుగుతుంది. మహిళలకు అంగన్‌వాడీ కేంద్రాలు పుట్టింటిలాగా అన్నివిధాలుగా అండగా ఉంటుంది. వివాహం అయిన తరువాత స్త్రీ గర్భవతి అయిననాటి నుండి డెలివరి తల్లిగా మారేంత వరకు ప్రతి నెల అంగన్‌వాడీ కేంద్రం నుండి వారికి ఫీడింగ్‌తో పాటు పౌష్టికాహారాని ్న అందిస్తుంది. అదేవిధంగా బాలింత సమయంలో వారికి అంగన్‌వాడీ కేంద్రాల నుండి బాలామృతంతో పాటు గుడ్డు, పాలు, పప్పుదినుసులను వారికి అందిస్తుంది. ప్రతి అంగన్‌వాడీ టీచర్ వారి పరిధిలోని బాలింతలకు, గర్భవతులకు, చిన్నారులకు అన్నివిధాలుగా ఆరోగ్యంగా ఉండేవిధంగా వారికి పౌష్టికాహారాన్ని అందిస్తున్నారు. అంగన్‌వాడీ కే ంద్రాల్లో 7నెలల చిన్నారి నుండి 6 సంవత్సరాల చిన్నారుల వరకు చేర్చుకుంటు వారికి ప్రతి రోజు గుడ్డు,పాలు, పౌష్టికాహారం అందించటంతో పాటు ప్రీ స్కూల్ ద్వార వారికి విద్యాబుద్దలు నేర్పిస్తున్నారు. ఆరోగ్యంతో పాటు విద్యను అందించటంతో ప్రథమ పాత్రం అంగన్‌వాడీ కేంద్రాలు పోషిస్తున్నాయి. గతంలో అంగన్‌వాడీ కేంద్రాల పట్ల ప్రజల్లో సరైన అవగాహన లేకపోవటంతో అంగన్‌వాడీ కేంద్రాలపైన గ్రామీణ ప్రాంతాల్లో, పట్టణ ప్రాంతాల్లో ప్రజలు పెద్దగా ఆసక్తి చూపలేదు. ప్రస్తుతం గతంలో కన్నా పూర్తిగా భిన్నంగా అంగన్‌వాడీ కేంద్రాలు మారటంతో పాటు ఆధునికత చోటు చేసుకుంది. గతంలో అంగన్‌వాడీ కేంద్రాల్లో మధ్యాహ్నభోజనం ఏర్పాటు చేయటానికి ఆయాలు ఎంతో కష్టపడాలి ్స వచ్చేది నేడు గ్యాస్ సిలెండర్లద్వార వంటలు చేయటంతో అంగన్‌వాడీ సెంటర్ పరిధిలో పరిశుభ్రత వాతావర్ణం ఏర్పడుతుంది.



**అంగన్‌వాడీ కేంద్రాలపై ప్రజాప్రతినిదులు ప్రత్యేక దృష్టి పెట్టాలి: సిడిపివో టి. పద్మశ్రీ**



మంథని ఐసిడిఎస్ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాలపైన ఆయా గ్రామాలకు చెందిన ప్రజాప్రతినిధులు ప్రత్యేక దృష్టిసారించి అంగన్‌వాడీ కేంద్రాల పనితీరును మరింత మెరుగుపర్చుకునే విధంగా సహాకరించాలని మంథని సిడిపివో టి. పద్మశ్రీ అన్నారు. ఈ మేరకు ఆమె 'ప్రభాతవార్త' తో మాటా ్లడారు. మంథని అంగన్‌వాడీ ప్రాజెక్టు పరిధిలో మంథని మండలంలో 85, ముత్తారంలో 35 రామగిరి లో 48, కమాన్‌పూర్ మండలంలో 28 అంగన్‌వాడీ సెంటర్లు ఉండగా మొత్తం 196 అంగన్‌వాడీ కేంద్రాలు నడుస్తున్నాయని ఆమె తెలిపారు. ప్రతి అంగన్‌వాడీ కేంద్రంలో ఒక టీచర్‌తో పాటు ఆయా ఉంటుందన్నారు. ప్రాజెక్టు పరిధిలో 184 మంది అంగన్‌వాడీ టీచర్లు పనిచేస్తుండగా 12 పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. అదేవిదంగా 150 మంది అయాలు పనిచేస్తుండగా 46పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. వీటి పర్యవేక్షన కోసం ముగ్గురు సూపర్‌వైజర్లు ఉన్నారని మరో నాలుగు సూపర్‌వైజర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని ఆమె తెలిపారు. అదేవిధంగా సిడిపివో పరిధిలో బాలింతలు, గర్భవతులు మొత్తం 1800మంది ఉండగా 7నెలల నుండి 6సంవత్సరాల వయసు ఉన్నచిన్నారులు 8,290మంది ఉన్నారన్నారు. వీరికి ప్రతిరోజు గుడ్డు, పాలు, బాలామృతంతో పాటు పౌష్టికాహారాన్ని రుచికరంగా అందించటం జరుగుతుందనా ్నరు. ఇక్కడికి వచ్చే చిన్నారుల ఆరోగ్యంపట్ల ప్రత్యేక శ్రద్ద చూపటం జరుగుతుందన్నారు ప్రతినెల ప్రతి విద్యార్థి వయసుకు తగ్గ బరువు, ఎత్తు ఉండే విధంగా వారికి అవసరమైయ్యే విధంగా ఫీడింగ్ ఇవ్వటం జరుగుతుందన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలకు ఫీడింగ్ నేరుగా హైదరాబాద్‌నుండి ట్రాన్‌పోర్టుద్వార చేరుతుందన్నారు. అంతా ఆన్‌లైన్లో కనిపిస్తుందన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో తప్ప ఇతర ప్రాంతాల్లో ఇండ్లలో ఫీడింగ్ నిల్వ ఉండనీయటం లేదన్నారు. అలా చేసిన వారిపైన చర్యలు తీసుకుంటామన్నారు. తమ ప్రాజెక్టు పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాలను సూపర్‌వైజర్లతో పాటు తాను పర్యవేక్షణ చేస్తామని విదుల పట్ల నిర్లక్ష్యంగా ఉండేవారిపైన క్రమశిక్షణ చర్యలు తీసుకుంటున్నామని మెమోలు జారీ చేయటం జరుగుతుందన్నారు. ఇంతవరకు ఒకరిని టర్మినేట్ చేయటం జరిగిందనా ్నరు. ఉదయం 9గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు అంగన్‌వాడీ కేంద్రాలు తెరిచి ఉంటాయన్నారు. వీటిని గ్రామాల్లోని ప్రజలు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

# రేషన్ షాప్‌లో తనిఖీలు

**- క్వింటాల్ బియ్యం పైగా వ్యత్యాసం - పది క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత**
**- ఉదాసీనంగా వ్యవహరిస్తున్న ప్రజా పంపిణీ అధికారులు**

**సిరిసిల్ల,ప్రభాతవార్త:** సిరిసిల్ల పట్టణంలోని వెంకంపేటలో బుధవారం రోజు మెర్గు రవి అనే వ్యక్తి ఇంట్లో ప్రజా పంపిణీ బియ్యం పది క్వింటాళ్లు(20 బ్యాగులు) ప్రభుత్వ గన్నీ సంచులతో సహా దొరికాయి. బుధవారం రోజు నమ్మదగిన సమాచారం మేరకు సివిల్ సప్లై డిటి నవీన్, రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ సంతోష్ కుమార్‌లు కలిసి దాడులు నిర్వహించారు. 10 క్వింటాళ్ల బియ్యం స్వాధీనం చేసుకున్నారు. తదుపరి విచారణ నిమిత్తం 20 బ్యాగుల పిడిఎస్ రైస్‌ను ఎల్లంకి సురేష్‌కు చెందిన షాపులో స్వాధీనం చేసుకున్న బియ్యాన్ని భద్రపరిచారు. జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారులు బియ్యం ఎక్కడ నుంచి వచ్చింది ఎవరు తెచ్చి వేశారు. అలాంటి వాటిపై ఎలాంటి విచారణ చేయడం లేదు.



**రేషన్ షాపులో తనిఖీలు...:** సివిల్ సప్లై అధికారులు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ సంతోష్ కుమార్ కలిసి సిరిసిల్ల పట్టణం వెంకంపేటలో ఉన్న ఎల్లంకి సురేష్‌కు చెందిన రేషన్ షాప్ నెంబర్ 19లో తనిఖీలు నిర్వహించారు. మెరుగు రవి అనే వ్యక్తి గతంలో ఎల్లంకి సురేష్ కుచెందిన రేషన్ షాపులోనే పనిచేసేవాడు. అతని ఇల్లు ఎల్లంకి సురేష్ షాప్ వెనకాలే ఉంటుంది. అతని ఇంట్లోనే 10 క్వింటాళ్ల రేషన్ బియ్యం లభించింది. ఒకటో నెంబర్ షాపు బెజవాడ ప్రభాకర్‌కు చెందిన షాపును కూడా ఇతనే నడిపిస్తున్నాడు. అందులో కూడా తనిఖీలు నిర్వహించారు. వేలి ముద్రలు వేసే మిషన్ పనిచేయడం లేదని అధికారులు వేలిముద్రల మిషన్‌ను వెంట



తీసుకెళ్లారు. రేషన్ షాపులో అందులో 86 బ్యాగుల రేషన్ బియ్యం స్టాక్ ఉంది. దాని స్టాక్ బ్యాలెన్స్, అమ్మకానికి ఒక క్వింటాల్ పైన వ్యత్యాసం ఉందని అధికారులు తెలిపారు. అధికారులు కేసు నమోదు చేస్తారో లేదో చూడాలి. ఇంచార్జి రేషన్ షాపును నడిపిస్తున్న వీరు ఇష్టం వచ్చినట్లు దళారులకు లబ్ధిదారుల వద్ద కొనుగోలు చేసి అమ్ముతున్నారు. రేషన్ డీలర్, రేషన్ కారు ్డ లబ్ధిదారుల వద ్ద వేలిముద్రలు వేయించుకొని రూ.10 రూపాయలకు కిలో చొప్పున తీసుకుంటున్నారని సమాచారం. వేరే మరో మధ్యవర్తికి ఇస్తే రూ.12 రూపాయలకు కిలో చొప్పున అమ్ముతున్నారు. గతంలో ఒక రైస్ మిల్ వంద రేషన్ డీలర్‌కు చెందిన కారులోని రేషన్ బియ్యం తరలించి రైస్ మిల్లులో దించుతుండగా దొరికాడు. అతనిపై కేసు కూడా అయింది. నేరుగా లబ్ధిదారుని దగ్గర కొని రేషన్ బియ్యాన్ని మిల్లులో అమ్మితే మంచిగా గిట్టుబాటు అవుతుంది వీరికి. రేషన్ షాపు వారు లబ్దిదారుల వద్ద కొనుగోలు చేసిన బియ్యాన్ని గంటలోపే రేషన్ షాపు నుండి నేరుగా రైస్ మిల్లులోకి లేదా డంప్ చేసే చోటికి కారులో తరలిస్తున్నారు. అధికారులు వచ్చి వీరి వద్ద తనిఖీలు చేసినా వీరి వద్ద స్టాక్ లెక్కలు కరెక్టుగా ఉంటాయి. వీరిపై నిఘా పెట్టాల్సి న అధికారులే చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారని ప్రజలు అంటున్నారు.

# దళితుల ఆర్ధిక అభివృద్దే సిఎం కేసీఆర్ లక్ష్యం

**- మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు**

**జమ్మికుంట, ప్రభాత వార్త:** దళితులు ఆర్ధికంగా అభివృద్ధి చెందడమే సిఎం కేసీఆర్ లక్ష్యమని జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు అన్నారు. తెలంగాణ ప్రభుత్వం పైలెట్ ప్రాజెక్టుగా తీసుకున్న దళిత బంధు పథకం ద్వారా జమ్మికుంట మున్సిపల్ పరిధిలో పాతర్లపల్లి గ్రామానికి చెందిన గందం రాజలక్ష్మి - రాజు శ్రీలక్ష్మి ఫర్నిచర్ అండ్ హోం నిడ్స్ షాప్‌ను మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో దళితులు ఆర్థికంగా అభివృద్ధి చెంది ఆత్మగౌరవంతో బతకాలని సిఎం కేసీఆర్ దళిత బంధు పథకాన్ని ప్రవేశపెట్టారని అన్నారు. దళిత బంధును దళితులు సక్రమంగా వినియోగించుకొని ఆర్ధికంగా అభివృద్ధి చెందాలని ఆయన ఆకాంక్షించారు. సిఎం కేసీఆర్ కృతజ్ఞతగా ఉండాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ దిడ్డి రాము, మాజీ సర్పంచ్ బొద్దుల రవీందర్, పాతర్లపల్లి సర్పంచ్ రాం మల్లయ్య, మధుకర్, శ్రీధర్, నవీన్, కిరణ్, శ్రీకర్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ సంక్షేమ,అభివృద్ధి పథకాలకు ఆకర్షితులై చేరికలు

**- జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్**





**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త:** అభివృద్ధి,సంక్షేమం పక్షానే మునుగోడు ప్రజలు ఉన్నారని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం చౌటుప్పల్ మున్సిపల్ 9వ వార్డు నుండి కొంత మంది బుడిగజంగాల కాలనీ యువకులు మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్ ఆధ్వర్యంలో టిఆర్ఎస్ పార్టీలో చేరగా టిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన వార్డు ఇంచార్జి జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత ముఖ్యమంత్రి కెసిఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి,సంక్షేమంలో దేశంలోనే అగ్రస్థానంలో నిలిపారని అన్నారు.దేశంలో ఎక్కడా లేనివిధంగా 2 వేల పింఛన్లు,పేదింటి ఆడబిడ్డకు కళ్యాణలక్ష్మి ద్వారా లక్ష రూపాయలు అందిస్తున్న ప్రభుత్వం దేశంలో తెలంగాణ మాత్రమేనని అన్నారు.రాష్ట్రంలోని అన్ని చెరువులను మిషన్ కాకతీయలో భాగంగా పూడిక తీసి,కట్టలు బాగుచేసుకోవడం,కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం ద్వారా సైతం రాష్ట్రంలో భూగర్బ జలాలు పెరిగాయని అన్నారు.మిషన్ భగీరథ కార్యక్రమంలో భాగంగా 70 ఏళ్లలో నిర్మించిన ట్యాంకుల కంటే అత్యధిక ట్యాంకులు ఈ ఆరు సంవత్సరాల కాలంలో ముఖ్యమంత్రి నిర్మించారని,ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీరు ఇంటింటికి అందిస్తునామని ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి ప్రజల పక్షాన ధన్యవాదాలు అని అన్నారు.రాష్ట్రంలో విధ్య,వైద్యం,వ్యవసాయంపై ప్రత్యేక శ్రద్ద పెట్టి ఆయా రంగాల అభివృద్ధికి కృషి చేస్తున్నారని ప్రజలకు నాణ్యమైన విధ్యా,వైద్యం కోసం నిధులు మంజూరు చేశారని అన్నారు.గురుకులాలు,మెడికల్ కాలేజ్ మంజూరులో తెలంగాణ దేశానికే ఆదర్మం అని అన్నారు.ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉన్న నాయకునికి మద్దతు ఇవ్వాలని,వేల కోట్ల కాంట్రాక్టర్ల కోసం సొంత లాభం కోసం బిజెపిలో చేరిన వారికి తగిన గుణపాఠం ప్రజలు చెబుతారని అన్నారు.బిజెపి పాలిత ప్రాంతాల్లో తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న ఏ ఒక్క పథకం అయినా అమలు అవుతుందా అని ప్రశ్నించారు.ప్రజలు,మేదావులు ఆలోచన చేయాలని,ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం పాటుపడుతున్న ప్రభుత్వానికి మద్దతు పలకాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బుడిగజంగాల రాష్ట్ర ఉపాధ్యాక్షుడు వి.తిరుమలయ్య,నాయకులు అరుణ్,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా మైన్స్ రెస్క్యూ పోటీలకు

# సింగరేణి టీముల ఎంపిక



**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** సింగరేణి ఆర్జీ 2 ఏరియా మైన్స్ రెస్క్యూ స్టేషన్‌లో ఆల్ ఇండియా పోటీలకు సింగరేణి నుంచి పాల్గొనేందుకు వెళ్లే రెస్క్యూ టీములను కమిటీ సభ్యులు శుక్రవారం ఎంపిక చేశారు. 51వ జోనల్ మైన్స్ రెస్క్యూ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారిలో 16 మందిని ఎంపిక చేసి నవంబర్ 14 నుంచి 18 వరకు రాజస్థాన్, దరిబా మెట్ మైన్స్‌లో జరుగనున్న ఆల్ ఇండియా స్థాయి రెస్క్యూ పోటీలకు పంపించడం జరుగుతుందని తెలిపారు. ఎంపికైన వారిలో కె.అనిల్ కుమార్ (కెప్టెన్)గా వ్యవహరిస్తారని, సభ్యులుగా ఎం.మురళీక్రిష్ణ , బి.సత్యనారాయణ, బి.శ్రావణ్ కుమార్ శ్రీరామ్, డి.ప్రశాంత్ పి.ప్రకాష్, టి.తేజ ఉన్నారని, తెలిపారు. అదేవిధంగా కొత్తగూడెం క్యాప్టెన్‌గా వి.శామ్యూల్ ప్రతాప్ వ్యవహరించగా, సభ్యులుగా సాంబ శివుడు, గుంటి మహేష్, ఎం.క్రాంతి కుమార్, ఆర్.ప్రసన్నకుమార్, ఎన్.సందీప్, ముదాసిర్ అలీ, కె.పూర్ణ చందర్ ఉన్నారు. కార్యక్రమంలో ఎంపిక కమిటీ సభ్యులు ఎస్.వెంకటశ్వర్లు, మాధవ రావు ఉన్నారు.

# గండి లచ్చపేటలో పశువైద్య శిబిరం

*తంగళపల్లి, ప్రభాతవార్త :*

సిరిసిల్ల పట్టణంలోని వ్యవసాయ కళాశాలలో చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరం 4వ రోజులో భాగంగా శుక్రవారం రోజున తంగళపల్లి మండలం గండి లచ్చపేట గ్రామంలో పశుసంవర్ధకశాఖ, సంరక్షణ శాఖ సహకారంతో పశువైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో వెటర్నరీ అసిస్టెంట్ డైరెక్టర్ సంతోష్ గొర్రెలు, మేకలలో వచ్చే సీజనల్ వ్యాధులు వాటి నివారణకు వేసే వివిధ రకాల టీకాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించి, విద్యార్థుల చేత పిపిఆర్ టీకాలను గొర్రెలకు, మేకలకు వేయడం గురించి నేర్పించారు. అలాగే ఎస్సీ కార్పోరేషన్ అసిస్టెంట్ డైరెక్టర్ వినోద్ కుమార్, వైస్ ఎంపీపీ జంగిటి అంజయ్య, గ్రామ సర్పంచ్ లక్ష్మిలు హాజరై లబ్ధిదారులకు గొర్రెల మందులను కిట్లను పంపిణీ చేశారు. అనంతరం సీనియర్ అభ్యుదయ రైతు రాంరెడ్డి హరితవిప్లవ కాలం నుండి ఇప్పటి వరకు వ్యవసాయంలో జరిగిన మార్పుల గురించి విద్యార్థులకు వివరించారు. ప్రస్తుతం రైతులు ఎదుర్కొంటున్న సవాళ్ళను పరిష్కరింప విధంగా మీ పరిశోధనలు ఉండాలని విద్యార్థులకు సూచించారు. ఎస్ఆర్ఆర్ గవర్నమెంట్ డిగ్రీ కళాశాల పూర్వ ప్రధానోపాధ్యాయులు మురళి వాలంటీర్లను ఉద్దేశిస్తూ ఎన్ఎస్ఎస్ యొక్క ఆవిర్భావం, ముఖ్య ఉద్దేశం గురించి, విద్యార్థులు సమాజసేవ ద్వారా వ్యక్తిత్వ వికాసాన్ని అభివృద్ధి చేసుకొని సమాజ సేవలో భాగం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రొగ్రాం కోఆర్డినేటర్స్ డా.జె. రాజేందర్, డా.పి.మాధవి, రావేప్ ఇంచార్జీస్ డా.కె.కనకదుర్గ, డా.ఎం.సంపత్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షుడి జన్మదిన వేడుకలు

*తంగళపల్లి, ప్రభాతవార్త :*

జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షుడు, జిల్లెల్ల గ్రామ సర్పంచ్ మాట్ల మధు జన్మదినాన్ని పురస్కరించుకుని జిల్లెల్ల గ్రామ యువత ఆధ్వర్యంలో తంగళపల్లి మండల కేంద్రంలోని సంతోషిమాత ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి, వృద్ధులకు పండ్లు పంపిణీ చేసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా యువకులు మాట్లాడుతూ సర్పంచ్ మధు రాజకీయంగా మరింత ఎదిగి ప్రజలకు ఎంతో సేవ చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అఫ్రోజ్, బండి శ్రీను, బన్నీ శ్రీకాంత్, బాలసాని శ్రీనివాస్, ప్రశాంత్, బొలుగం రమేష్, నర్రా శ్రీపాల్‌రెడ్డి, గొట్టం సందీప్, దుగ్యాని చెందు, పొన్నం వంశీ, విష్ణు, దుబ్బాక ఆనంద్, చీకోటి రాకేష్, పవన్, రాకేష్, వంశీ, ప్రణయ్, వినయ్, రాజు తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాలల్లో స్వీపర్లు అటెండర్లను నియమించాలి

**- డిటిఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ మెంబర్ బూర సదానందం**

*వేములవాడ, ప్రభాతవార్త :*

ప్రభుత్వ పాఠశాలల్లో స్వీపర్లు అటెండర్లను నియమించాలని డిటిఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ మెంబర్ బూర సదానందం అన్నారు. డిటిఎఫ్ వేములవాడ జోన్ ముఖ్య కార్యకర్తల సమావేశం వేములవాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా బూర సదానందం మాట్లాడుతూ బయోమెట్రిక్‌పైన ఉన్న శ్రద్ధ పాఠశాలలకు కావాల్సిన మౌళిక వసతులు కల్పించడంలో లేదన్నారు. పాఠశాలల్లో స్వీపర్, గంట కొట్టడానికి అటెండర్‌లేని దుస్థితి నేడు తెలంగాణలో ఉందన్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకొని పాఠశాలలో అటెండర్, స్వీపర్లను వెంటనే నియమిం చాలన్నారు. గత ఏడు సంవత్సరాల నుండి ప్రమోషన్లు గానీ బదిలీలు గానీ లేకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. అదేవిధంగా ప్రతి పాఠశాలకు కావాల్సిన మౌలిక వసతులను ఏర్పాటు చేయాలని, పాఠశాలలకు ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా స్కూల్ ఫండ్ ఇవ్వకుండా అనేక కార్యక్రమాలు చేయించడం అనేది ఉపాధ్యాయులపైన భారం మోపడం అవుతుందన్నారు. అనేక సందర్భాల్లో ప్రభుత్వానికి విన్నవించినా పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు. ఉపాధ్యాయులందరూ ఏకమై తమ పాఠశాలలను కాపాడుకోవడానికి తమ హక్కులు సాధించుకోవడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర కౌన్సిలర్ మంగళగిరి చక్రపాణి మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయులందరికీ పెన్షన్ అమలు చేయాలని ఈ మధ్యనే సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వడం జరిగిందని, పెన్షన్ అనేది ఉద్యోగ, ఉపాధ్యాయులకు హక్కు అన్నారు. ఐదు సంవత్సరాల కాలపరిమితి ఉన్న ఎమ్మెల్యే, ఎంపిలే పెన్షన్ తీసుకుంటే 30 సంవత్సరాలు ప్రభుత్వానికి సేవలందించిన ఉద్యోగులు, ఉపాధ్యాయులకు పెన్షన్ ఎందుకు ఇవ్వకూడదని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే పాత పెన్షన్ అమల్లోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. జిల్లా ఉపాధ్యక్షులు వంగ తిరుపతి మాట్లాడుతూ పాఠశాలలో ఉన్న పెండింగ్ సమస్యలను పరిష్కరించాలన్నారు. 317 జీవో వల్ల నష్టపోయిన వారందరకీ న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర కౌన్సిలర్ అంబటి శంకర్ మాట్లాడుతూ అనవసరమైన కార్యక్రమాలు ఉపాధ్యాయులపైన రుద్ది రెగ్యూలర్‌గా జరిగే పాఠశాలలు నడవకుండా చేయడం జరుగుతుందని, దాన్ని దృష్టిలో ఉంచుకొని ఉపాధ్యాయులకు పాఠశాల విద్య తప్ప వేరే కార్యక్రమాలు అప్పగించకూడదని అన్నారు. ఈ కార్యక్రమంలో చందుర్తి, వేములవాడ మండల అధ్యక్ష కార్యదర్శులు దశరథం చక్రపాణి శ్రీనివాస్, దేశెట్టి మల్లేశం, తిరుపతి, పర్శరాములు, దశరథం, మహేష్, సురేష్, మండల కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా పరిషత్ హైస్కూల్‌లో ఎగ్ డే వేడుకలు

*వేములవాడ, ప్రభాతవార్త :*

అంతర్జాతీయ ఎగ్ డే సందర్భంగా ఎస్ఆర్ఆర్ లేయర్ పౌల్ట్రీ ఫార్మర్ అసోసియేషన్ అండ్ ఎస్ఆర్ఆర్ ఎగ్ ట్రేడర్స్ ఆధ్వర్యంలో ప్రభుత్వ జిల్లా పరిషత్ హైస్కూల్‌లో శుక్రవారం కోడిగుడ్లను పంపిణీ చేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి రాజు పాల్గొని విద్యార్థులకు కోడిగుడ్లను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోషకాలు చౌకగా దొరికే ఆహారం ఎగ్ అని, విద్యార్థినీ విద్యార్థులు ప్రతిరోజు తప్పకుండా ఒక ఎగ్ తినాలని సూచించారు. సంపూర్ణ మాంసకృతుల పరంగా చూస్తే ఎగ్ మొదటి స్థానంలో ఉందని, విటమిన్ సి, పీచు పదార్థం ఈ రెండు తప్పించి మిగతా అన్ని పోషకాలు అన్ని విటమిన్లు ఎగ్‌లో ఉంటాయన్నారు. పోషక ఆహార లోపంతో బాధపడే వారు ప్రతిరోజు ఎగ్ తినడం ద్వారా ఆ సమస్యను అధిగమించవచ్చని ప్రతిఒక్కరూ రోజు ఎగ్ తిని ఆరోగ్యంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎగ్ ట్రేడర్స్ అధ్యక్షులు వంగపల్లి రాజిరెడ్డి, ఉపాధ్యక్షులు బోడ భాస్కర్‌రెడ్డి, తాళ్ళపల్లి తిరుపతిగౌడ్, నాగరాజు, ఉడుతల కిరణ్, సామాల వేణు, హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు టీచర్లు తదితరులు పాల్గొన్నారు.



## వడ్ల కొనుగోలు కేంద్రానికి స్థలం చదును

*తంగళపల్లి, ప్రభాతవార్త :*

తంగళపల్లి మండలంలోని చిన్నలింగాపూర్ వడ్ల కొనుగోలు సెంటర్‌కు



పోచమ్మ ఆలయం ఆవరణలో నేరెళ్ల ప్యాక్స్ ద్వారా బ్లెడ్ ట్రాక్టర్‌తో చదును చేశారు. ఈ సందర్భంగా రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని స్థానిక ప్రజాప్రతినిధులు కోరారు. ఈ కార్యక్రమంలో ప్యాక్స్ డైరెక్టర్ మంద నారాయణగౌడ్, సర్పంచ్ అవినాష్, ఎంపిటిసి బైరినేని రాము, వార్డు మెంబర్ శ్యాగ యాదగిరి, పిట్ల రవి, రైతులు పాల్గొన్నారు.

## మునుగోడులో టిఆర్ఎస్ నాయకుల ప్రచారం

*పెగడపల్లి - ప్రభాతవార్త :*

మునుగోడు అసెంబ్లీ ఎన్నికల్లో టిఆర్ఎస్ అభ్యర్థికి మద్దతుగా జగిత్యాల



జిల్లా ధర్మపురి నియోజకవర్గం పెగడపల్లి మండల టిఆర్ఎస్ నాయకులు ప్రచారం చేస్తున్నారు. సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదేశానుసారం శుక్రవారం మునుగోడు నియోజకవర్గం చండూరు మున్సిపాలిటి 6 వార్డులో కౌన్సిలర్ కొన్‌రెడ్డి యాదయ్యతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బండి వెంకన్న, మాజీ మండల ఉపాధ్యక్షులు మాదారపు కర్ణాకర్ రావు, తాజా మాజీ మార్కెట్ డైరెక్టర్లు వెల్మ సత్యనారయణ రెడ్డి, గోలి సంజీవరెడ్డి, నాయకులు ఉమ్మెంతుల భాస్కర్‌రెడ్డి, బోగ లక్ష్మీనారయణ తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల సర్ధార్ సత్రం వైశ్యుల ఆస్తి

**పట్టభద్రుల ఎమ్మెల్సీ టి.జీవన్ రెడ్డి**

**ఎమ్మెల్సీని కలిసిన వైశ్య సంఘం ప్రతినిధులు**

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

జగిత్యాల జిల్లా కేంద్రంలోని సర్ధార్ సత్రం(వైశ్య భవన్)వైశ్యుల ఆస్తి అని మాజీ మంత్రి,కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి పేర్కొన్నారు.శుక్రవారం ఎమ్మెల్సీ పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మంచాల కృష్ణ ఆధ్వర్యంలో సంఘం ప్రతినిధులు ఇటీవల సర్ధార్ సత్రం గురించి వస్తున్న వార్తల నేపథ్యంలో కలిశారు.ఈ సందర్భంగా జీవన్‌రెడ్డివ మాట్లాడుతూ సర్ధార్ సత్రం పట్టణ ఆర్యవైశ్య సంఘం భవనంగా పేర్కొంటూ అది ముమ్మాటికి వైశ్యుల ఆస్తేనని అన్నారు.దీనిలో ఎలాంటి సందేహం లేదని,ఇట్టి విషయంలో గతంలో పూర్తిస్థాయిలో సహకరించి దేవాదాయ, ధర్మాదాయ శాఖ నుండి ప్రత్యేక ఉత్వర్వులు ఇప్పించడం జరిగిందన్నారు .ఉమ్మడి రాష్ట్ర చరిత్రలోనే ప్రథమంగా సర్ధార్ సత్రాన్ని దేవాదాయ శాఖ నుండి విడుదల చేయించడం జరిగిందని తెలిపారు.భవిష్యత్తులోను వైశ్య సంఘ భవన నిర్మాణానికి సహకరిస్తానని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి హామీ ఇచ్చారు.ఎమ్మెల్సీని కలిసిన వారిలో జగిత్యాల వర్తక సంఘం అద్యక్షులు కమటాల శ్రీనివాస్,జగిత్యాల వైశ్య సంఘం అధ్యక్షులు ఎరవెల్లి సురేష్,తదితరులున్నారు.



# జమ్మికుంటలో కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఎల్ఐసి ఏజెంట్ల రెస్ట్ డే

## -- నల్ల బ్యాడ్జీలతో 43వ రోజు కొనసాగిన ఎల్ఐసి ఏజెంట్ల రెస్ట్ డే నిరసనలు

**జమ్మికుంట, ప్రభాత వార్త:**

ఎల్ఐసి ఏజెంట్ల పట్ల కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా ఎల్ఐసి ఏజెంట్లు తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఎల్ఐసి ఏజెంట్లు నల్ల బ్యాడ్జీలు ధరించి మంగళవారం నుండి శుక్రవారం వరకు నాలుగు రోజుల పాటు రెస్ట్ డే నిర్వహించారు. శుక్రవారం రెస్ట్ డే నిర్వహించి ఏజెంట్లు నల్ల బ్యాడ్జీలు ధరించి నిర్వహిస్తున్న నిరసన కార్యక్రమం శుక్రవారం నాటికి 43వ రోజుకు చేరుకుంది. ఇన్సూరెన్స్ రంగంలో దిగ్గజమైన ఎల్ఐసికి పునాదులైన ఏజెంట్లు పసలేని విధానాలతో ప్రస్తుతం రోడ్డు ఎక్కాల్సిన పరిస్థితి దాపురించిందని యూనియన్ నేతలు వాపోయారు. లియాఫీ ఆల్ ఇండియా పిలుపు మేరకు ఎల్ఓ జమ్మికుంట ఆఫీసుల ముందు ఎల్ఐసి ఏజెంట్లు ధర్నా నిర్వహించారు. అందులో భాగంగా జమ్మికుంట ఎల్ఐసి కార్యాలయం ముందు ఎల్ఐసి ఏజెంట్లు నిరసన కార్యక్రమాలు చేపట్టి నినాదాలతో హోరెక్కించారు. డిమాండ్ల సాధన కోసం ఏజెంట్లు చేసిన నినాదాలు మిన్నంటాయి. దీంతో ఐఎల్సి కస్టమర్లు వారి నిరసన కార్యక్రమానికి మద్దతు పలికారు. ఎల్ఐసి ఏజెంట్ల న్యాయమైన డిమాండ్లు ఇవి.... ఏజెంట్ల కమీషన్ తగ్గించకూడదని, పాలసీదారుల జీఎస్టి లోన్ పే తీసివేయాలని, ఏజెంట్ల టర్మ్ఇన్సూరెన్స్ పెంచాలని, ఏజెంట్ల మెడీ క్లైమ్ పెంచాలని, పాలసీదారుల బోనస్‌ను పెంచాలని, ఏజెంట్ల బోనస్‌ను పెంచాలని, ఏజెంట్ల గ్రాడ్యుకేట్ని పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్, జమ్మికుంట లియాఫీ అధ్యక్షులు పంజాల ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి చందుపట్ల నరసింహ రెడ్డి, కోశాధికారి బాలసాని రవీందర్, ఉపాధ్యక్షులు కొండ తిరుపతి, ఎగ్గేటి కుమారస్వామి, మాజీ అధ్యక్షులు ముకిరాల సంపత్ రావు, ఒగ్గు రమేష్, మంచాల రాంబాబు, చంద్రగుప్త, పకిడి మొగిళి, జక్క శ్రీనివాస్, ఏబూసి శ్రీనివాస్, ఒగ్గు కుమారస్వామి, పేరబోయిన రమేష్, ఎల్క దేవాల్ రెడ్డి, ఇతర ఏజెంట్లు తదితరులు పాల్గొన్నారు.



# లక్ష రూపాయల ప్రమాద భీమా చెక్కు పంపిణీ

**జమ్మికుంట, ప్రభాత వార్త:**

ది గాయత్రి కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్, జమ్మికుంట శాఖ ఆధ్వర్యంలో ప్రమాదవశాత్తు మరణించిన గాయత్రి బ్యాంక్ యొక్క ఖాతాదారుడు బత్తుల శ్రీనివాస్ కుటుంబ సభ్యులకి ఒక లక్ష రూపాయల ప్రమాద భీమా చెక్కును అందజేశారు. మృతునికి ది గాయత్రి కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ యందు గల గాయత్రి నిర్భయ సేవింగ్ ఖాతాపై ప్రమాద భీమా సౌకర్యం ద్వారా నామిని అయిన బత్తుల సరోజనకి ఒక లక్ష రూపాయల చెక్కును టిఎస్ఎన్‌పిడిసిఎల్ ఏడిఈ సిహెచ్. రాజేందర్, ఏఈ వి. సురేశ్వరాచారి, జమ్మికుంట బ్రాంచ్ మేనేజర్ కునమల్ల రవీందర్ చేతుల మీదుగా అందజేశారు. అనంతరం బ్రాంచ్ మేనేజర్ కునమల్ల రవీందర్ మాట్లాడుతూ.... వినియోగదారులకు మైక్రో ఏటిఎం, ఏఈపిఎస్ సేవల ద్వారా వినియోగదారులకు చెల్లింపులు చేయడం జరుగుతుందని, తక్కువ వడ్డీకే బంగారు ఆభరణాలపై గ్రాముకు అత్యధికంగా రూ. 3400తో ఋణాలను అందిస్తున్నారని తెలిపారు. రైతులకు వ్యవసాయ ఋణాలను కూడా అందిస్తున్నారని తెలిపారు. జమ్మికుంట పరిసర గ్రామాలలో 21 బ్యాంకింగ్ కరస్పాండెంట్‌లను నియమించారని, తద్వారా పెన్షనర్లు, ఇతర ఖాతాదారులు బ్యాంకింగ్ కరస్పాండెంట్‌ల వద్ద బ్యాంక్ లావాదేవీలను నిర్వహించుకోవచ్చని తెలిపారు. సేవింగ్ ఖాతాలు ప్రారంభించుటకు కావాల్సిన ఫోటో జిరాక్స్‌లను బ్యాంక్ యందు ఉచితంగా అందిస్తున్నామని, వినియోగదారులు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని కోరారు. టిఎస్ ఎన్‌పిడిసిఎల్ ఏడిఈ సిహెచ్. రాజేందర్, ఏఈ వి. సురేశ్వరాచారి మాటాడుతూ.... ఖాతాదారులకి కనీస డిపాజిట్‌తోనే ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పిస్తూ పేద, మధ్య తరగతి వినియోగదారులకు ప్రమాద భీమా కల్పిస్తూ వారికి అండగా ఉండడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. గాయత్రి బ్యాంక్ వినియోగదారుల ఆర్థిక ప్రగతికి సహకారం అందిస్తుందని అభినందించారు. 24 గంటలు ఏటిఏంలలో నగదు అందుబాటులో ఉంచడం ద్వారా జమ్మికుంట పరిసర ప్రాంత ప్రజల నగదు అవసరాలను తిరుస్తుందని అన్నారు.



# ఈనెల 16న ఉచిత యోగ శిక్షణ శిబిరం ప్రారంభం

**జమ్మికుంట, ప్రభాత వార్త:**

ఈనెల 16 ఆదివారం సాయంత్రం నుండి 107వ ఉచిత యోగా శిక్షణ శిబిరం ప్రారంభం కానున్నట్లు యోగా గురు విశ్వనాథ్ గురూజీ తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.... 16న ఆదివారం సాయంత్రం 5 గంటలకు పరిచయ కార్యక్రమం ఆరోగ్య ఐశ్వర్య యజ్ఞంతో జమ్మికుంటలోని వర్ధక సంఘ భవనంలో ఉన్నత ఫలితాలు వచ్చేలా మార్పులు చేయడం వలన పెద్దలు, ప్రజల కోరిక మేరకు సాధకుల ప్రోత్సాహంతో 4వ శిబిరం ప్రారంభమవుతుందన్నారు. ప్రతి రోజు పండ్లు పంపిణీ ఉంటుందని, కూరగాయలు, పండ్ల జ్యూసులు ఇవ్వబడతాయని అన్నారు. ఈ శిక్షణలో ముఖ్యంగా ఆయుర్వేద ఆకులతో, పొడులతో శంఖుప్రక్షాళణ కార్యక్రమం ఉంటుందని, శారీరక, మానసిక ఆరోగ్యానికి చాలా చాలా మంచిదన్నారు. దీని వలన ప్రేగులలో పేరుకుని ఉన్న ఆహార పిండి పదార్థాల మలినం మలమూత్ర ఆశయాల శుద్ధితో పాటు జీర్ణవ్యవస్థ, విసర్జక వ్యవస్థ, నాడీ వ్యవస్థ, అవయవ వ్యవస్థ, హార్మోన్ల బాగుపడుతుందని, రక్తం శుద్ధి జరిగి మెదడు తేలిక అవుతుందని తెలిపారు. మనసు ప్రశాంతం అవుతుందని, గుండె మీద భారం తగ్గుతుందని, ఆరోగ్యంగా పనిచేస్తుందని, ప్రతి మనిషి తేలిక అవుతారని, చైతన్యంగా ఉంటారని, వ్యాయామాలు, ఆసనాలు, సూర్య నమస్కారాలు, ప్రాణయామములు, ధ్యానం, సమాధి సాధన బాగా జరుగుతుందన్నారు. ఆరోగ్యం చాలా వరకు బాగుపడుతుందని, ఆయుష్షు పెరుగుతుందని, ఈనెల 23 వరకు శిక్షణ కొనసాగుతుందని తెలిపారు.



# మృతుల కుటుంబాలకు బియ్యం పంపిణీ

**శంకరపట్నం, ప్రభాత వార్త:**

శంకరపట్నం మండల పరిధీలోని కన్నాపూర్ గ్రామానికి చెందిన నూనె సమ్మయ్య, ముతోజు విఠలాచారిలు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా మృతుల కుటుంబాలను శుక్రవారం బిజెపి పార్టీ మానకొండూరు నియోజకవర్గం ఇంచార్జీ గడ్డం నాగరాజు పరామర్శించి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకుని ఒక్కొక్క కుటుంబానికి 50కిలోల బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వం మృతుల కుటుంబాలను అన్ని విధాల ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు చల్ల అయిలయ్య, కాటం సమ్మిరెడ్డి, పినిరెడ్డి సంపత్ రెడ్డి, జాల రమణా రెడ్డి, నాయిని మల్లయ్య, తాటికొండ సదానందం, నూనె రాజయ్య తదితరులు పాల్గొన్నారు.



# యాదవ హక్కుల పోరాట సమితి గౌరవ అధ్యక్షుడుగా హనుమంతు

**మల్యాల, ప్రభాత వార్త:**

మల్యాల మండలం యాదవ హక్కుల పోరాట సమితి గౌరవ అధ్యక్షుడిగా ముత్యంపేట గ్రామానికి చెందిన తాడుక హనుమంతు యాదవ్‌ని జిల్లా అధ్యక్షుడు ఆదేశాల మేరు నియమించినట్లు మల్యాల మండల యాదవ హక్కుల పోరాట సమితి అధ్యక్షులు సంఘ శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం హనుమంతుకు నియామక పత్రాన్ని అందజేశారు. తన నియామకానికి సహకరించిన జిల్లా ఉపాధ్యక్షులు సంఘ సత్తయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు భగవాన్ యాదవ్‌లకు హనుమంతు కృతజ్ఞతలు తెలిపారు.

# కాంగ్రెస్ అభ్యర్థి పాల్వాయి స్రవంతి నామినేషన్‌కు భారీగా తరలిన జమ్మికుంట కాంగ్రెస్ నాయకులు

**జమ్మికుంట, ప్రభాత వార్త:**

మునుగోడు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పాల్వాయి స్రవంతి శుక్రవారం నామినేషన్ వేస్తున్న సందర్భంగా జమ్మికుంటకు చెందిన కాంగ్రెస్ నాయకులు భారీగా తరలివెళ్ళారు. వారికి కేటాయించిన మునుగోడు మండలంలోని రాత్తుపల్లి గ్రామంలో కాంగ్రెస్ నాయకులతో జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు పత్తి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ప్రజలు నామినేషన్‌కు తరలివెళ్ళడం జరిగింది. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ నియోజకవర్గ నాయకులు మిరుదొడ్డి శ్రీనివాస్, పూదరి శివ కుమార్ గౌడ్, కనుమల్ల రామకృష్ణ, చింతల హరీష్ రెడ్డి, కాంగ్రెస్ కార్యకర్తలుపాల్గొన్నారు.



# కులం పేరుతో దూషించిన వారిపై ఎస్సి, ఎస్టి అట్రాసిటి కేసు నమోదు

**జమ్మికుంట, ప్రభాత వార్త:**

జమ్మికుంట మున్సిపాలిటీ పరిధీలోని ధర్మారం గ్రామంలో ప్రజా దర్బార్ నిర్వహించిన క్రమంలో కులం పేరుతో దూషించారని మోతే అశోక్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సి, ఎస్టి అట్రాసిటి కేసు నమోదు చేసినట్లు జమ్మికుంట సిఐ రామచందర్ రావు తెలిపారు. తీన్మార్ మల్లన్న టీమ్ అని చెప్పుకొని దాసరి మల్లయ్య ఆధ్వర్యంలో కటంగూరి శ్రీకాంత్ రెడ్డి, మేక సుధాకర్ రెడ్డి, పైడిపల్లి అంజయ్యలు ధర్మారంలో ప్రజా కోర్టు పేరుతో పంచాయితీ పెట్టి నన్ను అందరి ముందు తనకు మారపల్లి రఘుపతికి గల భూ వివాదం విషయంలో అవమానకరంగా మాట్లాడి, కులం పేరుతో దూషించి చంపుతానని బెదిరించారని మోతే అశోక్ ఇచ్చినా ఫిర్యాదు మేరకు ఎస్సి, ఎస్టి అట్రాసిటి కేసు నమోదు చేయడం జరిగిందని అన్నారు.

# కొండగట్టు అంజన్న హుండీ ఆదాయం రూ. కోటి 19 లక్షలు

**మల్యాల, ప్రభాత వార్త:**

జగిత్యాల జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి హుండీల ఆదాయాన్ని శుక్రవారం లెక్కించారు. ఈ సందర్భంగా 75 రోజులకు గాను భక్తులు వివిధ కానుక రూపెన అందించిన వాటిలో నగదు ఒక కోటి 19 లక్షల 11వేల 209 ఆదాయం సమకూరినట్లు ఆలయ అధికారులు పేర్కొన్నారు. కాగా మిశ్రమ బంగారం 54 గ్రాములు, మిశ్రమ వెండి ఆరుకిలోల 200 గ్రాములు, విదేశీ కరెన్సీలు 40 సమకూరినట్లు ఆలయ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండగట్టు ఆలయ ఈవో టి. వెంకటేష్, ఎండోమెంట్ కరీంనగర్ అసిస్టెంట్ కమీషనర్ చంద్రశేఖర్, కొండగట్టు ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ మారుతి స్వామి, టెంపుల్ ఇన్స్పెక్టర్ జెమిని శ్రీనివాస్, సూపరిండెంట్ సునీల్, సంపత్‌తో పాటుగా ఫౌండర్ ట్రస్ట్ మెంబర్లు శివ శక్తి సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.



# ఆదిలాబాద్ వార్త





# తెల్ల బంగారం మార్కెట్ ప్రారంభం

ఆదిలాబాద్, ప్రభాతవార్త

జిల్లాను తెల్ల బంగారంగా పిలుచుకునే పత్తి పంట కొనుగోళ్లు శుక్రవారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, ఎమ్మెల్యే జోగురామన్నలు ముఖ్య అతిథులుగా హాజరై వారి చేతుల మీదుగా మార్కెట్‌ను ప్రారంభించారు. తొలి రోజు జగిరిన బహిరంగ వేలంలో మార్కెట్లో సీసీఐ కొనుగోలు తేమ శాతం 8శాతం ఉంటే రూ.6380కాగా ప్రయివేట్ వ్యాపారులు తేమ శాతం 8శాతం ఉంటే రూ.8300 రేటు కలెక్టర్ ఎమ్మెల్యే సాక్షిగా రేటును ఫిక్స్ కావడం జరిగింది. కొనుగోలు ప్రక్రియలు రైతులకు ఎలాంటి అన్యాయం జరగకుండా పూర్తి ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. రైతులకు నష్టం జరుగుతుందని భావిస్తే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని రైతుల సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరించే దిశగా కృషి చేస్తామని కలెక్టర్,ఎమ్మెల్యేలు భరోసా ఇచ్చారు. జిల్లాలో ఈ ఏడాది నాలుగు లక్షల ఎకరాలకుపైగా పత్తి సాగు చేయగా దాదాపు 40 లక్షల క్వింటాళ్ల పత్తి దిగుబడి అవుతుందని అంచనా వేస్తున్నారు. కానీ ఈ సంవత్సరం అకాల వర్షాలు భారీగా కురవడంతో దిగుబడి తగ్గే అవకాశం ఉందని రైతులు భావిస్తున్నారు. అంతర్జాతీయ విపనిని దృష్టిలో ఉంచుకొని మంచి ధర రావాలని కోరుతున్నారు.రైతులు మాత్రం గందరగోళ పరిస్థితుల్లోనే ఉన్నారు.ఈ సారి వర్షాలతో వేసిన పంటలే మూడు, నాలుగు సార్లు విత్తనాలను వేశామని ఇప్పుడు చేతికొచ్చిన పంట కూడా గత మూడు రోజులుగా కురిసిన వర్షానికి భారీ మొత్తంలో రైతుల పంట నష్టపోయారు.సరైన గిట్టుబాటు ధర పెట్టాలని రైతులను అదుకునే బాధ్యత ప్రభుత్వానికి అధికారులదేనని మాకు మద్దతు ధర పెంచాలని రైతులు వాపోతున్నారు.

## రైతులు మాత్రం అసంతృప్తిగా ఉన్నారు..

**- రైతు నాయకుడు కళ్యాణ్ కరుణాకర్‌రెడ్డి, తలమడుగు సర్పంచ్**



ఈ సంవత్సరం రైతులు పంటలు వేసేటప్పుడు వర్షాల వల్లే నష్టపోయారు మళ్లీ పంట చేతికి వచ్చాక విక్రయించేటప్పుడు కూడా వారిని నష్టపోకుండా చూడాలని ఈవర్షాలను చూస్తుంటే తేమ శాతం వల్ల రైతులు నష్టపోయేలా కనిపిస్తున్నారని జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేలు తేమపై సరైన స్పష్టత ఇవ్వకుండా వెను తిరగడం బాధాకరం, ఎడ్లబండిపై వచ్చిన పత్తికి 50శాతం తేమ వచ్చిన ఈ రోజు దాన్ని కేవలం 12తేమతో ధ్రువీకరించి ప్రారంభం కొనుగోలు చేయడానికి ప్రకటించడం బాగుంది, కానీ ప్రతి రోజు కూడా ఇలానే చేయాలని చేస్తేనే ఈ రోజు ప్రారంభించినదానికి గౌరవం దక్కుతుందన్నారు. తేమ పేరుతో దోపిడి చేయడం చాలా బాధాకరమని తేమ శాతాన్ని ఒక్కటే దృష్టిలో పెట్టుకొని కాకుండా రైతులకు మద్దతు ధర కల్పించి రైతులను నష్టపోకుండా చూసి కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వానికే ఉందన్నారు.

# ఆరోపణలు చేసే ముందు ఆత్మవిమర్శ చేసుకోవాలి

**- బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాయల్ శంకర్**

ఆదిలాబాద్, ప్రభాతవార్త



నాపై అవినీతి ఆరోపణలు చేసే ముందు ఆత్మ విమర్శ చేసుకోవాలని బీజేపీ జిల్లా అధ్యక్షులు పాయల్ శంకర్ అన్నారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జోగురామన్న పై మండిపడ్డారు. మచ్చలేని తన రాజకీయ జీవితంపై వేలెత్తి చూపే ముందు ఒక సారి ఆత్మ విమర్శ చేసుకోవాలన్నారు. ప్రజల్లో జోగురామన్న తనకు తగ్గుతున్న మైలేజ్‌ను చూసి జీర్ణించుకోలేక తన ఫ్రస్టేషన్‌ను ఇలా నా మీద ఆరోపణల ద్వారా తగ్గించుకోవడం ఆయనకు అలవాటైందన్నారు. ఐదేండ్లు ఎమ్మెల్యేగా, నాలుగేండ్లు మంత్రిగా పని చేశారని, మరో ఆరు నెల్లో రాజకీయ జీవితం అయిపోతుందని, ఆయన తన రాజకీయ జీవితంలో ఎప్పుడు సమయం దొరికితే అప్పుడు నామీద ఆరోపణలు చేస్తూ తన మీద వస్తున్న దృష్టి మళ్లీస్తున్నారన్నారు. లక్షల రూపాయలు ఎరగా చూపి బీజేపీ నాయకులను బీఆర్ఎస్ వైపు తిప్పుకొని కేసీఆర్ పనులను ఆకర్షితులై పార్టీలో చేరారని బుకాయిస్తున్నారు, వాళ్లతో జరిపిన ఒప్పందాల ఆడియో టేపులు బయట ఎత్తమంటావా, కోర్టు చనాక బ్యారేజ్ అనుమతుల కోసం మంత్రి తమ్ముడితో జరిగిన ఒప్పందాల సమావేశం వీడియా ఆడియా రికార్డులు చూపమంటావా ఎవరెవరితో మాట్లాడావు మధ్యవర్తులు ఎవరు ఆ మీటింగ్‌ల్లో కూర్చున్నది ఎవరు మొత్తం చిట్టా నా దగ్గర ఉందన్నారు. ఈసమావేశంలో జిల్లా నాయకులు లాలా మున్న, లోక ప్రవీణ్‌రెడ్డి, దినేష్ మటోలియా, రత్నాకర్‌రెడ్డి, పి. శ్రీకాంత్, నరేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఒలంపిక్ క్రీడల్లో యోగాను చేర్చడం అభినందనీయం

**- మాజీ ఎంపీ గొడం నగేష్**



ఆదిలాబాద్, ప్రభాతవార్త

ప్రపంచ వ్యాప్తంగా యోగాకు గుర్తింపు కోసం 2022 ఒలంపిక్ క్రీడల్లో యోగాను చేర్చడం గర్వకారణమని అన్నారు. రిథమిక యోగాలో ఆదిలాబాద్ జిల్లాకు చెందిన క్రీడాకారులు ప్రజోత్ సింగ్, భార్గవ్‌లు జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన నేపథ్యంలో శుక్రవారం ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు బాలురి గోవర్ధన్‌రెడ్డితో కలిసి క్రీడాకారులను శాలువాతో సన్మానించారు. ఈసందర్భంగా నరేష్ మాట్లాడుతూ గుజరాత్ వేదికగా ఈనెల 29న జరిగే రిథమిక యోగా నేషనల్ గేమ్స్‌లో పాల్గొనే తెలంగాణ జట్టులో ఆదిలాబాద్‌కు చెందిన ఇద్దరు క్రీడాకారులు ఎంపిక కావడం అభినందనీయమన్నారు. ఈకార్యక్రమంలో తాంసి జడ్పీటీసీ రాజు, ఆదిలాబా్ యోగానన స్పోర్ట్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్, యోగా గురువు తిరుపతిరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ అనిమేష్‌బాబు, జనరల్ సెక్రటరీ సీహెచ్ చేతన్ పాల్గొన్నారు.



పాఠశాలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

## బాలుర గురుకుల రెసిడెన్షియల్ పాఠశాలను ప్రారంభించిన ఎమ్మెల్యే

ఆదిలాబాద్, ప్రభాతవార్త

భవిష్యత్తు తరగతి గదుల్లో చదువుతున్న విద్యార్థుల చేతుల్లోనే ఉందని, వారికి నాణ్యమైన విద్య బోధనాతో ఉజ్వల భవితను అందించడమే అసలైన అభివృద్ధి అని ఎమ్మెల్యే జోగురామన్న స్పష్టం చేశారు. బేల మహాత్మా జ్యోతిబాపూలే బాలుర గురుకుల రెసిడెన్షియల్ పాఠశాలను శుక్రవారం స్థానిక మావలలో ఆయన ప్రారంభించారు. జడ్పీ చైర్మన్ రాథోడ్ జనార్ధన్‌తో కలిసి రిబ్బన్ కట్‌చేసి ఆయన భవనాన్ని ప్రారంభించారు. అనంతరం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీల గణన చట్టాలని కేంద్రానికి విన్నవించినా ఫలితం లేదని, జనాభా ప్రాతిపదికన బీసీలకు అన్ని రంగాల్లో తగు ప్రాధాన్యం ఇచ్చే అవకాశమున్నప్పటికీ ఈవిషయాన్ని కేంద్రం విస్మరిస్తోందని ధ్వజమెత్తారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ రౌత్ మనోహర్, జడ్పీటీసీ నల్ల వనిత రాజేశ్వర్, సర్పంచ్ ప్రమీల పాల్గొన్నారు.

## రాయల్ రణధీర్‌తో అధిక దిగుబడి సాధ్యం

ఆదిలాబాద్, ప్రభాతవార్త

భీంపూర్ మండలంలోని పిప్పల్‌కోటి గ్రామంలో శుక్రవారం రాయల్ సీడ్స్ వారి రణధీర్ పత్తి పంట క్షేత్ర పరిశీలన నిర్వహించారు. కంపెనీ ప్రతినిధుల సమక్షంలో తోన్పు మల్లేష్ అనే రైతు రాయల్ సీడ్ రణధీర్ రకం పత్తి పంట వాడిన సందర్భంగా రైతుల సమక్షంలో పరిశీలన నిర్వహించారు. ఈసందర్భంగా రైతు మల్లేష్ మాట్లాడుతూ రాయల్ సీల్ రణధీర్ యొక్క పత్తి వెరైటీ వేయడ వల్ల ముఖ్యంగా మొదటి విత్తనాలు అన్ని మొలకెత్తనడంతో చాలా సంతోషంగా ఉందన్నారు. అదేవిధంగా పంట పెరగడంతో అధిక వర్షాలు కురిసినప్పటికీ కూడా మొక్కలకు ఎలాంటి నష్టం కలుగకుండా తట్టుకొని నిలచాయన్నారు. ఈకార్యక్రమంలో రాయల్ సీడ్స్ రిజనల్ మేనేజర్ యాకుబ్ అలీతో పాటు రైతులు, గ్రామ సర్పంచ్ కేమ గంగయ్య, నిపాని సర్పంచ్, కంపెనీ సేల్స్ ఆఫీసర్ అశోక్, జె. విశ్వంబర్ పాల్గొన్నారు.



రైతును సన్మానిస్తున్న దృశ్యం

# పోడుభూముల సర్వేను అవకతవకలు లేకుండా చేపట్టాలి

**- అదనపు కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి**



చింతలమానేపల్లి,ప్రభాతవార్త

పోడు భూముల సర్వేను అధికారులు ఎలాంటి అవకతవకలు లేకుండా చేపట్టాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ చాహత్ బాచ్‌పాయి అన్నారు. మండలంలోని ఆడెపల్లి గ్రామంలో పర్యటించి పోడు భూముల సర్వేను పరిశీలించారు. ఆర్ఓఎఫ్ఆర్ చట్టం 2005 ప్రకారం పోడు వ్యవసాయ సాగు చేస్తున్న రైతులకు ప్రభుత్వం అందించనున్న పట్టాలకు సంబంధించిన సర్వే సంబంధితశాఖల అధికారులు ఎలాంటి అవకతవకలు లేకుండా పగడ్బందీగా ఎటువంటి వివాదాలకు తావు లేకుండా సామరస్యంగా చేపట్టాలని అధికారులకు సూచించారు. అనంతరం అంబగట్ట అటవీ ప్రాంతంలో ఉద్యానవన, అటవీశాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న పట్టు పురుగుల పెంపకంను పరిశీలించి పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. బాబాపూర్ గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాలను తనిఖీ చేసి విద్యార్థుల హాజరుపై ఆరా తీశారు. విద్యార్థులు పాఠశాలకు పూర్తి స్థాయిలో వచ్చేలా చూడాలని, నాణ్యమైన భోజనం అందించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తిరుపతి సూచించారు. అనంతరం పాఠశాలలోని విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఆమె వెంట హార్టికల్చర్ అధికారిని ప్రియదర్శిని, ఎంపిడిఓ మహేందర్, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న గ్రామస్థులు

## ఛలో ఖానాపూర్ కరపత్రాల ఆవిష్కరణ

పెంబి,ప్రభాతవార్త

పెంబి మండలంలోని మందపెల్లి గ్రామంలో దసరా పండుగ రోజు జెండా విషయంలో దళితులపై జరిగిన దాడికి నిరసనగా గోసంపల్లె గ్రామంలోని గ్రామస్థులు ఛలో ఖానాపూర్ కరపత్రాలను ఆవిష్కరించారు. కులం పేరుతో దూషించి దాడిచేసిన దుండగులకు అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. 15వ తేదీన జరిగే ర్యాలీకి భారీ సంఖ్యలో ప్రజలు రావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు కటుకూరి నర్సరాజు, కటుకూరి నాగరాజు, దూడ మల్లేష్, భీమరాజు, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## పత్తి పంటలను పరిశీలించిన శాస్త్రవేత్తలు

ముథోల్,ప్రభాతవార్త

ముథోల్ మండల కేంద్రంతో పాటు ఎడ్బిడ్, కారేగాం తదితర గ్రామాల్లో శుక్రవారం రోజున ఆదిలాబాద్ వ్యవసాయ పరిశోధన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్తలు డాక్టర్ తిరుమల రావు, డాక్టర్ రాజశేఖర్‌తో పాటు ఏరువాక శాస్త్రవేత్త డాక్టర్ జి.వీరన్న పత్తి పంట క్షేత్ర పర్యటన చేశారు. పత్తిలో అధిక సాంద్రత పద్ధతిలో సాగు చేసే రైతుల క్షేత్రాలను సందర్శించారు. అధిక సాంద్రత పద్దతిలో సాగుచేసే రైతులకు పంటల సాగు పద్ధతులను, పంటల సంరక్షణ కోసం చేపట్టవలసిన జాగ్రత్తలు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్, కార్తిక్, వ్యవసాయ విస్తరణ అధికారి ప్రవీణ్, శ్రీనివాస్, పీఏసీఎస్ డైరెక్టర్ ధర్మపురి సుదర్శన్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.



## జాతీయ స్థాయి కిక్ బాక్సింగ్ పోటీలకు విద్యార్థిని ఎంపిక

ముథోల్,ప్రభాతవార్త

ముథోల్ మండలంలోని ఎడ్బిడ్ తండాకు చెందిన జాదవ్ గౌరీబాయి కిక్ బాక్సింగ్,కరాటే, ఉషు క్రీడల్లో రాష్ట్ర జాతీయ పోటీల్లో రాణిస్తుంది. జడ్చర్లలో జరిగిన పోటీలో ఉత్తమ ప్రతిభ కనబర్చి జాతీయ స్థాయికి ఎంపికైంది. కేరళ, పంజాబ్‌లో నిర్వహించిన ఉషు,బాక్సింగ్‌లో మూడేసి చొప్పున బంగారు, వెండి పతకాలు సొంతం చేసుకుంది. బీటెక్ చేయాలని ఉన్నా కుటుంబ పరిస్థితులు కారణంగా డిగ్రీ చదువుతున్నట్లు తెలిపింది. పోటీలకు వెళ్లాలంటే సుమారు రూ. 60 వేల రూపాయలు ఖర్చు అవుతుందని నిరుపేద కుటుంబ, ఆర్థిక సమస్యలతో వెళ్లలేని పరిస్థితి ఏర్పడింది. దాతలు సాయం అందిస్తే జాతీయ క్రీడల్లో సైతం రాణిస్తానని ఆశాభావం వ్యక్తం చేసింది. విషయం తెలుసుకున్న దాతలు శుక్రవారం క్రీడాకారిణికి ముథోల్ ఎంపీడీవో సురేస్‌బాబు రూ. 2,500, పీఏసీఎస్ డైరెక్టర్ ధర్మపురి సురద్శన్ రూ. 2 వేల నగదు అందించారు. దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఆర్థిక సాయం అందించాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో ఎడ్బిడ్ తండా సర్పంచ్ ధూమ్ నాయక్, తెరాస నాయకులు గౌతమ్, తదితరులు ఉన్నారు.



## బాసర అమ్మవారిని దర్శించుకున్న బీజేపి రాష్ట్ర ఓబీసి నాయకులు

బాసర,ప్రభాతవార్త

బాసర సరస్వతి అమ్మవారిని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఓబీసి మోర్చా కార్యదర్శి గాజుల స్వయం ప్రకాష్ కుటుంబ సమేతంగా దర్శించుకొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తమ మనుమడి అక్షరాభ్యాసం నిర్వహించారు. పూజారులు తీర్థప్రసాదా అందజేశారు. అనంతరం బీజేపి స్థానిక బీజేపి నాయకులు వారిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీజేపి నాయకులు శ్రీనివాస్, లక్ష్మారెడ్డి, సుభాష్, సాయినాథ్, దేవోజి భూమేష్, తదితరులు ఉన్నారు.



## నిర్మల్ వార్త



## జవహర్‌బాల్ మంచ్ జిల్లా అధ్యక్షుడిగా తులాల శంకర్

పెంబి,ప్రభాతవార్త

జవహర్‌బాల్ మంచ్ నిర్మల్ జిల్లా అధ్యక్షుడిగా పెంబి మండలానికి చెందిన తులాల శంకర్ నియామకం అయ్యారు. ఏఐసీసీ రిసెర్చ్ డిపార్ట్‌మెంట్ రాష్ట్ర కోఆర్డినేటర్ వినోద్‌నాయక్ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా తులాల శంకర్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించి రాష్ట్ర అధ్యక్షులు మామిడి రిషికేష్,ఖానాపూర్ నియోజకవ్గ నాయకులు వినోద్‌నాయక్‌కు, పెంబి మండల అధ్యక్షుడు స్వప్నిల్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. వినోద్‌నాయక్ మాట్లాడుతూ ఖానాపూర్ నియోకజకవర్గంలో గత 30 సంవత్సరాల నుండి ఉన్న రికార్డును చెరిపేసేలాల ప్రతీ కార్యకర్త కృషిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు స్వప్నిల్‌రెడ్డి, నాయకులు భీంరావు,మహేందర్,నాను,శ్యామ్, కిరణ్, అజయ్‌లు పాల్గొన్నారు.

## గ్రంథాలయం, బీసి బాలుర వసతిగృహాన్ని సందర్శించిన జడ్పిటిసి

లక్ష్మణచందా,ప్రభాతవార్త

మండల కేంద్రంలోని గ్రంథాలయాన్ని, బీసి బాలుర వసతి గృహాన్ని శుక్రవారం జడ్పిటిసి ఓస రాజేశ్వర్ సందర్శించారు. ఈ సంరద్భంగా ప్రతీ రోజు గ్రంథాలయంలో దాదాపు 20 మంది విద్యార్థులు గ్రూప్-1, గ్రూప్-2,పోలీస్ కానిస్టేబుల్ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్నారని వీరికి వసతుల కోసం నిర్మల్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఎర్రవోతు రాజేందర్‌ను ఫోన్ ద్వారా సంప్రదించి ఫ్యాన్లు, భవనానికి అవసరమైనటువంటి వసతులను సమకూర్చాలని కోరారు. దీనికి స్పందించి గ్రంథాలయ చైర్మన్ నాలుగు రోజుల్లో పూర్తి వసతులు కల్పిస్తామని హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు. అదే విధంగా బీసి బాలుర వసతి గృహంలో నీటి వినియోగం కోసం 50 వేల రూపాయల వాటర్ ట్యాంకును మంజూరు చేయడం జరిగిందని రాష్ట్ర మంత్రి వర్యులు అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి రూ. 50 వేలు మంజూరు చేసిందకు మంత్రికి, జడ్పి చైర్మన్ రామకృష్ణరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కోఆప్షన్ సభ్యులు సిరాజుద్దీన్, కల్లెడ భూమన్న,వార్డెన్, గ్రామ పంచాయతీ సిబ్బంది అక్బర్, వంశీ, తదితరులు పాల్గొన్నారు.



గ్రంథాలయాన్ని సందర్శిస్తున్న జడ్పిటిసి ఓస రాజేశ్వర్

# ఉద్యోగులు రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధించాలి

**- శ్రీరాంపూర్ జియం బి.సంజీవ రెడ్డి - ఘనంగా వార్షిక రక్షణ వారోత్సవాలు**

నస్పూర్, ప్రభాతవార్త

ఉద్యోగులు వ్యక్తిగత రక్షణ పనిముట్లను విధిగా వినియోగించాలని, రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తికి అధిక ప్రాధాన్యం ఇవ్వాలని శ్రీరాంపూర్ జియం బి. సంజీవ రెడ్డి అన్నారు. 53వ వార్షిక రక్షణ వారోత్సవాలను శుక్రవారం శ్రీరాంపూర్ ఏరియాలోని ఎస్సార్పీ3,3ఏ గనిలో ఏరియా జియం బి.సంజీవ రెడ్డి, రక్షణ వారోత్సవాల పరిశీలన కమిటీ కన్వీనర్, జియం (రెస్క్యూ) ఎస్. వెంకటేశ్వర్లు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీరాంపూర్ జియం మాట్లాడుతూ ప్రతి సంవత్సరం రక్షణ వారోత్సవాలను జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందని, ఉద్యోగులందరూ సేఫ్టీ మేనేజ్‌మెంట్ ప్రొసీజర్స్ పై అవగాహన కలిగి ఉండాలన్నారు. సంస్థ 70 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి దిశగా ముందుకు సాగుతుందని, ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించే క్రమంలో రక్షణను విస్మరించరాదని సూచించారు. అనంతరం రక్షణ వారోత్సవాల పరిశీలన కమిటీ కన్వీనర్, జియం (రెస్క్యూ) ఎస్. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సింగరేణి వ్యాప్తంగా ఉద్యోగులందరూ ప్రతిరోజు



రక్షణ ప్రతిజ్ఞతో తమ విధులను ప్రారంభించడం జరుగుతుందన్నారు. ఉద్యోగులు తప్పనిసరిగా రక్షణ సూత్రాలను పాటిస్తూ సంస్థ పురోభివృద్ధితో భాగస్వాములు కావాలన్నారు. గనిలో రక్షణపై నిర్వహించిన క్విజ్ పోటీలలో అన్ని విభాగాలలో గెలుపొందిన వారికి జనరల్ మేనేజర్లు, పరిశీలన కమిటీ సభ్యులు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో జియం (సేఫ్టీ) గురువయ్య, తెబొగకాసం ఏరియా ఉపాధ్యక్షుడు సురేందర్ రెడ్డి, గని ఏజెంట్ గోపాల్ సింగ్, గని మేనేజర్ ఎస్. సంతోష్ కుమార్, పరిశీలన కమిటీ సభ్యులు డిజియం ఆర్ అండ్ డి కార్పోరేట్ ఎం. కనకయ్య, ఎస్ఈ (ఈ అండ్ ఎం) బి. వీరన్న, సీనియర్ సెక్యూరిటీ అధికారి సిహెచ్ రాజగోపాల్, సర్వేయర్ డిఈ ప్రశాంత్, ఎస్ఈ (ఎస్ఎంఎంసి) కార్పోరేట్ బి.శేషు బాబు, డిప్యూటి మేనేజర్ ఎన్విరాన్‌మెంట్ పి.ప్రభాకర్, వర్క్‌మెన్ ఇన్స్‌పెక్టర్ (మైనింగ్) టి.సారయ్య, వర్క్‌మెన్ ఇన్స్‌పెక్టర్ (ఎలక్ట్రికల్) సిహెచ్. కృష్ణ, వర్క్‌మెన్ ఇన్స్‌పెక్టర్ (మెకానికల్) జి. ప్రతాప్, గని రక్షణాధికారి ఈ.మహేందర్, గని ఇంజనీర్ ప్రేమ్ కుమార్, గని సర్వేయర్ పి.శ్రీనివాస్, పిట్ కార్యదర్శి, గని సేఫ్టీ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మందమర్రిలో విచ్చలవిడిగా బెల్ట్ షాపులు

**- మామూళ్ళ మత్తులో ఎక్సైజ్ శాఖ**

మందమర్రి, ప్రభాతవార్త :



మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలో పుట్టగొడుగుల బెల్ట్ షాపులు పుట్టుకువస్తున్నాయి. ఏ కాలనీలో చూసిన బెల్టు షాపులో స్వాగతం పలుకుతున్నాయి. ఒక్కో కాలనీలో రెండు లేదా అంతకంటే ఎక్కువ బెల్టు షాపులు ఉన్నాయంటే మద్యం అమ్మకాలు ఏ విధంగా ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు. పట్టణ కేంద్రంలో దాదాపుగా 50 నుండి 100 వరకు బెల్ట్ షాపులు ఉన్నాయంటే లిక్కర్ విక్రయాలు ఏ విధంగా సాగుతున్నాయో అర్థం చేసుకోవచ్చు. కొన్ని బెల్ట్ షాపులలో సింగరేణి ఉద్యోగులకు సంబంధించిన బ్యాంకు బుక్, ఏటీఎం కార్డ్‌లు తమ వద్ద ఉంచుకొని సింగరేణి ఉద్యోగులకు ప్రతిరోజు మద్యం ఇస్తూ నెలవారీగా డబ్బులు డ్రా చేసుకుంటున్నారని బాధిత కుటుంబాలు ఆవేదన వ్యక్తం చేశారు. ఫిర్యాదులు అందుతే తప్ప మేమేమి చేయలేమంటూ నెలవారి వేతనాలు పొందుతూ కార్యాలయానికి పరిమితమవుతున్న ఎక్సైజ్ శాఖ అధికారులు. ఇప్పటికైనా ఎక్సైజ్ శాఖ అధికారులు నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న బెల్టు షాపులను నియంత్రించకపోతే బెల్ట్ షాపుల ముందు బాధిత కుటుంబాలు ధర్నా చేసే పరిస్థితి నెలకొని ఉందని దీనికి వివిధ స్వచ్ఛంద సంస్థలు ప్రజలు కూడా మద్దతు తెలిపేందుకు సిద్ధంగా ఉన్నారు.

## మానవత్వం చాటుకున్న హోమియోపతి డాక్టర్

జన్నారం, ప్రభాతవార్త :



ప్రొద్యూసర్, మాస్టర్ హోమియోపతి అధినేత, సాయి వైకుంట ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ రవికిరణ్ యాదవ్ ఒక పేదింటి విద్యార్థినికి ల్యాప్ ట్యాప్ విరాళంగా అందించి తన మానవత్వాన్ని చాటుకున్నారు. జన్నారం మండలం కిష్టాపూర్ గ్రామానికి చెందిన లావుడ్య అశ్విని ఆర్థిక పరిస్థితులు సహకరించని కారణంగా తన పై చదువుల కోసం వెళ్ళకుండా ఇంటి వద్దనే ఉన్న విషయాన్ని సాయి వైకుంఠ ట్రస్ట్ ఖానాపూర్ నియోజక వర్గ డైరెక్టర్ జన్నారం మండల ఏఎంసి వైస్ చైర్మన్ గొట్ల రాజేష్ యాదవ్ డాక్టర్ దృష్టికి తీసుకెళ్ళడంతో వెంటనే స్పందించి అమ్మాయికి ల్యాప్‌ట్యాప్ అందించి మానవత్వాన్ని చాటుకున్నారు.

## 21 నుంచి పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాలు

**- సీపీ రామగుండం**

మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త :

పోలీస్ అమరవీరుల ప్రాణ త్యాగాల స్మరణలో భాగంగా ఈ నెల 21న పోలీస్ ఫ్లాగ్ డే కార్యక్రమం నందు స్మృతి పరేడ్ నిర్వహించి అమర వీరుల త్యాగానికి నివాళులు అర్పించడం జరుగుతుందని రామగుండం పోలీస్ కమీషనర్ శ్రీ చంద్రశేఖర్ రెడ్డి ఐపీఎస్ (ఐజీ) గారు తెలియజేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర డిజీపీ గారి ఆదేశాల మేరకు రామగుండం కమీషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం ఖపోలీస్ ఫ్లాగ్ డే" సందర్భంగా సంస్మరణ కార్యక్రమాలను అక్టోబర్ 21 నుండి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి అయిన జాతీయ ఐక్యత దినోత్సవం అక్టోబర్ 31వ (తేది : 21-10-2022 నుండి 31-10-2022) వరకు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది అని రామగుండం పోలీస్ కమీషనర్ శ్రీ ఎస్. చంద్రశేఖర్‌రెడ్డి ఐ.పి.ఎస్ (ఐజీ) గారు తెలిపారు. వ్యాసరచన పోటీలు కేటగిరీల వారిగా కేటగిరి-1 ఇంటర్ స్టూడెంట్స్‌కి రోడ్డు ప్రమాదాల నివారణలో పౌరుల పాత్ర, కేటగిరి-2 డిగ్రీ అండ్ ఆ పై తరగతుల స్టూడెంట్స్‌కు సైబర్ క్రైం నివారణలో పోలీస్ పౌరుల పాత్ర అనే అంశాల మీద విద్యార్థులకు ఆన్‌లైన్ నందు వ్యాసరచన పోటీలు నిర్వర్తించి మొదటి ముగ్గురికి ప్రశంసాపత్రాలు అందజేయడం జరుగుతుంది. కేటగిరి-1 కానిస్టేబుల్ అధికారి నుండి ఏఎస్ఐ స్థాయి అధికారి వరకు పౌరుల మన్ననలు పొందడానికి పోలీసులు చేయవలసిన కృషి కేటగిరి-2 ఎస్ఐ స్థాయి అధికారి మరియు పైస్థాయి అధికారులకు సమర్థవంతమైన పోలీసింగ్‌లో మహిళా పోలీస్‌ల పాత్ర. ఈ నెల 21వ తేదీ నుండి 31వ తేదీ వరకు పబ్లిక్ స్థలాల్లో పోలీస్ అమరవీరుల గురించి తెలుపుతూ పోలీస్ కళా బృందంతో పాటల కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. ఈ నెల అక్టోబర్ 21న పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు పోలీస్ అమరవీరుల సంస్మరణలో ఘనంగా నివాళులు అర్పిస్తూ స్మృతి పరేడ్ పోలీస్ ఫ్లాగ్‌డే కార్యక్రమాలు నిర్వహిస్తామని రామగుండం పోలీస్ కమీషనర్ శ్రీ ఎస్. చంద్రశేఖర్ రెడ్డి ఐపీఎస్ (ఐజీ) గారు తెలియజేశారు.



# మంచిర్యాల వార్త



## యువ ఉద్యోగులు రక్తదానం చేయడం అభినందనీయం

**- అన్ని దానాల్లోకి రక్తదానం గొప్పది**

**- శ్రీరాంపూర్ జియం బి.సంజీవ రెడ్డి**

నస్పూర్, ప్రభాతవార్త



సింగరేణి సంస్థ యువ ఉద్యోగులతో కళ కళలాడుతోందని, ఎంవిటిసిలో శిక్షణ పొందుతున్న ఉద్యోగులు రక్తదానం చేయడం అభినందనీయమని శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ బి.సంజీవ రెడ్డి అన్నారు. శుక్రవారం శ్రీరాంపూర్‌లోని ఆర్కే8 డిస్పెన్సరీలో నిర్వహించిన రక్తదాన శిబిరానికి జియం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జియం మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఉత్పత్తితో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందుంటుందని అన్నారు. అన్ని దానాల్లోకి రక్తదానం గొప్పదని, శ్రీరాంపూర్ ఏరియాలో ఈ ఏడాది ఇప్పటి వరకు 8 రక్త దాన శిబిరాలు నిర్వహించడం ద్వారా 459 యూనిట్ల రక్తం సేకరించి రెడ్‌క్రాస్ సొసైటి వారికి అందజేసినట్లు తెలిపారు. ఈ విధంగా సేకరించిన రక్తాన్ని తలసేమియా, కిడ్నీ, క్యాన్సర్ వ్యాధిగ్రస్తులకు, గర్భిణీలకు, ప్రభుత్వ ఆసుపత్రిలోని పేదలకు ఉచితంగా అందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు సంఘం ఏరియా ఉపాధ్యక్షుడు కె.సురేందర్ రెడ్డి, ఎంవిటిసి ఎస్ఓఎం కల్లూరి వెంకట రామారావు, ఇంచార్జి డివైసిఎంఓ డాక్టర్ వేదవ్యాస్, హెల్త్ ఆఫీసర్ లోకనాథ్ రెడ్డి, ఎంవిటిసి శిక్షకుడు సమ్మయ్య, బ్లడ్ బ్యాంక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఉద్యోగి రక్షణపై అవగాహన పెంపొందించుకోవాలి

**- ఆర్కే5 గని మేనేజర్ అబ్దుల్ ఖదీర్**

నస్పూర్, ప్రభాతవార్త



ప్రతి ఉద్యోగి రక్షణ తన ప్రథమ కర్తవ్యంగా భావిస్తూ, రక్షణపై అవగాహన పెంపొందించుకోవాలని ఆర్కే5 గని మేనేజర్ అబ్దుల్ ఖదీర్ పిలుపునిచ్చారు. 53వ వార్షిక రక్షణ పక్షోత్సవాలను గని మేనేజర్ అబ్దుల్ ఖదీర్ జెండా ఎగురవేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 14వ తేదీ నుండి 28వ తేదీ వరకు సింగరేణి వ్యాప్తంగా రక్షణ పక్షోత్సవాలను సంస్థ ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందన్నారు. ఇందులో భాగంగా ఉద్యోగుల్లో అవగాహన కల్పించే దిశగా అనేక కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. రక్షణలో ఆర్కే5 గనికి ప్రత్యేక గుర్తింపు తెచ్చేలా ముందుకు సాగాలని ఉద్యోగులను కోరారు. ఈ కార్యక్రమంలో రక్షణ అధికారి శివయ్య, సంక్షేమ అధికారి రణదీప్ గౌడ్, అసిస్టెంట్ మేనేజర్ రాందాస్, అండర్ మేనేజర్లు రాజేష్, ఎల్లయ్య, పిట్ కార్యదర్శులు మహేందర్ రెడ్డి, సత్యనారాయణ, కార్మిక సంఘాల నాయకులు, సూపర్‌వైజర్లు, మైనింగ్ స్టాం

## బోదకాల వ్యాధి నిర్మూళనపై అవగాహన

ఆసిఫాబాద్, ప్రభాతవార్త

బోధకాల వ్యాధి నిర్మూళనపై డీఎంహెచ్ఓ ప్రభాకర్‌రెడ్డి వైద్య సిబ్బందికి అవగాహన కల్పించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని స్థానిక డీఎంహెచ్ఓ కార్యాలయంలో బోదకాల వ్యాధి నిర్మూళనపై సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 20 నుండి మ్యాపింగ్ రౌడ్, 21,22వ తేదీల్లో 2 సంవత్సరాల పై బడిన వారికి డీఈసి మాత్రలు వేయబడునని తెలిపారు. 2 నుండి 5 ఏళ్ల వారికి ఒక మాత్ర, 6 నుండి 14 సంవత్సరాల వారికి రెండు మాత్రలు, 15 నుండి 19 ఏళ్లు పైన వారికి మూడు మాత్రలు ఇవ్వడంతో పాటు ఒక అల్బేండోజోల్ మాత్రను కూడా ఇవ్వనున్నట్లు తెలిపారు. వైద్య సిబ్బంది ఈ వ్యాధిపై గ్రామాల్లో అవగాహన సదస్సులు నిర్వహించి వాటి నిర్మూళనకు కృషిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మలేరియా జోనల్ ఆఫీసర్ సునిల్, ప్రోగ్రాం ఆఫీసర్ సుధాకర్ నాయక్, జిల్లాలోని మెడికల్ ఆఫీసర్‌లు, ఫారామెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.

# కుమ్రం సూరు వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించాలి

**- కలెక్టర్ రాహుల్‌రాజ్**



కుమ్రం భీం జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త

కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ కోలావార్ సంఘ నాయకులతో కలిసి కుమ్రం సూరు వర్ధంతి ఉత్సవాలకు సంబంధించిన గోడ ప్రతులను శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 15వ తేదీ ఉదయం 11.15 గంటలకు జిల్లా కేంద్రంలోని కుమ్రం భీం ఆదివాసి భవనంలో నిర్వహించనున్న కుమ్రం సూరు 25వ వర్ధంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని అన్నారు. కోలాం సంఘ నాయకులు కోలాం జాతి మూఢ నమ్మకాలను వీడి చెట్ల మందులపై ఆధారపడకుండా వ్యాధుల నియంత్రణ కోసం ఆసుపత్రులకు వెళ్లి చికిత్స చేసుకునే విధంగా అవగాహన కల్పించాలని సూచించారు.

విద్యారంగంలో కోలాం విద్యార్థిని విద్యార్థులు రాణించే విధంగా వారిని ప్రోత్సహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు గంగారాం, రాష్ట్ర అధ్యక్షుడు భీంరావు, కుమ్రం పాండు, మడావి తిరుపతి పాల్గొన్నారు.

కుమ్రంభీం ఆసిఫాబాద్
వార్త





## విద్యార్థులకు స్కూల్‌బ్యాగ్స్, నోట్‌బుక్కులు అందజేసిన టౌన్ సీఐ

కాగజ్‌నగర్‌టౌన్, ప్రభాతవార్త

కాగజ్‌నగర్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పోలీసులు మీకోసంలో భాగంగా కస్తూరి ఫౌండేషన్ సౌజన్యంతో టౌన్ సీఐ కె. రవీందర్ ఆధ్వర్యంలో విద్యార్థులందరికి స్కూల్ బ్యాగ్స్, వాటర్ బాటిళ్లు, ప్లేట్లు, పరీక్ష ప్యాడ్‌లు, నోటుబుక్స్, పెన్నులు, విద్యాసామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న టౌన్ సీఐ మాట్లాడుతూ విద్యార్థులందరూ క్రమశిక్షణతో చదువుకుని సమాజంలో మంచిపేరు తీసుకురావాలని వచ్చే పదో తరగతి పరీక్షల్లో 10/10 సాధించేలా విద్యార్థులు కృషిచేయాలని అన్నారు. అట్టి విద్యార్థులకు తమ వంతుగా రూ. 5 వేలు నగదు బహుమతిని అందజేస్తామని అన్నారు. ప్రధానోపాధ్యాయుడు జాడి దేవాజి మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులకు విద్యా సామాగ్రిని అందజేసి టౌన్ సిఐ రవీందర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పర్శ చంద్రశేఖర్, శ్రీధర్, శ్యామ్‌రావు, జంగు, ఆశలత, పాఠశాల విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



## తాగినమైకంలో తండ్రిని హత్యచేసిన తనయుడు

దహెగాం, ప్రభాతవార్త

తాగిన మైకంలో తండ్రి కొడుకుల మధ్య గొడవ జరగగా తనయుడు తండ్రిపై దాడి చేశారు. దీంతో తండ్రి మృతిచెందిన సంఘటన దహెగాం మండలంలోని కర్జి గ్రామంలో చోటు చేసుకుంది. ఎస్ఐ సనత్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం...కర్జి గ్రామానికి చెందిన కోసరి మధూకర్ (55), కోసరి తిరుమలేష్ వీరిద్దరు తండ్రి కొడుకులు. తరచూ మద్యం సేవించి గొడవ పడతారని అదే క్రమంలో గురువారం సాయంత్రం మద్యం తాగడానికి తండ్రిని తిరుమలేష్ డబ్బులు కావాలని గొడవపడ్డారని, తాగడానికి డబ్బులు ఇవ్వనందున తండ్రి మధూకర్‌పై తనయుడు తిరుమలేష్ దాడి చేయడంతో అక్కడికక్కడే మృతిచెందాడని తెలిపారు. విషయం తెలుసుకున్న కాగజ్‌నగర్ రూరల్ సీఐ నాగరాజు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. దాడి చేయడంతోనే మృతిచెందాడా లేదా ఏమైనా ఇతర కారణాలు ఉన్నాయాఅన్న కోణంలో పోలీసులు విచారణ చేపడుతున్నారని మృతుడి కూతురు మెస్రం అనూష ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

## అక్రమంగా తరలిస్తున్న పీడీఎస్ బియ్యం పట్టివేత

**- సుమారు 60 క్వింటాళ్ల బియ్యం స్వాధీనం**

జైనూర్, ప్రభాతవార్త

మండల కేంద్రం, పొచ్చంలొద్ది గ్రామాల మధ్య ప్రాంతంలో శుక్రవారం అక్రమంగా పీడీఎస్ బియ్యం తరలిస్తున్న ఐచర్ వాహన్ని పోలీసులు పట్టుకున్నారు. ఎస్ఐ మధూకర్ తెలిపిన వివరాల ప్రకాం... జైనూర్ నుండి ఆదిలాబాద్ వైపు (ఏపీ01వి6763) నెంబర్ గల ఐచర్ వాహనంలో అక్రమంగా పీడీఎస్ బియ్యం తరలిస్తున్నారు. పక్క సమాచారం మేరకు ఎస్ఐ మధుకర్ అట్టి వాహన్ని ఆపి తనిఖీ చేశారు. సుమారు 60 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం తరలిస్తున్నట్లు గమనించి వాహనం సీజ్ చేశారు. బియ్యం స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వివరించారు.



## రైతులు వ్యవసాయాధికారుల సూచనలు పాటించాలి

**- మండల వ్యవసాయాధికారి రామకృష్ణ**

కాగజ్‌నగర్‌రూరల్, ప్రభాతవార్త

రైతులు వ్యవసాయాధికారుల సూచనలు పాటించాలని కాగజ్‌నగర్ మండల వ్యవసాయాధికారి రామకృష్ణ అన్నారు. శుక్రవారం కాగజ్‌నగర్ మండలంలోని వంజిరి గ్రామంలోని రైతుల పత్తి పంటను పరిశీలించి ప్రస్తుత పరిస్థితులలో పత్తి పంటలో చేయవలసిన యాజమాన్య పద్దతులపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్తి పంట ప్రస్తుతం 105-110 రోజుల దశలో ఉందని, గత కొద్ది రోజుల క్రితం కురిసి వర్షాలకు పత్తిపంటలో కాయలు కుల్లిపోవడం జరిగిందన్నారు. కాయకుళ్లు తెగులు నివారణకు ప్రోపికొనజోల్ 1 మిల్లీ లీటర్లు లేదా క్రైసోక్సిమ్‌మిథైల్ 1 మి.లీ మందులను పిచికారి చేయాలని అదే విధంగా బూడిద తెగలు నివారణకు లీటరు నీటిలో కరిగే గంధకం 3 గ్రాములు లేదా కార్బండిజమ్ 1 గ్రాము కలిపి పిచికారి చేయాలని సూచించారు. గులాబి రంగు పురుగు నివారణకు మొదట దఫాగా థయోడికార్బ్ 1.5 గ్రా॥లీ లేదా క్వినాల్‌ఫాస్ 2మి.లీ లేదా క్లోరంత్రనిప్రోల్ 0.3 మి.లీ పిచికారి చేయాలని రైతులకు తెలిపారు. అదే విధంగా కాగజ్‌నగర్ మండలంలోని రైతులు పీఎం కిసాన్ డబ్బుల కోసం ఈ కేవైసి చేసుకోని వారు ఇకా 2400 మంది ఉన్నారని మీసేవా సెంటర్ లేదా ఏఈఓల వద్ద వెళ్లి ఈ కేవైసి చేసుకోవాలని తెలిపారు.



## బాలికల రక్షణ కోసమే షీటీం

ఆసిఫాబాద్‌రూరల్, ప్రభాతవార్త

బాలికలు, మహిళల రక్షణ కోసమే షీటీంలు పనిచేస్తున్నాయని ఆసిఫాబాద్ షీటీం ఇచార్జి సునిత పేర్కొన్నారు. శుక్రవారం ఆసిఫాబాద్ మండలంలోని బూరుగూడ ప్రభుత్వ పాఠశాలలో షీటీంలపై నిర్వహించిన అవగాహన కార్యక్రమ సదస్సులో పాల్గొని మాట్లాడారు. విద్యార్థినులు, మహిళలపై ఈవిటీజింగ్, హింస, సైబర్‌క్రైంలకు ఎవరైనా గురైతే వెంటనే షీటీంలను సంప్రదించాలని సూచించారు. అదే విధంగా అత్యవసర సమయంలో డయల్ 100కు ఫోన్ చేయాలని తెలిపారు. షీటీం ఆసిఫాబాద్‌ను 9346987214 నెంబర్‌ను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఉదయబాబు, గ్రామ సర్పంచ్ మాధవి, పంచాయతీ క్యాదర్శి శ్రీలత, షీటీం సభ్యులు శ్రీలత, స్వప్న, తదితరులు పాల్గొన్నారు.



## కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ చెక్కుల పంపిణీ

వాంకిడి, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం పేదింటి ఆడబిడ్డల కుటుంబాల్లో వెలుగు నింపాలనే సంకల్పంతో కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ పథకాలను ప్రవేశపెట్టరని ఆసిఫాబాద్ ఎమ్మెల్యే ఆత్రం సక్కు అన్నారు. వాంకిడి మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో మండలానికి చెందిన లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కులు అందజేశారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ పథకాలను కేసీఆర్‌కే సాధ్యమని అన్నారు. ప్రతీ ఇంటికి పెద్ద కొడుకుల, మేనమామల ప్రతీ బీద కుటుంబాన్ని ఆదుకునే ఉద్దేశ్యంలో ఈ పథకాలు అమలు చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమలంఓ ఎంపీపీ ముండే విమలబాయి, జడ్పిటిసి డాక్టర్ అజయ్‌కుమార్, సింగిల్ విండో చైర్మన్ పెంటు, స్థానిక సర్పంచ్ బండె తుకారాం, వైస్ ఎంపిపి రాజకుమార్, ఎంపిటిసి మారుతి, సర్పంచ్ కిస్టు, తహసీల్దార్, టీఆర్ఎస్ నాయకులు దీపక్‌ముండే, రాజ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.



కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణి చేస్తున్న ఎమ్మెల్యే ఆత్రం సక్కు

# దేవంపల్లి గురుకుల ప్రిన్సిపాల్ పై జడ్జి ఆగ్రహం

మొదటిపేజీ తరువాయి..

**- పిల్లల సమస్యలపట్ల ఇంత నిర్లక్ష్యమా.. చర్యలు తప్పవు**

**- సీనియర్ సివిల్ జడ్జి బి.సుజయ్**



శుక్రవారం మండలంలోని దేవంపల్లి తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలను జిల్లా న్యాయసేవ అధికార సంస్థ సెక్రటరీ, సీనియర్ సివిల్ జడ్జీ బి.సుజయ్ సందర్శించారు. ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జీ సుజయ్ గురుకుల పాఠశాలలోని విద్యార్థులతో మాట్లాడి గురుకులంలోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మరుగుదొడ్లు, టాయిలెట్స్ రూమ్, డైనింగ్‌హాల్, వంటగది, స్టోర్‌రూం, డార్మెంట్స్, పాఠశాల ఆవరణంతా తనిఖీ చేశారు. డాక్టర్ రాములు, లైబ్రరీయన్ సత్యనారాయణ పిల్లల పట్ల దురుసుగా ప్రవర్తిస్తున్నారని, విషయం మాదృష్టికి వచ్చిందంటే ప్రిన్సిపాల్‌గా బాధ్యత పోస్టులో ఉండి పిల్లల పట్ల, విధుల పట్ల మీరు ఇంత నిర్లక్ష్యం ఏమిటి అని మండిపడ్డారు. పాఠశాలలోని ప్రతి పిల్లాడి పట్ల ఉపాధ్యాయులు మర్యాదగా పూర్వకంగా నడుచుకోవాలని సూచించారు. ప్రతి విద్యార్థికి రుచికరమైన భోజనానికి అందించాలని లక్షల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేస్తుంటే, పిల్లలకు నాణ్యతలేని భోజనం అందించడం సరికాదని హెచ్చరించారు పాఠశాల ఆవరణ, మరుగుదొడ్ల దుర్వాసన వెదజల్లుతున్న పిల్లలు ఆరోగ్యం పట్ల ఇంత నిర్లక్ష్యమా అని ప్రిన్సిపాల్‌పై జడ్జీ మండిపడ్డారు. పఠశాలలోని సమస్యల విషయంపై ప్రిన్సిపాల్ ఉపాధ్యాయుల విధి నిర్వహణ నిర్లక్ష్యంపై ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్తామని జడ్జీ అన్నారు. పిల్లలు తమకు ఎలాంటి సమస్యలున్న వెంటనే జిల్లా న్యాయ సేవ అధికార సంస్థకు చైల్డ్ లైన్ 1098ఉచిత నంబర్‌కు ఫోన్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ లైన్ 1098 జిల్లా కో-ఆర్డినేటర్ సంపత్, న్యాయవాది తిరుమలదేవి, ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆయుష్ వైద్యశాల నిర్మాణం పనులను పరిశీలించిన రీజనల్ డైరెక్టర్ రవి నాయక్



**శంకరపట్నం, ప్రభాత వార్త:** తెలంగాణ రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు ఆయుష్ ఆధ్వర్యంలో మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేసినట్లు ఆయుష్ రీజనల్ డైరెక్టర్ భూక్య రవి నాయక్ అన్నారు. శుక్రవారం శంకరపట్నం మండలం మొలంగూర్ గ్రామంలో గల ఆయుష్ ఆయుర్వేదిక్ ఆసుపత్రిని నూతనంగా నిర్మాణం చేపడుతున్న ఆయుష్ వెల్నెస్ సెంటర్‌ను క్షేత్రస్థాయిలో రీజనల్ డైరెక్టర్ రవి నాయక్ సందర్శించి, ఆయుష్ వెల్నెస్ సెంటర్ నిర్మాణం పనులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... సిఎం కేసీఆర్, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఆయుష్ ఆధ్వర్యంలో మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేశారని పేర్కొన్నారు. ఆయుష్ వైద్య అధికారులు, సిబ్బంది ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. నిర్లక్ష్యం చేస్తే శాఖ పరంగా చర్యలు తప్పవని హెచ్చరించారు. వైద్యశాఖ ఆధ్వర్యంలో 6 లక్షల రూపాయలను ప్రభుత్వం వెచ్చించి ఆయుష్ వెల్నెస్ సెంటర్లను నిర్మాణం చేపడుతుందని, ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు వెల్నెస్ సెంటర్లను నిర్మాణం చేయాలని కాంట్రాక్టర్లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మొలంగూర్ వైద్య అధికారిని సంధ్యారాణి, కాంట్రాక్టర్ ఎజ్దాని బేగ్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆహార భద్రలో భాగంగా పోషకాహారం సరఫరాకు ప్రత్యేక చర్యలు

**- అదనపు కలెక్టర్ వి.లక్ష్మినారాయణ**



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** ఆహార భద్రత చట్టంలో భాగంగా ప్రజలకు పౌష్టికాహారం సరఫరా చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుందని అదనపు కలెక్టర్ వి.లక్ష్మినారాయణ తెలిపారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా పౌరసరఫరాల సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ ఆహార దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన జాతీయ ఆహార భద్రత చట్టం 2013 జిల్లా స్థాయి అవగాహన సమావేశంలో అదనపు కలెక్టర్ వి.లక్ష్మినారాయణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడారు. దేశంలో ఏ ఒక్క పౌరుడు ఆలితో ఉండవద్దనే ఉద్దేశ్యంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రేషన్ కార ఢ్డులు అందించి ఆహారం అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో డిఆర్‌డిఓ శ్రీధర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ప్రమోద్ కుమార్, డిడబ్ల్యూఓ రౌఫ్ ఖాన్, డిఈవో మాధవి, పౌరసరఫరాల అధికారి తోట వెంకటేష్ తదితరులున్నారు.

## అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించిన జిల్లా పంచాయతీ అధికారి



**మల్యాల, ప్రభాత వార్త:** మల్యాల మేజర్ పంచాయతీలో చేపట్టిన అభివృద్ధి పనుల కార్యక్రమాలను శుక్రవారం జిల్లా పంచాయతీ అధికారి పల్లికొండ నరేష్ పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ మిట్టపల్లి సుదర్శన్, పంచాయతీ అధికారి తాడూరు వాసవిలతో కలిసి జాతీయ పంచాయతీల పురస్కార ఎంపిక, రికార్డుల నమోదు కార్యక్రమంలో భాగంగా గ్రామంలో పారిశుద్ధ్య కార్యక్రమాలతో పాటు ప్రగతి ద్వారా చేపట్టిన వివిధ పనులను, వాటి ఆన్‌లైన్ తీరును ఆయన పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం గ్రామ మహిళ సంఘ సభ్యులతో సమావేశమై సంఘాల బలోపేతానికి తీసుకోవాల్సిన అంశాలపై చర్చించారు. ఆయనతో పాటు మల్యాల పంచాయతీ కార్యదర్శి గుండేటి రవీందర్, మండల పరిషత్ కంప్యూటర్ ఆపరేటర్ రమేష్ పాల్గొన్నారు.

## ఓసిపి 5ని సందర్శించిన డిడిఎంఎస్ ఎలక్ట్రికల్

**గోదావరిఖని, ప్రభాతవార్త:** సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని జిడికె ఓసిపి 5ని హైదరాబాద్ డిడిఎంఎస్ ఎలక్ట్రికల్ గౌరవ్ లడ్డా శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్‌కు సంబంధించిన సబ్ స్టేషన్, పంప్ స్టేషన్, క్వారీలోని ఇతర పని స్థలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యుత్ ప్రమాదాలు జరగకుండా చేపట్టాల్సిన చర్యల గురించి అధికారులకు సలహాలు ఇచ్చారు. ఆయన వెంట ఏరియా ఇంజనీర్ ఎస్.జగన్మోహన్, ప్రాజెక్ట్ అధికారి కె.చంద్రశేఖర్, డిజిఎం ఏరియా వర్క్‌షాప్ మదన్ మోహన్, కాలరీ మెనేజర్ గోవింద రావు, ప్రాజెక్ట్ ఇంజనీర్ వెంకటేశ్వర్ రావు, అన్వేష్, సారంగపాణి, ఇతర అధికారులు, కార్మికులున్నారు.



## మైనర్లకు వాహనాలు ఇస్తే యాజమానులపై కేసు

**- పెద్దపల్లి డిసిపి సిహెచ్.రూపేష్**



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** మైనర్లకు వాహనాలు ఇస్తే యాజమానులపై కేసు నమోదు చేయడం జరుగుతుందని పెద్దపల్లి డిసిపి సిహెచ్.రూపేష్ హెచ్చరించారు. పెద్దపల్లి పట్టణంలోని అయ్యప్ప టెంపుల్ కూడలి వద్ద శుక్రవారం వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా డిసిపి మాట్లాడుతూ మైనర్లకు వాహనాలు ఇస్తే యాజమాన్యంపై కేసులు నమోదు చేసి వాహనాలు సీజ్ చేస్తామని హెచ్చరించారు. అనంతరం వాహనదారులకు జరిమానాలు విధించారు. కార్యక్రమంలో సిఐ ప్రదీప్ కుమార్, ట్రాఫిక్ సిఐ అనిల్ కుమార్, ఎస్ఐలు రాజేష్, శ్రీనివాస్, దత్తు శర్మ తదితరులున్నారు.

## ఈ నెల 21 నుంచి పోలీసు అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలు

**- రామగుండం సిపి ఎస్.చంద్రశేఖర్ రెడ్డి**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలో ఈ నెల 21 నుంచి పోలీసు అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలు నిర్వహించబడుతాయని రామగుండం సిపి ఎస్.చంద్రశేఖర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. పోలీసు అమరవీరుల ప్రాణ త్యాగాల స్మరణలో భాగంగా ఈ నెల 21న పోలీస్ ఫ్లాగ్ డే కార్యక్రమంలో స్మృతి పరేడ్ నిర్వహించి అమరవీరుల త్యాగానికి నివాళి అర్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 21న సర్దార్ వల్లాభాయట్ పేట్ జయంతి నుంచి 31 వరకు కార్యక్రమాలు నిర్వహించబడుతాయని పేర్కొన్నారు.



## మంథని పట్టణ మాస్టర్ ప్లాన్ రూపకల్పనపై సమీక్ష





**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** 2041 అవసరాలకు అనుగుణంగా మంథని పట్టణ మాస్టర్ ప్లాన్‌ను రూకల్పన చేయాలని, దీని కోసం శాఖల వారీగా ప్రాథమిక సమాచారం అందజేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కుమార్ దీపక్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో మంథని మున్సిపాలిటీ 2041 మాస్టర్ ప్లాన్ రూపకల్పనపై సంబంధిత అధికారులతో సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా పట్టణ, ప్రణాళిక అధికారి మున్సిపల్ ఎం.శ్రీనివాస రావు, మంథని మున్సిపల్ కమీషనర్ వి.శారద, తహశీల్దార్ ప్రకాష్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్, పశు సంవర్ధక శాఖ అధికారి నారాయణ, పరిశ్రమల శాఖ జిఎం మధుసూదన చారీ, ఇతర జిల్లా అధికారులున్నారు.